సమగ్రము. 101 పద్యములున్నవి. వ్రాఁత చక్కనిది. తప్పులున్నవి. శైథిల్యము లేదు. గ్రంథపాతములున్నవి.

పూర్వముఁబోలె.

ఇందలి గ్రంథాంతరములను నెం 1487 రునఁ జూచునది.

No. 1581. దాశరథి శతకము.

DĀŚARATHI ŚATAKAMU.

Substance, paper, Size, $7\frac{7}{8} \times 6\frac{1}{4}$ inches. Pages, 28. Lines, 16 on a page. Character, Telugu. Condition, good. Appearance, old. Mode of writing, good but full of mistakes.

Begins on fol. 279a of the Ms. described under R. No. 1559 ante.

Complete in 110 stanzas.

Same work as that described under R. No. 288.

(వి-వి.)—

సమగ్రము. 110 పద్యములున్నవి. వ్రాఁత మంచిది. తప్పులు పెక్కులు దిద్దఁబడినవి. శైథిల్యము, గ్రంథపాతములు లేవు.

ఇది ఆర్. నెం 288 రున వర్ణితము.

ఇందలి గ్రంథాంతరములకు 'నెం 1559 రు' చూచునది.

No. 1582. దాశరథి శతకము.

DĀŚARATHI ŚATAKAMU.

Substan palm-leaf. Size, $17\frac{1}{4} \times 1\frac{1}{4}$ inches. Pages, 18. Lines, 6 on a page. Character, Telugu. Condition, fair. Appearance, not old. Mode of writing, fair but not free from mistakes.

Contains 102 stanzas.

Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. 102 పద్యములున్నవి. వ్రాఁత తిన్ననిది. తప్పులున్నవి. శైథిల్యము, గ్రంథపాతములు లేవు.

పూర్వముఁబోలె.

No. 1583. దాశరథి శతకము.

DĀŚARATHI ŚATAKAMU.

Substance, palm-leaf. Size, $15\frac{1}{2} \times 1\frac{1}{4}$ inches. Pages, 24. Lines, 6 on a page. Character, Telugu. Condition, much injured. Appearance, very old. Mode of writing, fair but not free from mistakes.

Incomplete. Contains 101 stanzas.

Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. 101 పద్యములున్నవి. వ్రాత తిన్ననిది. తప్పులున్నవి. శైథిల్యము, గ్రంథపాతములు చాల హెచ్చు.

పూర్వమువోలె.

గ్రంథాంతమందీ వ్రాతగలదు :—

"ప్రమాదినామ సంవత్సరం కార్తిక బహుళ 14 జయవారం రోజున కామిసెట్టి పేరంటాలు కొమారుడు వెంకట రెడ్డికి మోరంపూడి వెంకయ్య చెప్పిన దాశరథి శతకం సంపూర్ణంగా చదివెను."

No. 1584. దాశరథి శతకము.

DĀŚARATHI ŚATAKAMU.

Substance, paper. Size, $8\frac{5}{8} \times 6\frac{1}{4}$ inches. Pages, 29. Lines, 15 on a page. Character, Telugu. Condition, good. Appearance, old. Mode of writing, good and almost free from mistakes.

Begins on fol. 292 (a) of the Ms, described under No. 1520.

Complete in 110 stanzas.

Same work as the above.

(వి-వి.)—

సమగ్రము. 110 పద్యములున్నవి. వ్రాత తిన్ననిది. తప్పులంతగా లేవు. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

పూర్వమువోలె.

ఇందలి గ్రంథాంతరములకు నెం 1520 రు చూచునది.

No. 1585. దాశరథి శతకము,

DĀŚARATHI ŚATAKAMU.

Substance, palm-leaf. Size, $11\frac{7}{8} \times 1\frac{3}{8}$ inches. Pages, 29. Lines, 6 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, good but not quite free from mistakes.

Incomplete. Contains 97 stanzas.

Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. 97 పద్యములున్నవి. వ్రాఁత తిన్ననిది. నిర్దుష్టము కాదు. గ్రంథపాతములు లేవు. శైథిల్యము లేదు.

పూర్వమువోలె.

“విరోధినామ సం॥ మార్గశిర బహుళ ౫ జయవారం రోజున దాశరథి శతకం దొంతికుర్తి లక్ష్మన్న సంపూర్ణంగా వ్రాయడమయినది.” అని తుదిని గలదు.

No. 1586. దాశరథి శతకము.

DAŚARATHI ŚATAKAMU.

Substance, palm-leaf. Size, 13⅝ × 1½ inches. Pages, 22. Lines, 5 and 6 on a page, Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing. good but not free from mistakes.

Contains 65 stanzas.

Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. 65 పద్యములున్నవి. వ్రాఁతతిన్ననిది. తప్పులున్నవి. శైథిల్యము, గ్రంథ పాతములు గలవు.

పూర్వమువోలె.

No. 1587. దేవకీనందన శతకము.

DĒVAKĪNANDANA ŚATAKAMU.

Substance, palm-leaf. Size, 13¾ × 1½ inches. Pages, 17. Lines, 6 and 7 on a page. Character, Telugu. Condition; injured. Appearance, old. Mode of writing, not good and not free from mistakes.

Contains 87 stanzas.

Written in praise of God Kṛṣna. The name of the author is not found in this.

Siddhamantri was the patron of Jakkana who is the author of Vikramārka Caritra in which Jakkana refers to a Śataka and attributes it to Jannamantri, father of Siddhamantri. It may be that the work under notice is the same as the one referred to by Jakkana.

Begining:

శా. శ్రీకైవల్య రమాధినాథ మిము నర్థిం గీర్తన ల్సేసి కా
దా కంజాత భవేంద్ర నారదశుక వ్యాసాంబరీషార్జునుల్

నీకారుణ్యముగాంచుటల్ వసుమతిన్ నే నెంతధన్యుండనో
నాకుంజేకురెనట్టి భాగ్యములు కృష్ణా దేవకీనందనా.

మ. ఉరుదిక్ బాలు మహానదీజలములో నూరూరివండెల్లఁగా
దురుఘోషంబున వంక లై కలయఁగా యోగ్యంబులైనట్లు మీ
స్మరణన్ మాయిరివృన్ సహాశివములై సంపూజ్యముల్ గాభవ
చ్చరణంబుల్ మదినిల్పి కొల్చెదను కృష్ణా ! దేవకీనందనా !

End:

మ. నుతసృష్టి ప్రతిసృష్టి నిర్మితికళా సూత్రాబ్జగర్భున్ మహా
ప్రతిఘున్ గౌశికుఁ గుక్కమాంసము భుజింపంజేసి మాలీనినిన్
బతిమాలించెఁ బిచండచండతరశుం భత్తృట్ క్షుధల్ రెంచునన్
జతగా నెవ్వరి నేమి సేయ విఁకఁగృష్ణా ! దేవకీనందనా !

(వి-వి.)—

అసమగ్రము. 87 పద్యములు మాత్రమున్నవి. వ్రాఁత కన్నడ మోడిగలది. తప్పులున్నవి. శైథిల్యము, గ్రంథపాతములుఁగలవు.

'కృష్ణా ! దేవకీనందనా' అని మకుటముతో ముగియు మత్తేభశార్దూల వృత్తములుగల శతకమిది శ్రీకృష్ణస్తుత్యాత్మకము కర్తపేరిందుఁగానరాదు. కాని, 'పరమహృద్యంబైన పద్య శతంబున దేవకీతనయు విధేయుఁజేసె'నని విక్రమార్క చరిత్రమున జక్కనకవి తన కృతికిఁబతియగు సిద్ధ మంత్రికి తండ్రిని జన్నమంత్రిని ప్రశంసించెను. అట్లు ప్రశంసింపఁబడిన జన్నమంత్రి దీనికర్త యగునేమో !

No. 1588. దేవకీనందన శతకము.

DĒVAKĪNANDANA ŚATAKAMU.

Substance, paper. Size, 12¼ × 7½ inches, Pages 18. Lines, 19 on a page. Character. Telugu. Condition, fair. Appearance, old. Mode of writing good but full of mistakes.

Begins on fol. 1 a of the Ms. described under No. **1470** ante.

Incomplete. Contains 87 stanzas.

Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. 87 పద్యములు మాత్రమున్నవి. వ్రాఁతమంచిది. తప్పులు హెచ్చు. శైథిల్యము లేదు. గ్రంథపాతములు గలవు.

పూర్వమువోలె. పూర్వవర్ణిత ప్రతి కిది పుత్రిక.

ఇందలి గ్రంథాంతరములకు నెం 1470 రు చూచునది.

No. 1589. దేవకీనందన శతకము.

DĒVAKĪNANDANA ŚATAKAMU.

Substance, palm-leaf. Size, 11⅞ × 1¼ inches. Pages, 13. Lines, 5 nd 6 on a page. Character, Telugu. Condition, injured. Appearance, very old. Mode of writing, good but not free from mistakes.

Incomplete.

Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. 36 పద్యములు మాత్రమున్నవి. వ్రాంత సుంచిది. తప్పులున్నవి. శైథిల్యము గలదు. గ్రంథపాతములు లేవు.

పూర్వముద్రిత.

No. 1590. నందనందన శతకము.

NANDANANDANA ŚATAKAMU.

Substance, palm-leaf. Size 17 × 1¼ inches. Pages, 9. Lines, 4 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, not good and full of mistakes.

Begins on fol. 10 b of the Ms. described under No. 1467 ante.

Incomplete.

Contains only 12 stanzas in Sīsa metre written in praise of God Viṣṇu. Mention is made of one pākalapāṭi Nārāyaṇaraju. in the sixth stanza. But it is not clear whether he is the author of this work.

Beginning :

సీ. శ్రీరమాపతి కృష్ణ శ్రితజనమందార శ్రీరామగోవింద శ్రీముకుంద
పుణ్యజనారాతి పుణ్యజనావనా పుణ్యశ్లోకంబిమ్ము పుణ్యపురుష
పరమపదంబందు పరగంగవిహరించు పరమాత్మ లోకేశ పరమపురుష
దేవనారాయణ దేవేశవందిత దేవేశ గోవింద దేవదేవ
నిన్ను నుతియించువారలు నిన్నుఁదలఁచు వారు నీకథలాలించు వారు నీదు
సన్నిధికివచ్చుచుందురు సరభసమున నందనందన శ్రీ జగన్నాథ ! స్వామి !

End :

సీ. రేపల్లెలోఁ జిన్నిపాపడవైయుండి గోపకాంతల యిండ్లఁ గోర్కులలర
నొకయింటిలో వెన్న నొకయింటిలోఁబాలు నొకయింటిలోఁ బెర్గునొక్కయింటఁ
జిక్కనిమీఁగడల్ చక్కఁగా మెక్కుచు నాట్యంబుసేయుచు నవ్వుకొనుచు
నొకయింటి బలిమిని బ్రకటంబుగాఁ గేళి నలయించి మఱియొక్క నాతిఁగూడి

ఋషిగో! మాబంతులనియంచు నింతినొకతె లీల్లఁబాలిండ్లువట్టి యయ్యాలలూఁచి
నాఁడవటవేడ్కతో గొల్లవాడలందు నందనందన శ్రీజగన్నాథ! స్వామి!

(వి-వి.)—

అసమగ్రము. 12 పద్యములున్నవి. వ్రాఁత మంచిదిగాదు తప్పులున్నవి. శైథిల్యము, గ్రంథపాతములు లేవు.

'నందనందన శ్రీజగన్నాథస్వామి' అనిమకుటముతో ముగియు నీ సీసపద్యముల శతకము విష్ణుస్తుత్యాత్మకము. 'మేటి శ్రీపాకలపాటి నారాయణ రాజచంద్రుని నేలు రామచంద్ర' అని యాఱవ పద్యమునందుండుటఁబట్టి యీ పాకలపాటి నారాయణ రాజు గ్రంథకర్తగాని గ్రంథకర్త కాశ్రయ మొసగినవాఁడుగాని యగునని తలఁపఁదగును.

ఇందలి గ్రంథాంతరములకు నె 1467 రు చూడునది.

No. 1591. నగరేశ శతకము.

NAGARĒŚA ŚATAKAMU.

Substance, palm-leaf. Size, $15\frac{7}{8} \times 1\frac{7}{8}$ inches. Pages, 16. Lines, 6 on a page. Character, Telugu. Condition, good. Appearance, old. Mode of writing, not good and full of mistakes.

Contains 75 stanzas.

Written in praise of God Nagarēśvara worshipped in the village Bonḍāda the name of the author is not known.

Beginning :

క. శ్రీకంఠపార్వతీశ్వర నాకాధిప లోకనాథ నాగాభరణా!
శ్రీకరముగ నీకావ్యము మీ కొసగెదఁ గృతిగ మెచ్చుమిది నగరేశా!

క. ప్రియభక్తులనుచు వైశ్యులు ప్రియమునఁ బూజింపమీరు ప్రత్యక్షంబై
జయమైనవరము లిచ్చితి నయమున బొండాడనున్న నగరేశ శివా!

End :

క. తారాద్రినుండి వైశ్యులు ధారుణి లోపలను నుంచి దైవంబనుచున్
గోరిన కోరికలొసగిన నారాయణ పూజితాంఘ్రి నగరేశ శివా!

(వి-వి.)—

అసమగ్రము. 75 పద్యములున్నవి. వ్రాఁతమంచిదిగాదు. తప్పులు హెచ్చు. శైథిల్యము, గ్రంథపాతములు లేవు.

బొండాడ గ్రామమున వెలసిన నగరేశ్వరస్వామి స్తుతిరూపమగు నీ కంద శతకము నీరసము. కర్తపేరెరుఁగరాదు.

No. 1592. నగరేశ శతకము.

NAGARĒŚA ŚATAKAMU.

Substance, palm-leaf. Size, 15⅝ × 1¼ inches. Pages, 5. Lines, 5 on a page. Character, Telugu. Condition, good. Appearance, old. Mode of writing, good but full of mistakes.

Incomplete.

Contains only 23 stanzas. Written in praise of Nagarēśvara, the family God of Vaisyas. The name of the author is not known.

Beginning :

క. శ్రీకంఠపార్వతీశ్వర సాకాషప లోకనాథ నాగాభరణా!
శ్రీకరమయినది కావ్యము, మీకు సమర్పింతునేను . . నగరేశా!

End :

క. ఇంద్రాదులెల్లఁగొల్చిరి, యింద్రేశ్వరుఁ డమరలింగ మే యని మిము లో-
కేంద్రుఁడ భక్తపరాయణ, చంద్రాధికకోటివర్ణ జయనగరేశా!

(వి-వి.)—

అసమగ్రము. 23 పద్యములుమాత్ర మున్నవి. వ్రాఁత మంచిది. తప్పులు హెచ్చు. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

'నగరేశా' అని మకుటము గల యీ కందపద్యశతకము కోమటుల కులదైవ మగు నగరేశ్వరస్వామి స్తుతిరూపము. ఈ శతకమునకుఁ గర్త యెవరో యెఱుఁగరాదు.

No. 1593. నగే(రే)ంద్రలింగ శతకము.

NAGĒ [RĒ]NDRALINGAŚATAKAMU.

Substance, palm-leaf. Size, 13¼ × 1½ inches. Pages, 12. Lines, 7 on a page. Character, Telugu. Condition, good. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Contains 41 verses.

Vyāghrapura mentioned in this work may be the same place as Pulivaṛṛu in Guntur district and the God worshipped at Pulivaṛṛu is Narēndrēśvara. Therefore Narēndra seems to be the correct word for Nagēndra found in the title of the work. The name of the author is not known.

Beginning :

సీ. శ్రీమద్భవానీశ కామితార్థ ప్రదాయక త్రియంబకపురాంతకమహేశ!
మారుతాహార కేయూరహారవిహార వాగధిపూజిత దైత్యారిబాణ

మారహుంకార సంహార పుణ్యవిచార కరుణాంతరంగ గంగాభుజంగ
రంగదుత్తుంగ గోరాజతురంగ సారంగదైతేయ పరాక్రభంగ!
యనుచు సన్నుతిగావింతు ననుదినంబు రాజకవి దాసమానసోల్లాసహాస
వ్యాఘ్రపురనాథ! దుర్మదవ్యాఘ్రభేద చంద్రరేఖోత్తమాంగ నగేం(రేం)ద్రలింగ!

సీ. కులహీనునైనను గుణహీనునైనను ఘనునిఁగావించు నీకాంచనంబు
అరయ నినాకారి కంగనామణికైన కాంతిఁబుట్టించు నీకాంచనంబు
ప్రాణంబుగొనవచ్చు పగతులకైనను కరుణఁబుట్టించు నీకాంచనంబు
అనుకూలపరులైన యన్నదమ్ములకైన కలఁతఁబుట్టించు నీకాంచనంబు
ఇట్టి వస్తువు మఱిలేదయిహమునందు రాజకవిదాస మానసోల్లాసహాస
వ్యాఘ్రపురనాథ దుర్మదవ్యాఘ్రభేద చంద్రరేఖోత్తమాంగ నగేం(రేం)ద్రలింగ.

(వి-వి.)—

అసమగ్రము. 41 పద్యములున్నవి. వ్రాఁత మంచిది. తప్పులున్నవి. శైథిల్యము, గ్రంథపాతములు లేవు.

ఇక్కడ 'నగేంద్రలింగ' అని కలదుగాని యది 'నరేంద్రలింగ' అనియే యుండఁదగును. గుంటూరు మండలమందలి వ్యాఘ్రపురము (పులివఱ్ఱు)న నరేంద్రేశ్వర సామియే కలఁడు. ఇందు పేర్కొనఁబడిన వ్యాఘ్రపుర మా పులివఱ్ఱుకాఁదగును. స్తుతి రూపమునున యీ సీస శతకమునకుఁ గర్త పేరు రాజకవి.

No. 1594. నరసింహ శతకము.

NARASIMHAŚATAKAMU.

Substance, paper. Size, 8⅜ × 6⅝ inches, Pages, 50. Lines, 13 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance old. Mode of writing, good but not free from mistakes.

Begins on fol. 132b. The other work herein is Vēmanapadyamulu 1a.

Complete.

Written in praise of God Narasimha worshipped at Dharmapuri. The name of the author is Śēṣappa.

Beginning:

సీ. శ్రీమనోహర సురార్చిత సింధుగంభీర భక్తవత్సల కోటిభానుతేజ
కంజనేత్ర హిరణ్యకశ్యపాంతక శూర సాధురక్షణశంఖచక్రహస్త
ప్రహ్లాదవరద పాపధ్వంససర్వేశ క్షీరసాగరశయన కృష్ణవర్ణ
పక్షివాహన నీలభ్రమరకుంతలజాల పల్లవారుణపాదపద్మయుగళ
చారుశ్రీచందనాగరుచర్చితాంగ కుందకుట్మలదంత వైకుంఠధామ
భూషణవికాస శ్రీధర్మపురనివాస దుష్టసంహార నరసింహ దురితదూర.

సీ. పద్మలోచన సీసపద్యములు నీమీఁదఁ జెప్పఁబూనితి నయ్య చిత్తగింపు
గణయతి ప్రాసలక్షణము చూడఁగ లేదు పంచకావ్యశ్లోక పఠన లేదు
అమరకాండత్రయం బరయఁజూడఁగ లేదు శాస్త్రగ్రంథములైనఁ జదువలేదు
నీకటాక్షంబున నే రచించెదఁ గాని ప్రజ్ఞ నాయది గాదు ప్రస్తుతింపఁ
దప్పుపడినంత సద్భక్తి తక్కువౌనె చెఱకునకు వంకపోయినఁ జెడునె తీపి
భూషణవికాస శ్రీధర్మపురనివాస దుష్టసంహార నరసింహ దురితదూర.

End :

సీ. అమరేంద్రవినుత నిన్ననుసరించినవారు ముక్తిఁ బొందిరి వేగ ముదముతోడ
నీపాదపద్మములు నమ్మియున్నాఁడ నాకు మోక్షంబిమ్ము నళిననేత్ర
కాచి రక్షించిన నన్గడ తేర్చు వేగమె నీసేవకునిఁ జేయు నిశ్చయముగఁ
గాపాడినను మీకుఁ గైంకర్యపరుఁడనై చెలఁగి మీపనులను జేయువాఁడ
ననుచుఁ బలుమాఱు వేఁడెద నబ్జనాభ నాకుఁ బ్రత్యక్షమగుము నిన్ననమ్మినాను
భూషణవికాస శ్రీధర్మపురనివాస దుష్టసంహార నరసింహ దురితదూర.

సీ. శేషప్పయను సుకవి చెప్పిన పద్యముల్ చెవులకానందమై చెలఁగుచుండు
నేనరుండేనియు నెలమి నీశతకంబు భక్తితో విన్నను ఫలముగల్గుఁ
జెలఁగి యీపద్యముల్ చేరి వ్రాసినవారు కమలాక్షు కరుణను గాంతురెపుడు
నింపుగాఁ బుస్తకం బెపుడుఁ బూజించిన దురితజాలంబులు దొలఁగిపోవు
నిట్టిపుణ్యము దెలిసియు నెపుడు జనులు కష్టమెన్నక పఠియింపఁ గలుగు ఫలము
భూషణవికాస శ్రీధర్మపురనివాస దుష్టసంహార నరసింహ దురితదూర.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత చక్కనిది. తాళపత్రమున కొక్కప్రక్క నేకలము. తప్పులున్నవి. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

'భూషణవికాస శ్రీధర్మపురినివాస దుష్టసంహారనరసింహ దురితదూర!' అని మకుటముగల యీ సీసపద్య శతకము విష్ణుస్తుత్యాత్మకము. ధర్మపురిలో వెలసిన నరసింహస్వామిపేర నిది రచితమయ్యెను. ఇందుఁగల 'ధర్మపురి' యెక్కడిదో తెలియదు. గ్రంథకర్త పేరు శేషప్ప. కవినిగూర్చి విశేషము తెలియరాదు.

1a వేమన పద్యములు

No. 1595. నరసింహ శతకము.

NARASIMHA ŚATAKAMU.

Substance, paper. Size, 12⅜ × 8 inches. Pages 23. Lines, 28 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, fair but not quite free from mistakes.

Begins on fol. 130a and 217a, The other works herein are: Palnāṭivīracaritra 1a, Bālavikramārkunikatha 91a, Palnāṭivīracaritrapīṭhika [English] 99a, Cennamallusīsālu 103a, Vēmanapadyālu 115a, Parasurāmavijayamu 139a, Vaijayantīvilāsamu 185a, Vijayavilāsamu 226a, Manuvamśapurāṇamu 262a, palnāṭibālunikatha 267a, Kalāpūrṇōdayamu 282a, Cārucandrōdayamu 306a, Sānandacaritra 321a, Prabhulingalīla 353a.

Complete.

Same work as the above

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత చక్కనిది. తప్పులంతగా లేవు. శైథిల్యము, గ్రంథపాతములు లేవు.

పూర్వము పోలె.

ఇగ్గది గ్రంథాంతరములు గలవు :—

1a పల్నాటివీర చరిత్ర, 91a బాల విక్రమార్కుని కథ, 99a పల్నాటి వీర చరిత్ర పీఠిక (ఇంగ్లీషు), 103a చెన్నమల్లు సీసాలు, 115a వేమన పద్యాలు, 139a పరశురామ విజయము, 185a వైజయంతీ విలాసము, 226a విజయ విలాసము, 262a మనువంశ పురాణము, 267a పల్నాటిబాలుని కథ, 282a కళాపూర్ణోదయము, 306a చారుచంద్రోదయము, 331a సానంద చరిత్ర, 353a ప్రభులింగ లీల.

No. 1596. నరసింహా శతకము.

NARASIMHAŚATAKAMU.

Substance, paper. Size 9⅜×7⅝ inches. Pages, 3. Lines, 20 on a page. Character, Telugu, Condition very much injured. Appearance, very old. Mode of writing good.

Begins on fol. 12b. The other works herein are: Abhiṣiktarāghavamu. 1a, Matlavamśyarājapraśamsācāṭupadyamulu 9 (a), Cāṭupadyamulu 13 (b). Dharmāngadacaritra 16 a.

Incomplete.

Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. 9 పద్యములు ఆనుపూర్వి లేనివిగలవు. వ్రాంతమంచిది. గ్రంథపాతములున్నవి. శైథిల్యము గలదు.

పూర్వము పోలె.

ఇందు గ్రంథాంతరములు గలవు :—

1a అభిషిక్తరాఘవము, 9a ఘట్లవంశ్యరాజ ప్రశంసాచాటు పద్యములు, 13b చాటుపద్యములు శ్లోకములు, 16a ధర్మాంగచరిత్ర.

No. 1597. నరసింహా శతకము.

NARASIMHA ŚATAKAMU.

Substance, palm-leaf. Size $10 \times 1\frac{3}{8}$ inches. Pages, 100. Lines, 5 on a page. Character, Telugu. Condition, fair. Appearance old. Mode of writing, good but not free from mistakes.

Complete.

Same work as the above.

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత మంచిది. తప్పులున్నవి. శైథిల్యము, గ్రంథపాతములు లేవు. పూర్వము వోలె.

గ్రంథాంతమందీ వ్రాంతగలదు: "విజయనామ సంవ్హత్సర పుష్య బ 13, శుక్కురువారం రోజుకు శ్రీ లక్ష్మీదేవి సమేతా నృసింహార్పణంగా పరంగి బాబయ్య భూషణ వికాస శతకం సంపూర్ణంగా వ్రాశి సమర్పించెను."

No. 1598. నరసింహా శతకము.

NARASIMHAŚATAKAMU.

Substance palm-leaf, Size, $10 \times 1\frac{1}{2}$ inches. Pages, 48. Lines, 7 on a page. Character Telugu. Condition, good. Appearance, old. Mode of writing, good but contains mistakes.

Complete.

Same work as the above.

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత తిన్ననిది. తప్పులున్నవి. శైథిల్యము, గ్రంథపాతములు లేవు. పూర్వము వోలె.

No. 1599. నరసింహా శతకము.

NARASIMHAŚATAKAMU.

Substance, palm-leaf. Size, $18\frac{3}{4} \times 1\frac{1}{4}$ inches. Pages 30. Lines 4 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing good but not free from mistakes.

Complete.

Same work as the above.

(వి. వి)—

సమగ్రము. వ్రాఁతమంచిది. తప్పులున్నవి. శైథిల్యము, గ్రంథపాతములు గలవు. పూర్వము వలె.

గ్రంథాంతమున 5 ఆకులమీఁద బడిపిల్లల మహానవమి పదములు, వినాయకచతుర్థి పదములు ఉన్నవి.

No. 1600. నరసింహా శతకము.

NARASIMHA ŚATAKAMU.

Substance, palm-leaf. Size, $18\frac{1}{2} \times 1\frac{1}{4}$ inches. Pages, 22 Lines. 5 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, good but full of mistakes.

Complete.

Contains 106 stanzas in praise of God Narasimha worshipped at Āllūru. The author Karlapālepu Narasingakavi was the son of Buccamma and Rāmanna and a Bhaṭṭarāju by caste.

Beginning :

శా. శ్రీరామామణి నంక పీఠికపయిం జెన్నొందఁగా నిల్పి ని
న్నారూఢిక్ జగమెల్లఁజూచి మిగుల న్నాశ్చర్యసంతోషులై
భూరిస్తోత్రముఁజేసి మ్రొక్కెదరు త్వత్పూజాపరుల్వత్సమం
దారోపించుటకంటె వింతటె నృసింహా భక్తసంరక్షకా.

శా. శ్రీ లక్ష్మీనరసింహమూర్తిని మదింజింతించి ప్రహ్లాదుఁడా
బాలత్వంబున ముక్తుఁడయ్యెనని నిన్ భావించి మిథ్యాహరీ
లీలారూప సువృత్తసూనములు సూల్లెక్కించి పూజించెదన్
ఆలోకించి గ్రహించు మల్లురి నృసింహా భక్తసంరక్షకా.

మ. హరిసర్వేశముకుంద మాధవ యనంతానంతరూపోద్భవా
సుఃరసంహార మహాహితల్పసుః సమ్మోదాఢ్య హానీంద్రహృ
త్సరసీజాతమిళింద దానునిఁగృపన్ సైరించి రక్షింపవే
యరవిందాక్ష జనార్దనాల్లురి నృసింహా భక్తసంరక్షకా

మ. బలభిద్వాజ్ఞ్నవ పుష్పపూజిత లసద్భక్తౌఘ సంరక్షణో
జ్జ్వలితారంభ విజృంభమాణ గజరాజత్రాణపారీణసం
కలితాంభోనిధి బంధనప్రకట రంగద్భవ్యబాహార్గళా
త్యలవాల్లూరి పురీవిహార నరసింహా భక్తసంరక్షకా.

కా. ఛందోమార్గము లెట్టివో యెఱుఁగనే శబ్దార్థముల్నేరనీ
యందే భారముఁ జేర్చి చెప్పెదను నా యందెప్పుడు న్సత్కృపన్
ఇందేఁ జెప్పిన తప్పులొప్పులుగ నీవీక్షించి రక్షింపుమీ
యందంబొప్పఁగ నల్లురీశ నరసింహా భక్తసంరక్షకా.

End :

మ. ఒకమాటో పరమేశ గావుమనఁగా నుద్రేకివై భక్తులన్
ప్రకటంబొప్పఁగఁ జేరి ప్రోచితివి యా ప్రహ్లాదకృష్ణాదులన్
అకలంకస్థితి నూఱుమాఱులు భవద్వ్యాఖ్యాన పూర్వంబుగా
సకలంబున్ ద్వదిధీనమంచు వరదా చంద్రాభ నిన్వేడినన్
అకటా గానఁగ రావదేమి నరసింహా భక్తసంరక్షకా.

మ. హరి కృష్ణాచ్యుత పద్మనాభ వరదా యబ్జాక్షయం చాత్మలో
స్థిరభక్తిన్ స్మరియించు భాగవతులం జీఱంగ వద్దంచుఁ గిం
కరులన్ శాసన మొప్పఁ జేసి జముఁడక్కంజాక్ష సంబంధులన్
అరలేకెప్పుడుఁ గోరి మ్రొక్కు నరసింహా భక్తసంరక్షకా.

మ. నరసింహుండవుగాన వృత్తసుమము ల్న్యాయంబుగా దంచు నే
వరమత్తేభములన్ మహాభయహరవ్యాఘ్రాఖ్యవృత్తంబులన్
బరమోత్సాహముతో సమర్పణవిధిన్ బాగొప్పఁగాఁ జేసితిన్
హరి యల్లూరి పురీశ గైకొను నృసింహా భక్తసంరక్షకా.

మ. స్థిరభద్రాజు కులాబ్ధిచంద్రుఁడనఁగాఁ జెన్నొందు శ్రీరామనా
ర్యరమాకాంత సమానబుచ్చమలకే నత్యుత్తమం బౌనుతుం
డరహాస్యార్థవిదుండ సింగకవిరాడ్ధారాళ కావ్యుండ న
న్నరలే కేలి గ్రహింపు కావ్యము నృసింహా భక్తసంరక్షకా.

మ. స్థిరలోనొప్పెడు కర్లపాలెపుకులశ్రేష్ఠుండు రామన్నకున్
వరబుచ్చాంబికయందుఁ గల్గితి భవత్పాదాంబుజాధీనుఁడన్
నరసింగాఖ్యకవీంద్రచంద్రుఁడను నీ నామాంకితంబైన కా
వ్య రమాకాంతను గైకొనంగదె నృసింహా భక్తసంరక్షకా.

(ఇ-వి.)—

సమగ్రము. 106 పద్యములుగలవు. వ్రాఁత చక్కనిది. తప్పులు హెచ్చు శైథిల్యము, గ్రంథపాతములు లేవు.

'నరసింహా భక్తసంరక్షకా' అని మకుటముతో ముగియు నీమత్తేభశార్దూల వృత్త శతకము అల్లూరు గ్రామమున వెలసిన నరసింహస్వామి స్తోత్రరూపమయినది.

గ్రంథకర్త కర్లపాలెపు నరసింగకవి. భట్టరాజ కులమువాఁడు. బుచ్చమ్మ, రామన్న కవి తలిదండ్రులు.

No. 1601. నారసింహ శతకము.

NĀRASIMHA ŚATAKAMU.

Substance, palm-leaf. Size, 14½ × 1⅜ inches. Pages, 16. Lines, 8 on a page. Character, Telugu. Condition, uninjured. Appearance, old. Mode of writing, fair and almost free from mistakes.

Incomplete. Contains only 47 stanzas.

This is written in the form of prayer to God Narasimha worshipped at Simhādri in Vizagapatam district, to protect the Andhra country from the invasions of the Muhammadans. The name of the author is not found but this work is attributed to Gōgulapāṭi Kūrmanāthakavi.

Beginning :

సీ. శ్రీమద్రమారమణీమణీరమణీయ - సరసచిత్తాబ్జ బంభర పరాకు
శంఖచక్రగదాసి శార్ఙ్గచాపాదిభా - సురదివ్యసాధనకర పరాకు
ప్రహ్లాదనారద వ్యాసశుకాదిక - భక్తసంరక్షణపర పరాకు
బహుతరబ్రహ్మాండ భాండపరంపరా - భరణలీలాధురంధర పరాకు
నీకు సాష్టాంగ వినతు లనేక గతులఁ - జేసి విన్నపమొనరింతుఁ జిత్తగింపు
చెనఁటివీఁడని మదిలోనఁ గినుకమాని - వైరిహరరంహ సింహాద్రి నారసింహ.

సీ. చుట్టఁబెట్టిరి మహారట్టజంబులతోడ - నిఖిలరాజ్యము పఠాణీలపాఁజు
మట్టుమల్లాడిరి మదసామజంబులఁ - బురజనపదములఁ దురకబలము
కొట్టికొల్లలువట్టె గురువిప్రమానినీ - గణగోగణంబుల ఖానుసమితి
పట్టిపల్లార్చిరి బహుసుర్గవర్గముల్ - సరభసోద్ధత్య పాశ్చాత్త్యచయము
మించిభూస్థలినిటు లాక్రమించిరాఁగ - నలుకరాదేమి నగరివారలనుదోఁచఁ
బొంచియుంటివి యవనులఁ ద్రుంచుమిఁకను - వైరిహరరంహ సింహాద్రినార
[సింహ.

సీ. పాదలలోఁడాగెనో పాట్నూరిలోనున్న - రమణీయ కోదండరామమూర్తి,
యెక్కడ డాగెనో యెఱుఁగంగరాదుగా - పటుభీమశింగి గోపాలమూర్తి
సాధ్వసోద్వృత్తి నెచ్చటికేగియుండెనో - జామి జనార్ధనస్వామిమూర్తి
యెన్నిపాట్లఁబడియున్నాఁడో చోడవ - రంబులోఁ గేశవరాయమూర్తి

కిబిడ యవనుల భయశంక నీవు నింకఁ-బరుల కగపడకుండుము ప్రక్కనున్న
గాయ మిప్పటికిని మాన దాద్యో నయయో-వైరి హరరంహ సింహాద్రి నారసింహ.

. . . .

సీ. నీకొండపైనెక్కి నియతులౌ భక్తులఁ-గొట్టి నానావస్థ పెట్టకుండ
గాంగధారాతీర కలితమంటపముల-మద్యపానముచేసి మలయకుండ
నీవంటశాలలో నిశ్శంకతో మాంస-ఖండము ల్మెండుగా వండకుండ
నీ గుడి చొచ్చి దుర్నీతిఁ గామాంధులై-పరవధూటుల భంగపరచకుండఁ
బౌరుషంబునఁ దురకలఁ బారఁదఱుము-వేఁటకాఁడిల మెత్తనా వేళలేడి
ఝూడు కాళ్లనె నడచు నిర్మలితాంహ వైరిహరరంహ సింహాద్రి నారసింహ.

. . . .

సీ. యవనేశు ఘాటికి నడలి సర్వస్వమ్ము-విడిచి మందిరములు వెడలువారు
వెడలియుఁ దలదాఁచ వెఱవేమి గానక-యశువుల నిడుమలఁ బడెడువారుఁ
బడియు నెచ్చటఁ గూడుబట్ట గానక-తమ శిశువులతో వెతఁ జెందువారుఁ
జెంది డెందముగుందఁ గాందిశీకత నభి-మానార్థులై ఖేద మూనువారు
నైరి యొక్కొకభార్యతో నవనిప్రజలు-అష్టమహిషులపైఁ బదియాఱువేల
సతులతో నీవు వలస యెచ్చటికరిగెదు-వైరిహరరంహ సింహాద్రి నారసింహ.

సీ. ఎలమితో సోమయాజుల పెద్దజారీలు-గుడిగుడీలుగఁ జేసికొనెడివారు
యజ్ఞవాటికలలో నగ్నిహోత్రంబుల-ధూమపానము చేసి త్రుళ్లువారు
యాగపాత్రలు దెచ్చి హౌసుగావడి లుడి-కీచిప్పలుగఁ జేసికేరువారు
స్రుక్స్రువముఖ్యదారుమయోపకరణము-ల్గాని వంటపొయి నిడుకొనెడువారు
నగుచు యవనులు విప్రులఁ దెగడుచుండ-సవనభోక్తవు నీకిటు సైఁపఁ దగునె
తినఁదినఁగ గారె పైనను గసరు వేయు, వైరిహరరంహ సింహాద్రి నారసింహ.

. . . .

సీ. . . . .

శౌర నిజమాడితేను నిష్ఠూరమగును-గాక రోషంబు గలిగినఁ గఠిన యవన
సేన నిర్జించి యీ యాంధ్ర సృష్టి నిలుపు-వైరిహరరంహ సింహాద్రి నారసింహ.

సీ. మీఱి ఘటుకా పగుడోర గిరీయని-యాహితాగ్నుల నెత్తి యణఁచకుండ
పాంథో నేకు తుం పాణి లావ్రే యని-తివిరి శ్రోత్రియుల మర్దింపకుండ
ఘూన లావ్రే యరే గాండూ యనుచు శిష్ట-తతులపైఁబడి వడిఁ దన్నకుండ
జల్దిపకావు గే జల్దీశ యనుచు సా-ధులఁబట్టి మెడవట్టి త్రోయకుండ
బహుల హేలామదాభీల పరుష యవన-రాజి నిర్జించు నీవంటి ప్రభువు గల్గ
బ్రాహ్మణుల కిన్ని పాట్లు రారాదురయ్య-వైరిహర రంహ సింహాద్రి నారసింహ.

సీ. గ్రామంబులన్నియుఁ గాల్చి దీపారాధ-నలు చేసిరౌర యానందముగను
వడి సాధుజనుల సర్వస్వమ్ముఁగొని శఠ-గోపంబు వెట్టిరి గురుతరముగ
బటుఘటాదులువోవ బతిమాలువారి కే-మియ్యక ఘంట వాయించి రహహ
పెద్దలకడు దుడ్డు పెట్టి ప్రసాదంబు-వడ్డించి తగ పరవశులఁజేసి [కొం
రవని యవనార్చకులె నీకు సాప్తులైరొ- భూసురులు సేయు పూజలు పొసఁగవో
యకట యిదియేమి పాపమునకు వెఱవవు- వైరిహరరంహ సింహాద్రి నారసింహ.

. . . .

సీ. కనిపించుకోవుగా ఖలులు మార్గస్థులఁ-గొంకక యుక్కులు గోయునపుడు
ఆలకింపవుగదా యయ్యయో ప్రజ ఘోష-ధూర్తులువడి సొమ్ము దోచునపుడు
జాలి లేదాయెఁగా చటుల తురుష్కులు-భామినులను జెఱ బట్టునపుడు
అలుకరాదాయెఁగా యవనులు సత్ప్రభు-సమితిని బట్టికొ సాగినపుడు
మంకుదనమేమి మాతండ్రి మఱచినావు- మానవే గొల్లపాల్ద్రావ మందబుద్ధి
దేవకీదేవి పాల్ద్రావఁ దెలివిరాదె- వైరిహరరంహ సింహాద్రి నారసింహ.

End :

సీ. బేగీ యరే యరబ్బీ పడో రే యని-బోడిసన్న్యాసులఁ బొడుచువారు
మతిరఘో మూపరు మారేయనుచు వైష్ణ-వులబొట్లు దుడువఁగాఁ బోవువారు
భత్తరు కాయకు బందే యరే ఛోడు-దేవని శైవులఁ దిట్టువారు
కాలటికాతుని కాప్రవేయటంచు మా-ధ్వులఁ బ్రల్లదములాడి త్రోయువారు
వైరి యవనులు మిమ్ము నిట్లు దరఁజేయు- నట్టివాండ్రకు ద్విజు లెంత యాఁగదగుడి
మ్రింగువానికి లింగ మూర్పిండి పడెము- వైరిహర రంహ సింహాద్రి నారసింహ.

. . . .

సీ. పుడమిపై నడుగిడి నడువ నేరనివారిఁ-దీవ్రతఁ బరుగులెత్తించినావు
పైమీఁద దుప్పటి బరువనువారిని-మించిన మూట మోయించినావు
గడపదాఁటని కుల కాంతామణుల నెల్ల-పృథివి నెల్లెడలఁ ద్రిప్పించినావు
షడ్రసోపేతాన్న సంభోక్తృజనపరం-పరఁ బలుసాకు పాల్పఱచినావు
భళిర యఘటనఘటనా ప్రభావమెల్ల-దీనజనులందె చూపితి తెలిసివచ్చె
నయ్య సామెల్ల నిలునిండె నన్నమాట- వైరిహరరంహ సింహాద్రి నారసింహ.
సీ. భవదీయముఖభవ బ్రాహ్మణోత్తములకా-యవనులచే . . . .

(వి-వి.)—

అసమగ్రము. 47 పద్యము లున్నవి. వ్రాఁత తిన్ననిది. తప్పు లంతగా లేవు. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

'వైరిహరరంహ సింహాద్రి నారసింహ' అని మకుటము గల యీ సీసపద్యముల శతకము ఆంధ్రదేశము తురుష్కులచే ఆపదలపాలయియున్నపుడు 'యాంధ్రసృష్టి'ని నిలుపుమని సింహాద్రి నరసింహస్వామిని స్తుతించుటగా నున్నది. తురుష్కుల దుర్నయము లిందు వర్ణింపఁబడినవి. అసమగ్రముగా నుండుటచే నిందు కర్తపేరు గానరాదు గాని, గోగులపాటి కూర్మనాథ కవి దీనికిఁ గర్త యని ప్రఖ్యాతి. ఇందుఁ బేర్కొనఁబడిన సింహాద్రి విశాఖపట్టణమండలమందలిది.

No. 1602. నారసింహ శతకము.

NĀRASIMHAŚATAKAMU.

Substance, palm-leaf. Size, 11½ × 1¼ inches. Pages, 8. Lines, 5 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, not good and not free from mistakes.

Incomplete.

Contains only eleven stanzas in Sīsa metre written in praise of God Narasimha worshipped at Alerūru. The name of the author is not known.

Beginning :

సీ. శ్రీధర కేశవ శ్రీకంఠవరనుత పద్మనాభానంత పరమపురుష
గోవింద మాధవ గోవర్ధనోద్ధర నారాయణాచ్యుత నరకదమన
పుండరీకదళాక్ష భువనైకరక్షక శ్రితజనమందార శ్రీముకుంద
వారిజోద్భవకృష్ణ వైకుంఠనాయక కారుణ్యసాగర గరుడగమన
మదనగోపాల పాంచాలి మానపాల రామ రామ మురాంతక రంగధామ
నాగనాయకశయన యనాథనాథ నన్నుఁగృపనేలు మల్లూరి నారసింహ !

End :

సీ. మామమీఁద నెపడి మామను దలఁచెడి మామనుర్దించితి మహిమమీఱ
మామయల్లునిఁద్రుంచి మామతోఁగోపించి మామబోధించితి మానుగాను
మామను జేసితి మఱిఁదిని జనులకు మఱఁది చేఁజంపితి మామకొడుకు
మామకుమామవై మఱఁదినిజంపితి మామతోఁబోరితి మహిమ వెలయ
ఏమిచిత్రంబులీకథ లెవరికైన తలఁప వ్రాయుచ్వఁ దరమా నె ధాతకైన.
ఈశ శ్రీధర కేశవ వాసుదేవ నన్నుఁగృపనేలు మల్లూరి నారసింహ !

(వి-వి.) —

అసమగ్రము. 11 పద్యములు మాత్రమేయున్నవి. వ్రాఁత మంచిదిగాదు. తప్పులుగలవు. శైథిల్యము గ్రంథపాతములులేవు.

అల్లూరి నరశింహస్వామి స్తుతిరూపమున రచితమైన దీసీసపద్యశతకము. కర్తపేరు తెలియరాదు.

గ్రంథాంతమున బడిపంతుల చాటుపద్య మొకటి కలదు.

No. 1603. నిరంజన శతకము.

NIRANJANA ŚATAKAMU.

Substance, paper. Size $12\frac{3}{8} \times 8\frac{1}{4}$ inches. Pages, 29. Lines, 25 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, good but full of mistakes.

Begins on fol. 31a of the MS. described under No. 1471 ante.

Complete in 113 stanzas.

Written in praise of Niranjanaswāmi (Śiva) at Mulugūru.

The name of the author is not known.

Beginning :

సీ. శ్రీనిరంజనమూర్తి శృంగారసంపూర్తి జగదీశనీకును శరణుశరణు
ప్రణవనాదవినోద పరవాదిభేద యో జంభారినుత నీకు శరణుశరణు
భూరిపాతకహరా బుధవందితార్చనా శమనసంహరనీకు శరణుశరణు
సగుణనిర్గుణరూప సత్యస్వరూప యో సర్వశంకరనీకు శరణుశరణు
సకలసద్భక్తజనపాల శరణుశరణు అనుచు సద్భక్తితోనిన్ను నభినుతింతు
అభవ ములుగూరి యద్రిపై నలరినట్టి శ్రీనిరంజన విశ్వేశ శ్రీగిరీశ !

End :

సీ. అవనిదానెన్నాళ్లు అనలుండు నెన్నాళ్లు ఆకాశమెన్నాళ్లు అలరుచుండు
ఫణిరాజునెన్నాళ్లు పావకుండెన్నాళ్లు జలనిధులెన్నాళ్లు సాగుచుండు
హరియజులెన్నాళ్లు నలమేరువెన్నాళ్లు ప్రణవంబునెన్నాళ్లు బలసియుండు
అభవుండునెన్నాళ్లు నంబికయెన్నాళ్లు నన్నాళ్లునీకృతి యవనిపైని
చంద్రతారార్కమగు చిరసౌఖ్యకాల పరమసద్భక్త భవనముల్ బలసియుండు
అభవ ములుగూరి యద్రిపైనలరినట్టి శ్రీనిరంజన విశ్వేశ శ్రీగిరీశ !

(వి-వి.)—

సమగ్రము. 113 పద్యములుగలవు. వ్రాంత మంచిది. తప్పులు హెచ్చు. ధిల్యము గ్రంథపాతములు లేవు.

ములుగూరి కొండమీఁద వెలసియున్న నిరంజన విశ్వేశ్వర స్వామి ? శివునిపేర రచితమైన యీ సీసపద్య శతకమున అన్యదైవ నిందలేకుండ శివపారమ్యము ప్రతిపాదితమైనది. కర్త పేరెఱుఁగరాదు.

ఇందిఁ గ్రంథాంతరములకు నె 1471 రు చూచినవి.

No. 1604. నిరంజన శతకము.

NIRANJANA ŚATAKAMU.

Substance, palm-leaf. Size, $16\frac{1}{4} \times 1\frac{3}{8}$ inches. Pages, 52. Lines, 6 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, good but full of mistakes.

Complete in 113 stanzas.

Same work as the above.

(వి-వి.)—

సమగ్రము. 113 పద్యములున్నవి. వ్రాఁతతిన్ననిది. తప్పులు హెచ్చు. ఛిద్యము గ్రంథపాతములు లేవు.

పూర్వము వోలె.

గ్రంథముతుది నిది గలదు.

"ప్రమోదూత సంవత్సర వైశాఖ బహుళ ౧౦ ఆదివారము."

No. 1605. నీలనగ పరిపాల శతకము.

NĪLANAGAPARIPĀLA ŚATAKAMU.

Substance, palm-leaf. Size, $16\frac{3}{4} \times 1\frac{3}{8}$ inches. Pages, 10. Lines, 6 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, good and almost free from mistakes.

Breaks off in the 89th stanza.

All the stanzas end with the word 'Nilanagaparipāla' and are written in praise of God Jagannātha.

The name of the author is not known.

Beginning :

క. శ్రీరమణీగమణసదా శ్రీరమణీయమణిగణఖచితభూషణ స
దీ్వరమహోహ్లదదయా శృంగారమహాశీల నీలభూధరపాలా!

క. సితభాను నిభయశోభా సితభాను సహస్రతేజ చింతితఫలదా
తతభాగర మాధిపసం తతభావుకశీల నీలనగపరిపాలా!

క. శరరాజివిజితభయదా శరరాజీవాక్ష కీర్తిచయహసితమహో
త్తరరాజిత గోత్రవిరం తరరాజతశీల నీలనగపరిపాలా!

క. నవరాజీవేక్షణదా నవరాజీభమృగరాజనందితవాణీ
ధవరాజధరగరుడ సైం ధవరాజల్లీల నీలనగపరిపాలా!

End :

క. వాసరపతి సుతహితదే వాసరమా ప్రాణనాథ వాంఛితఫలదా
నాసరసహాసతిలసుమ నాసరసాలోల నీలనగపరిపాలా!

క. అసమానుగ్రహ పేశల రసమాధుర్యానులాప రాజతధరభే
దసమాఖ్యవిహంగరాడ్యా నసమాదరశీల నీలనగపరిపాలా!

క. మానససంభవకోటిసమానస వసయాపవిబుధ

(వి-వి.)—

అసమగ్రము. తొలినుండి 89 వ పద్యమునఁ గొంతదాఁకఁ గలదు. వ్రాఁత మంచిది. తప్పులంతగా లేవు. శైథిల్యము కలదు. గ్రంథపాతములు లేవు.

'నీలనగపరిపాలా' అని మకుటముగల యీ కందపద్య శతకమున శ్రీనృసింహ స్వామి స్తుతికలదు. పద్యములు ద్విప్రాసనియమముగలవి. కర్త పేరెఱుఁగరాదు.

No. 1606. నీలనగాధినాయక శతకము.

NĪLANAGĀDHINĀYAKA ŚATAKAMU.

Substance, palm-leaf. Size, 12½ × 1¼ inches. Pages, 22. Lines, 5 on a page. Character, Telugu. Condition, fair, Appearance, old. Mode of writing, good but not free from mistakes.

Contains 70 stanzas.

Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. 70 పద్యములు మాత్రమే కలవు. వ్రాఁతతిన్ననిదేకాని తప్పులు గలవు.

పూర్వమువలె.

No. 1607. నీతి శతకము.

NĪTI SATAKAMU.

Substance, palm-leaf. Size, 16¼ × 1¼ inches. Pages, 35. Lines, 6 on a page. Character Telugu. Condition, slightly injured and worm eaten. Appearance, old. Mode of writing, not good and full of mistakes.

Complete in 106 stanzas.

This is a Telugu rendering of some of the Sanskrit verses bearing on morals, found in Bhārata and the like ; the name of the author is not known. The stanzas have been dedicated to God Cennakēśava worshipped at Cerakumallipuram.

Beginning ;

శ్లో. తస్కరస్య మృతి ర్దండం విద్వద్దండ మగౌరవమ్
భార్యాదండం పృథక్ఛయ్యా మిత్రదండ మభాషణమ్.

ఉ. దొంగకుదండనంబు తలద్రుంచుట, దాసికి బోడిసేయుటే
సంగమిమాచరింపక యసహ్యతనుండుట భార్యదండమే
రంగుగ విద్వదుత్తములఁ బ్రార్థనసేయకపోవుటేమహా
భంగము మిత్రదండన మభాషణమేసుమి చెన్నకేశవా!

Ends

శ్లో. స్త్రీణాం ద్విగుణ ఆహారః బుద్ధిశ్చాపి చతుర్గుణా
సాహసం షడ్గుణం చైవ కామోష్టగుణోభవేత్॥

చ. ద్విగుణము స్త్రీల కాకలి భువిఁ బతిపూరుషు కంటె బుద్ధి నా
లుగు గుణముల్ ప్రసాహసము రూఢిదలిర్పఁగ షడ్గుణంబు దా
మిగులఁగఁ గామమష్టగుణమిన్నిటఁ గూడిన యాఁడువారితో
డగులములేలమిమ్ము నిరతంబు నుతించెదఁ జెన్నకేశవా!

శ్లో. వేదశాస్త్రార్థవిద్విప్రశ్శిష్యో గురుపదాశ్రితః
మాతృపూజారతః పుత్రో భక్తో విష్ణుపరాయణః॥

ఉ. వేదచయార్థ వేత్తయగు విప్రుఁడు విప్రుఁడు దేశికేంద్రను
శ్రీదసపర్యవశ్యుఁడగు శిష్యుఁడు శిష్యుఁడు పితృమాతృప్రస
న్మోదకరైక సూత్రుఁడగు పుత్రుఁడు పుత్రుఁడు నిత్యముం భవ
త్పాద సరోజరక్తుఁడగు భక్తుఁడు భక్తుఁడు చెన్నకేశవా!

Colophon :

ఉ. శ్రీనరసింహపాద సరసీరుహయుగ్మసదారసైకవి
జ్ఞానుఁడనై సమస్త భువనప్రథితంబగు నీతిశాస్త్రసం
ధాన సువర్ణ పుష్పముల దండలుగూరిచి మీకొసఁగితిన్
మానితవైభవా చెఱకు మల్లిపురీధవ చెన్నకేశవా!

ఉ భానుసుధాకరాంబుధులు భారత భాగవతాదిసత్కథల్
భూనుత కాశికానగరముల్ నదముల్ నిధులెంతకాలముల్
పోనిని జెంద వంత పరియంతము మత్కృతి నిల్చుమీకృపన్
మానితవైభవా చెఱకుమల్లి పురీధవ చెన్నకేశవా!

(వి.వి.)—

సమగ్రము. 106 పద్యములున్నవి. వ్రాఁత మంచిదిగాదు. తప్పులు హెచ్చుగాఁగలవు. శైథిల్యముగలదు. గ్రంథపాతములు కొలఁదిగాఁగలవు.

భారతాదులలోనివగు లోకనీతి శ్లోకములకుఁ గొన్నింటికిది తెలుఁగు చేఁత. గ్రంథకర్త పేరెఱుఁగరాదు. చెఱకుమల్లిపురమున వెలసిన చెన్నకేశవస్వామి పేరఁ దెలుఁగుపద్యములున్నవి.

గ్రంథముతుది వ్రాయసకాఁడిట్లు వ్రాసికొన్నాఁడు:

" ఇందకవ్యయవత్సరమున
పొందుగ వైశాఖ బహుళదశములయందున్.
అందముగ నీతి శతకము
పొందుగ నీభట్టిప్రోలి నరసయ వ్రాసెన్".

తుదిని నాలుగాకులలో మహానవమిపదములు, గురుపాదు కానవరత్నమాలా స్తోత్రము (సంస్కృతము) చాటు శ్లోకములు, షట్పదీస్తుతి. (సంస్కృతము) ఉన్నవి.

No. 1608. పరమరామ శతకము.

PARAMARĀMAŚATAKAMU.

Substance, palm-leaf. Size, 16½ × 1½ inches. Pages, 9. Lines, 10 on a page. Character, Telugu. Candition, fair. Appearance, old, Mode of writing, fair but not free from mistakes.

Complete in 100 stanzas.

Written on some philosophical topics: By Tōṭa Gajēndra of Purusōttamapaṭṭaṇam in Koṇḍavīṭisīma. He was a disciple of Parama Rāmāvadhuta.

Beginning:

గీ. శ్రీగురుస్వామి నెమ్మదిఁజేర్చి నిలిపి బ్రహ్మపదగత మౌనులఁ బ్రస్తుతించి
తత్త్వకవివర్యులకును వందనము చేసి పరసుధాధామ సద్గురు పరమరామ ॥
చింతలెల్లమాన్పి సంతసంబలరార గురుదయార్ద్ర దృష్టి గురిపఁజేయుచుక
యోగమభ్యసింప యుక్తంబుజనులకు పరసుధాధామ సద్గురు పరమరామ ॥

End:

సీ. రాజిత సంకల్ప రహిత చిత్స్వేచ్ఛ బాత్మక చిత్తశీతల మహాప్ర
భానమాయాతిమిరభాను కిరణకాంతి భాసిత యోగప్రకాశితగుణ
హరిహర పద్మజ అధికార నిశ్చయ బ్రహ్మాండ బహిర భాస్వన్మహాత్మ
లోకమహేశ్వర లోకేశసద్గుణ కారుణ్య రసరూపఘనపపీలి
కాదియోగనిపుణ అత్యంత నిర్మల బ్రహ్మరాజ్యవాసభాస్వత్సుగుణ
హరణయోగకాండ అసమానరూపక పరసుధాధామ సద్గురు పరమరామ !

గీ. ఆంధ్రదేశంబున కరయపాపటుబొట్టు కుంకిన దేశంబు ఉండునందు
పురుషోత్తపట్నంబు పాలుపొందు శ్రీతోట గాజేంద్రుడను గురుకరుణనాడు
హృదయంబులో పల సదమలంబుగ నిల్చి పరమాత్మపలికెను బ్రహ్మవిద్య
ఇది తత్త్వవారాశి యిది బ్రహ్మసాయుజ్య మిదియోగసామ్రాజ్య మిట్టిదీని
జనులు కావ్యరేని చదివి శ్రీగురుభక్తి గొలిచియుండిరేని కూడవచ్చు
బ్రహ్మపదము భక్తపాలి తపనతేజ పరసుధాధామ సద్గురు పరమరామ ॥

(వి-వి.)—
సమగ్రము. 100 పద్యములున్నవి. వ్రాఁతతిన్ననివి. తప్పులున్నవి. శైథిల్యము గ్రంథపాఠములు లేవు.

'పరమ భావాము సద్గురు పరమరామ' అని మకుటముతో తేటగీతులు ఆటవెలఁదులు, సీసములు, ఉండునట్లు ఛందోవ్యాకరణ దుష్టముగా రచితమగున యీ శతకమున వేదాంతవిషయములు తెలుపఁబడినవి. కొండవీటి సీమలోని పురుషోత్తమ పట్టణమున నుండిన తోట గజేంద్రుఁడీ శతకమును రచించెనట. పరమరామావధూతకాతఁడు శిష్యుఁడు.

గ్రంథాది నీవ్రాఁత గలదు.

"శ్రీ పరమరామావధూత పరమహంస సద్గురువే నమః శ్రీతోటవారి శతకాలు వచనాలు, గజపతి కౌశిక శతకం."

No. 1609. పరవస్తునాయక శతకము.

PARAVASTUNĀYAKA ŚATAKAMU.

Substance, palm-leaf. Size, 14×1¼ inches. Pages, 24. Lines, 5 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, very old. Mode of writing, not good.

Begins on fol. 102a. The other works herein are :—
Acāryābhimānamu 1a, Pramāṇatiraṭṭu 48a, Mōkṣaśāstramu 75a. R. 163
Incomplete.

Eulogy in 60 stanzas on Paravastu Rāmānuja according to Tengalai Srivaiṣṇavas. The name of the author is not known.

Beginning :

ఉ. శ్రీరమణీశపాదసరసీరుహహంస పరాంకుశాంఘ్రినీ
రేరుహభృంగసంయమివరేణ్య పదద్వయదాస్యసత్సుధా
వారిధిపూర్ణచంద్రమణవాళ మహాముని సాంప్రదాయసం
చారకభృత్యమోక్షఫలదాయక శ్రీపరవస్తునాయకా!

చ. అజశివముఖ్యయోగిజనకాదులు నెమ్మది యోగదృష్టిచే
భజనము చేయసారమగు ప్రాప్యపదంబు మహీస్థలిం భవ
న్నిజచరణాబ్జభృత్యులకు నిత్యముగాఁ గృపసేయు వాల్తలిం ?
నిజగురునామ మిజ్జగతి నిక్కమగుం బరవస్తునాయకా

ఉ. పాయక శేషుఁడంతగతబడ్డ? దసంబున గూడునంబోకా
దాయకము లేక యుండెడి విధంబు మదిం దలపోసి మూఁడు కం
దాయములందుఁ జేకొనియె దాయతిరాడ్వరయోగిచంద్రుఁడై
మీయవతారమై పాదమె మేదినిపైఁ బరవస్తునాయకా !

(వి-వి.)—

అసమగ్రము 60 పద్యములున్నవి. వ్రాఁత మంచిదిగాదు. తప్పులున్నవి శైథిల్యము గ్రంథపాతములు హెచ్చు.

'పరవస్తునాయకా' యని మకుటముగల యీ చంపకోత్పలమాలికా వృత్త శతకము తెంగల శ్రీవైష్ణవ సంప్రదాయ ప్రకారమున పరవస్తు శ్రీరామానుజుల స్తుత్యాత్మకముగానున్నది. గ్రంథకర్త పేరెఱుఁగరాదు. ఇందలి గ్రంథాంతరములివి :—

1a ఆచార్యాభిమానము, 48a ప్రమాణతిరట్టు, 75a మోక్ష శాస్త్రము.

No. 1610. పరవాదిగజాంకుశము.

PARAVĀDIGAJĀNKUŚAMU.

Substance, paper. Size, $12\frac{3}{4} \times 8\frac{1}{4}$ inches. Pages, 23. Lines, 30 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Begins on fol. 81a, for other works see No. 1471.

Complete in 156 stanzas.

Written in praise of Śiva purporting to establish the superiority of Śiva and Śaivism. By Rāmalingam, son of Nāgaya and Pancākṣari.

Beginning :

ఉ. శ్రీకరదేవదేవసరసీరుహ సంభవపూజితాంఘ్రి నే
నాకహితంబుగాను సుదినోపల నీపదపద్మయుగ్మమున్
శ్రీకరమైన కావ్యమున శీతలమీనభజింతు నెప్పుడున్
జేకొని సిద్ధరామగురుశేఖరుఁడంచును జోడలింగమా

ఉ. జంగమపాద తీర్థఘనసాగర మగ్నుఁడు లింగమూర్తి త
జ్జంగమ మంచుఁగొల్చుచును సంగయదేవుని శిష్యరత్నమై
జంగమకోరికల్ వాసఁగుసమ్మతితో బసవేశమూర్తి నా
లింగమటంచుఁగొల్చి కృతిలీలరచించెదఁ జోడలింగమా!

End :

ఉ. వాదులు భీతినొందఁబరవాది గజాంకుశమంచు నీభువిన్
వేదపురాణశాస్త్రములు విశ్వములోఁగాని యాశినవ్రలు స
మ్మోదముతోడ దృష్టమని మాఁడులు గానరు నీవు పంక్తి సం
పాదులు జ్ఞానసారమని ప్రస్తుతి చేతురు జోడలింగమా!

ఉ. శాశ్వతమైన భక్తసభ సంతసమందఁగ నేనుసిద్ధరా
మేశ్వరలింగమూర్తికిని నెన్నిక సత్కృతి విన్నవించితిన్
విశ్వములోఁ బఠించినను విన్నను వ్రాసిన వారికెల్ల దే
వేశ్వరభోగలింగముల నెప్పుడు నిచ్చిన జోడలింగమా!

(వి-వి.)—

సమగ్రము. 156 పద్యములున్నవి. వ్రాంతమంచిది. తప్పులున్నవి. శైథిల్యము, గ్రంథపాతములు లేవు.

'చోడలింగమా' అని మకుటముగల యీ శైవమతోత్కర్ష ప్రతిపాదక శివస్తుతి శతకము పంచాక్షరీ నాగయాఖ్యకుఁ బుత్త్రుఁడగు రామలింగము రచించినది. దోషభూయిష్ఠము. ఈతని జన్మస్థలము గోదావరీ మండలములోని బొండాడ. ఇందు శివపారమ్యము, శైవమతోత్కర్షము ప్రతిపాదింపఁబడినవి

*　　　*　　　*

ఇందలి గ్రంథాంతరములకు నె 1471 రు చూచునది.

No. 1611. పశ్చిమరంగ శతకము.

PAŚCIMARANGAŚATAKAMU.

Substance, palm-leaf. Size, 14⅝ × 1⅛ inches. Pages, 4. Lines, 5 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Begins on fol. 1a The other works herein are—Vēnkatācaladhāmatārāvali. 3a, Śṛngārapadyamulu 5b, Sivabunjangaprayātamu (Sanskrit) 8a. Syāmālabhujangaprayātamu (Sanskrit) 10a, Mysūricikadēvarāyalamīdi-padyamulu 13a, Cikadēvarāyōdāharaṇamu. (Sanskrit) 31b.

Incomplete.

Contains only 19 stanzas, addressed to God Ranganātha worshipped at Śrīrangapaṭṭanam, praying for the victory of Dēvarāya (Cikadēvarāya of Mysore ?) over Ikkēri (Sivappa ?). The name of the author is not known.

Beginning :

క. శ్రీరంగపట్టణ శ్రీ సైరంధ్రీ భవదపారజలదఘుతూల
స్ఫారస్ఫులింగ విపులకృపారస భరితాంతరంగ పశ్చిమరంగా!

*　　　*　　　*

క. ఈవేళ దేవరాయధరా వరునకు జయముసంగరా సమరాహం
భావభవవిభవ సుభగంభావుక బాహారథాంగ! పశ్చిమరంగా!

క. కంటివా లేదో బ్రాహ్మణ కంటకుఁ డిక్కేరిదోసకాఁడడె వచ్చె
గెంటింపు మారితేరిన బంటువుగా జగమెఱుంగఁ బశ్చిమ రంగా!

క. ఈపసిపాపలు బాపలు వాపోవఁగ విననినానివలె నుండుదురా
హా పరమేశ్వర యెంతటి పాపం బంచిత శుభాంగ పశ్చిమ రంగా!

End :

క. చేకొలఁది నర్థమర్థులఁ గోకొమ్మన లేక మోడ్చుకొంటివిలే కేల్
నీకేమి దొరకదా యుఁకఁ బైకము లెద శ్రీచెలంగఁ బశ్చిమరంగా!

(వి-వి.)—

అసమగ్రము. 19 పద్యములున్నవి. వ్రాంతే తిన్ననిది. తప్పులున్నవి. శైథిల్యము గ్రంథపాతములు గలవు.

'పశ్చిమ రంగా' యని మకుటముగల యీ కందపద్య శతకము (ఇది శతక ముగాక 19 పద్యముల రచన మేని కావచ్చును.) ఇక్కేరి (శివప్ప ?) దోసకానిచే పీడింపఁబడుచున్న దేవరాయలకు (మైసూరి చిక్కదేవరాయలు ?) విజయము పాదిం పుమని పశ్చిమ రంగనాథుని (శ్రీరంగపట్టణము) ప్రార్థనరూపముగానున్నది. గ్రంథకర్త పేరెఱుఁగరాదు.

ఇందీ గ్రంథాంతరములున్నవి :—

3a వేంకటాచలధామతారావళి, 5 శృంగారపద్యములు, 8 a శివభుజంగ ప్రయాతము (సంస్కృతము), 10a శ్యామలాభుజంగ ప్రయాతము (సంస్కృతము), 13 a మైసూరు చిక్కదేవరాయలమీఁది పద్యములు, 31b చిక్కదేవరాయ మోదాహరణము (సంస్కృతము).

No. 1612. పార్వతీవల్లభ శతకము.

PĀRVATĪVALLABHA ŚATAKAMU.

Substance, palm-leaf, Size, $13\frac{1}{8} \times 1\frac{1}{8}$ inches. Pages, 3. Lines, 4 on a page, Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, fair and free from mistakes.

Begins on fol. 9a. The other works herein are—Rāmākṣaramālika 1a, Raghurāmākṣaramālika 7 a, Vēnkatācalēśaśatakamu. 10a, Vēnkatācalapatiśatakamu 11a, Vēnkaṭanagādhyakṣaśatakamu 12b, Mādhavakṛṣnaśatakamu 13a. Cāṭuvulu 14a.

Incomplete.

Contains only 4 stanzas in praise of Śiva. The name of the author is not known.

Beginning :

శా॥ స్వర్గానర్గళమార్గ నిర్గళదఘ ధ్వంసోల్లసద్దో ద్యధునీ
సర్గస్వచ్ఛతరంగ భూషిత జటాసంరోహ దత్యుత్కృ
ద్దోర్గర్వ స్ఫురిత ప్రతాప నిగమ స్తోత్రాంగతద్యాయుభు
గ్వర్గాలంకృత పాణిపంకరుహ శర్వా పార్వతీ వల్లభా!

మ. కలలోనన్ గనుఁగొంటి నాత్మ రజతక్ష్మాభృద్వరాత్యంత ని
ర్మల దేశోల్లస దిందుకాంత నికర ప్రద్యోత సింహాసన
స్థలసంవర్తిత శైలజాన్విదు పదాబ్జాతద్వయీ గ్రాహ్య శై
వళ విభ్రాజిత పాదపద్మ నిను శర్వా పార్వతీ వల్లభా!

శా. చరణాంభోజనమద్భుజంగ ఖచరాశాపాల కాంభోజ భూ
సుర విద్యాధర సిద్ధసాధ్యనర రక్షోయక్ష పక్షీంద్ర కి
న్నరమాణిక్య కిరీట సంఘటిత మందార ప్రసూనాతి భా
స్వర శోభాధవళీకృతాంఘ్రివట శర్వా పార్వతీ వల్లభా!

End :

మ. గుణరత్నాకరమైన వాని గుణముల్ క్షుద్రుండు దానాత్మలో
బ్రణుతుల్ సేయ నెఱుంగఁడ ప్రభతటినీ భాస్వత్పవిత్రైక కం
కణ సంసక్త హిరణ్యవత్కమలినీ కాండోత్కరగ్రాస కా
రణ సంతోషము గాంగ యేమెఱుఁగు శర్వా పార్వతీ వల్లభా!

(వి-వి.)—

అసమగ్రము. 4 పద్యములు మాత్రమున్నవి. వ్రాఁత తిన్ననిది. తప్పులు లేవు. శైథిల్యము గ్రంథపాతములు గలవు.

'శర్వా! పార్వతీ వల్లభా' అని మకుటముగల యీ మత్తేభ శార్దూలవృత్త శతకము శివస్తోత్రాత్మకము. ప్రౌఢ ప్రశస్త రచనముగల యీ శతకమునకుఁ గర్త యెవరో తెలియదు.

ఇందే గ్రంథాంతరములున్నవి :—

1a రామాక్షరమాలిక, 7a రఘురామాక్షరమాలిక, 10a వేంకటాచలేశ శతకము, 11a వేంకటాచలపతి శతకము, 12b వేంకటనగాధ్యక్ష శతకము, 13a మాధవ కృష్ణశతకము, 14a చాటువులు.

No. 1613. ప్రసన్నరాఘవ శతకము.

PRASANNARĀGHAVA ŚATAKAMU.

Substance, paper. Size, $12\frac{1}{8} \times 7\frac{7}{8}$ inches. Pages, 35. Lines 17 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, good but full of mistakes.

Begins in fol. 279 a. The other works herein are—Āndhrabhāṣārṇavamu 1b, Tālalakṣaṇamu. 110 a Bhāskaraśatakamu, (with commentary), 242 a, Hamsaladīvigōpālaśatakāmu 31a, Vēmanapadyamulu 322 a.

Complete in 200 stanzas.

The story of the Rāmāyana is herein described by Vanguri Narasimhakavi, son of Appana. The work contains many grammatical and metrical errors.

Beginning :

ఉ. శ్రీహరి జానకీరమణ శ్రీరఘునాయక నీ మహత్త్వమున్
బాహుబలంబు శౌర్యమును భానుకులంబునఁ బుట్టు రీతియున్
బోహణ చేసి రామకథ పూర్వులు చెప్పిన వింటినంతనే
దాహము తీఱ సూక్ష్మముగఁ దెల్పెద నేను ప్రసన్న రాఘవా!

* * *

చ. ఇరువదినాల్గువేల కథ యున్నవి పద్యముల న్మగించెదన్
అరయఁగ నాల్గుకాండలఁగలర్థము నొక్కదినమ్ము పద్యముల్
వరుసయుఁ దప్పనీక కథవర్ణన చేసెద సూక్ష్మమార్గమున్
సరసులు సూచియుం జదివి సంతసమందఁ బ్రసన్న రాఘవా!

* * *

ఉ. సంగతిగాన్ప రామకథ సద్భుయభక్తుల బొందిలోపలన్
వంగురిముద్దు నర్సకవి వర్ణనగా శతకద్వయంబునన్
బొంగుచు విన్నవించెదను బొందెడఁబాయక లక్ష్మినాయకున్
రంగుగనుండి దగ్గఱను రంజిలు వేడ్కఁ బ్రసన్న రాఘవా!

End :

ఉ. కీడును జేసి తుమ్ముగోటి కృష్ణమపంతులు వ్రేసె మిక్కిలిన్
ఈతడు వెళ్ళిపోయె నిఁకనెవ్వరు దిక్కనటంచు నీవె కా
జోడును బాయ కెప్పటికిఁ జోద్యము లైచన వింత జేసెగా
బోడని రొమ్ముద్దసుంచుకొని పూనికవెచ్చ ప్రసన్న రాఘవా!

* * *

ఉ. ఛందములక్షణం బెఱుఁగఁ జెప్పితి నేఁ గవనంబు కొద్దిలో
నిందుల తప్పులంగనియు నిష్టము చేసుక చిత్తగింపుఁడీ
యందఱు పాదసేవకుఁడ నప్పన పుత్త్రుఁడ నారసింహుఁడన్
వందనమయ్య కాళ్లకును వారిజనాభ ప్రసన్న రాఘవా!

(వి-సూ.)—

సమగ్రము. 200 పద్యములున్నవి. వ్రాఁతమంచిది. తప్పులు హెచ్చు. చిన్న చిన్న గ్రంథపాతములున్నవి. శైథిల్యము లేదు.

'ప్రసన్న రాఘవా'యని మకుటముగల యీ యుత్పలమాలికా వృత్త శతకద్వయమున రామాయణకథ సంగ్రహముగాఁ బేర్కొనఁబడినది. గ్రంథకర్త వంగురి నరసింహకవి. అప్పన కొడుకు ఛందోవ్యాకరణదోషములుగల యీ శతకపుఁ బ్రతులు పాఠభేదములుగలవై యసందర్భముగానున్నవి.

ఇందు గ్రంథాంతరములు గలవు :—

I (b) ఆంధ్రభాషార్ణవము, 110a తాళలక్షణము, 193b భాస్కరశతకము (సవ్యాఖ్యానము), 242a సుమతిశతకము (సవ్యాఖ్యము), 310 హంసలదీవి గోపాలశతకము, 322a వేమనపద్యములు.

No. 1614. ప్రసన్నరాఘవ శతకము.

PRASANNARĀGHAVA ŚATAKAMU.

Substance, palm-leaf. Size, 14¼ × 1¼ inches. Pages, 70. Lines, 5 on a page. Character, Telugu. Condition, much injured. Appearance, old. Mode of writing, resembles kannaḍa script and contains many mistakes.

Begins on fol. 127a of the MS. described under No. 1491 ante.

Complete in 200 stanzas.

Same work as the above.

(వి-వి.)---

సమగ్రము. 200 పద్యములున్నవి. వ్రాంత కన్నడ సోడిగలది. తప్పులు హెచ్చు శైథిల్యముగలదు. గ్రంథపాతములు లేవు.

పూర్వమువోలె.

ఇది దలి గ్రంథాంతరములు నె 1491 రు కలువాయిశతకమునం జూచునది.

No. 1615. ప్రసన్నరాఘవ శతకము.

PRASANNARĀGHAVA ŚATAKAMU.

Substance, palm-leaf. Size, 10⅝ × 1⅓ inches. Pages, 69. Lines, 4 and 5 on a page. Character, Telugu. Condition, injured. Appearance, very old. Mode of writing, fair but not free from mistakes.

Complete in 187 stanzas.

Same work as the above.

(వి-వి.)—

సమగ్రము, 187 పద్యములున్నవి. వ్రాంతమంచిది. తప్పులున్నవి. శైథిల్యము, గ్రంథపాతములు గలవు.

పూర్వమువోలె.

గ్రంథాంతమందీ వ్రాంతగలదు :—

"ప్లవంగనామ సంవత్సర భాద్రపద శు ౧౧ ల వరకు తాడికొండ జగ్గయ్యకు నౌలూరి దాసు కొమాళ్ల పాపన్న చదువుకొనేందుకు రాఘవశతకం సంపూర్ణంగా వ్రాశియిచ్చిరి."

No. 1616. ప్రసన్నరాఘవశతకము.

PRASANNARĀGHAVAŚATAKAMU.

Substance, palm-leaf. Size, 16¼ × 1 inches. Pages, 55. Lines, 4 and 5 on a page. Character, Telugu. Condition, very much injured. Appearance, very old. Mode of writing, fair but full of mistakes.

Complete in 197 stanzas.

Same work as the above.

(వి-వి.)—

సమగ్రము. 197 వ పద్యములు మాత్రమున్నవి. వ్రాఁత తిన్ననిదే కాని తప్పులు హెచ్చు. శైథిల్యము, గ్రంథపాతములు గలవు.

పూర్వమువోలె.

గ్రంథాంతమున నొక విడియాకుపై 'పాహిమాం శ్రీరామాయంటే పలుకవైతివి' అని పాటగలదు.

ఈ ప్రతి "ధాతునామ సంవత్సరం చిత్రి నెల 5 లు కరణం అచ్చప్ప శుద్ధాచలాన్కు వ్రాశియిచ్చి" దిగా పుస్తకాంతమునఁగలదు.

No. 1617. ప్రసన్నరాఘవశతకము.

PRASANNARĀGHAVAŚATAKAMU.

Substance, palm-leaf. Size, 13⅜ × 1½ inches. Page, 1. Lines, 8 on a page. Character, Telugu. Condition, fair. Appearance, not old. Mode of writing, fair but full of mistakes.

Begins on fol. 1a. The other works herein are—Bhadragirīsaraghava-śatakamu 1b, Venkaṭēśaśatakamu 9a.

Incomplete.

Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. 232 వ పద్యము కొంతనుండి 238 వ సంఖ్యగల పద్యము తుదిదాఁకఁగలదు. వ్రాఁత తిన్ననిది. తప్పులు హెచ్చు. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

పూర్వమువోలె.

గ్రంథాంతమందీ వ్రాఁతగలదు :—

"ఆనందనామ సంవత్సర భాద్రపద శు ౹౫ శనివారం సరికి శాకర్లపూఁడి రాజం రాజు ప్రసన్నరాఘవశతకం ప్రతినున్న క్రమాన . . . వ్రాసెను."

ఇందు '1b భద్రగిరీశ రాఘవశతకము, 9a వేంకటేశశతకము' గలవు.

No. 1618. ప్రసన్నరాఘవశతకము.

PRASANNARĀGHAVAŚATAKAMU.

Substance, palm-leaf. Size, 13⅜ × 1½ inches. Pages, 14. Lines, 8 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, fair but full of mistakes.

Contains stanzas marked 147 to 232. The first 12 leaves are wanting.

Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. 147 నుండి 232 వరకు సంఖ్యగల పద్యములున్నవి. తొలి యాకులు 12 పోయినవి. వ్రాత తిన్ననిది. తప్పులున్నవి. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

పూర్వమువలె.

No. 1619. ప్రసన్నరాఘవశతకము.

PRASANNARĀGHAVAŚATAKAMU.

Substance, palm-leaf. Size, 12⅜ × 1¼ inches. Pages, 11. Lines, 5 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, fair but contains mistakes.

Contains only the first 32 stanzas.

Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. తొలి 32 పద్యములు మాత్రమున్నవి. వ్రాతతిన్ననిది. తప్పులున్నవి. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

పూర్వమువలె. నె 1613 రు.

గ్రంథాంతమున నొక విడియాకుమీఁద చెన్నమల్లు సీసములు రెండు వ్రాయఁబడినవి.

No. 1620. ప్రసన్నరాఘవశతకము.

PRASANNARĀGHAVAŚATAKAMU.

Substance, palm-leaf. Size, 15⅝ × 1⅜ inches. Pages, 34. Lines, 7 on a page. Character, Telugu. Condition, much injured. Appearance, very old. Mode of writing, good and almost free from mistakes.

Complete in 191 stanzas.

Same work as the above.

(వి-వి.)—

సమగ్రము. 191 పద్యములున్నవి. వ్రాతమంచిది. తప్పు లంతగా లేవు. శైథిల్యము గ్రంథపాతములు హెచ్చు.

పూర్వమువోలె.

గ్రంథాంతమందీ వ్రాతగలదు :—

"వికారినామ సంవత్సర అధిక శ్రావణ బహుళ ౯ శుక్రవారం సర్గ రామాయణం పుస్తకం సంపూర్ణంగా వ్రానేను."

No. 1621. ప్రసన్నరాఘవశతకము.

PRASANNARĀGHAVAŚATAKAMU.

Substance, palm-leaf. Size, $17\frac{1}{4} \times 1\frac{3}{8}$ inches. Pages, 35. Lines, 6 and 7 on a page. Character, Telugu. Condition, injured. Appearance, very old. Mode of writing, good but full of mistakes.

Complete in 187 stanzas.

Same work as the above.

(వి-వి.)—

సమగ్రము. 187 పద్యములు మాత్రమున్నవి. వ్రాతమంచిదేకాని తప్పులు హెచ్చు శైథిల్యము గ్రంథపాతములు గలవు.

పూర్వమువోలె. నెం 1613 రు.

తుదియాకు రెండవప్రక్క జానకీపతి శతక మారంభింపఁబడినది. అందు ౯ పద్యములు గలవు.

No. 1622. బాలగోపాలశతకము.

BĀLAGŌPĀLAŚATAKAMU.

Substance, paper. Size, $12\frac{3}{8} \times 8\frac{1}{4}$ inches. Pages. 26. Lines, 27 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, not bad and not quite free from mistakes.

Begins on fol. 1a of the MS. described under No. 1471 ante.

Complete in 110 stanzas.

Written in praise of Bālakṛṣna. It is also known as Upakarṇā. mṛtamu. The author is Sōmanāthakavi of Pusulūru. He was a devotee of God Jagannātha worshipped at Jagannāthakṣētra where he lived for some time. He was the son of Bāpamāmba and Umāpati, and belonged to Ātrēya Gōtra. He was also known as Bālakṛṣnadāsa. In this work the author has followed the Caitanya school of Philosophy.

Beginning :

సీ. శ్రీసుభద్రాకృతిఁ జెలువంది లచ్చికిఁ బ్రాణేశుఁడయ్యె నే పరమపురుషుఁ
డవనినీలాచలంబనెడి వైకుంఠంబు పాలించుచుండె నే భద్రమూర్తి
పతితపావన యశఃపాండురచంద్రికా ధవళితాజాండుఁడే దైవరాయఁ
డపవర్గదానదీక్షాంకమై భువనైక పావనంబెవ్వని పాదయుగము

గీ. అట్టి నీపాదములకు సాష్టాంగవినతి చేసి కీర్తింతుఁబురుషార్థ సిద్ధికొఱకు
బాలగోపాల ! కరుణాలవాల నీల శైలపాలావనీపాల చారులీల !.

* * * *

సీ. నిరుపమాగమసార నిగమాంతసంచార నవనీతచోర వందనము నీకు
సకలామరారాధ్యతక్ష సన్నుతఫాలాక్ష తామరసాక్ష వందనము నీకు
పతితపావననామ భద్రగుణస్తోమ దైవలలామ వందనము నీకు
సకలలోకత్రాణ సత్కృపాపారీణ దానధురీణ వందనము నీకు
అనుపమానంద భావమగ్నాంతరంగ జనితరతి నీకు నిత్యవందన మొనర్తు
బాలగోపాల కరుణాలవాలనీల శైలపాలావనీపాల చారులీల !

* * * *

సీ. పుసులూరిసద్వంశ భూషణంబగు సుమాపతికిని బాసమాంబకు సుతుండ
శ్రీమదాత్రేయసద్గోత్రజుఁడ సోమ నామాత్యుఁడను సమాహ్వయము వాఁడ
అమృతోపమోపకర్ణామృత కృతిబాల కృష్ణదాసాఖ్య నీకృపవహించి
సమ్యగష్టోత్తర శతపద్య కేసర స్యందిసద్భక్తిమరంద నళిని
యనఁగఁగృతిఁగూర్చి యిచ్చితి నవధరింపు మహిని నీకీర్తికాంతా విమానముగను
బాలగోపాల కరుణాలవాలనీల శైలపాలావనీపాల చారులీల.

సీ. భవదంఘ్రికమల సద్భక్త్యర్థి యగు బాల కృష్ణదాసుండు మీకృపవహించి
భక్తిరసస్యంది బాలగోపాలక శతకంబు రచియించె సరసభక్తి
సమ్యగష్టోత్తర శతరత్నమాలిక క్రియ దీని నెప్పుడుఁ బ్రేమదాల్చి
చదివినవారికిఁ జదివించువారికి వ్రాసినవారికి వసుధలోన

గీ నాయురారోగ్య పుత్త్రపౌత్త్రాభివృద్ధి భుక్తిముక్తులు నిడుకవిఁపూర్వకముగ
బాలగోపాల కరుణాలవాలనీల శైలపాలావనీపాల చారులీల.

(వి-వి.)—

సమగ్రము. 110 పద్యములున్నవి. వ్రాఁతయొక తరబడిగా నున్నది. తప్పు లంతగాలేవు. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

‘ బాలగోపాల కరుణాలవాల నీల, శైల పాలావనీపాల చారులీల ’ అని మకుటముగల యీ సీసపద్యశతకము బాలకృష్ణస్తుత్యాత్మకము. ప్రశస్త రచనముగల యీ శతకరాజమునకు ఉపకర్ణామృతమని నామాంతరము. పుసులూరి సోమరాజకవి దీనికిఁ గర్త. ఇగ

న్నాథ క్షేత్రమున వెలసిన జగన్నాథస్వామి కీతఁడు భక్తుఁడు. ఈతఁడు జగన్నాథ క్షేత్రమున గొంతకాలము వసించెనేమోకాని యీతని శతకము చైతన్యమతసంప్రదాయము చొప్పున బాలకృష్ణభక్తి మాధురీమయముగానున్నది. కవి ఆత్రేయగోత్రమువాఁడు. బాపమాంబ ఉమాపతి, ఈతని తలిదండ్రులు. కవికి బాలకృష్ణదాసుఁడని నామాంతరము.

ఇందలి గ్రంథాంతరములకు నెం 1471 రు చూచునది.

No. 1623. బాలగోపాల శతకము.

BĀLAGŌPĀLAŚATAKAMU.

Substance, palm-leaf. Size, $17 \times 1\frac{1}{2}$ inches. Pages, 26. Lines, 6 and 7 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, very old. Mode of writing, very good and fairly free from mistakes.

Incomplete. Contains 83 stanzas.

Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. 83 పద్యములున్నవి. వ్రాఁత కడుజక్కనిది. తప్పులంతగాలేవు. శైథిల్యము గ్రంథపాతములులేవు.

పూర్వము వోలె.

ఈ పుస్తకము 'నందివాడ సోమరాజు' దట మొదటి యాకుపై శశాంకవిజయాదులలోని పద్యములుగొన్ని వ్రాయఁబడినవి.

No. 1624. బాలగోపాల శతకము.

BĀLAGŌPĀLA ŚATAKAMU.

Substance, palm-leaf. Size, $15\frac{1}{4} \times 1\frac{3}{8}$ inches. Pages, 38. Lines, 6 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, very old. Mode of writing, fair but not free from mistakes.

Begins on fol. 1a. The other work herein is Sahadēvapaśu śāstramu 20a.

Complete.

Same work as the above.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁతతిన్ననిది. తప్పులున్నవి. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

పూర్వవర్ణితమున కిది మాతృక.

గ్రంథాంతమందిట్లు గలదు:—

శార్వరినామ సంవత్సరము ఆశ్వయుజ శుద్ధ 10 శనివారం వరకు మద్దాలి లింగరాజు చారులీల శతకము సంపూర్ణముగా ప్రతినున్న ప్రకారంగా వ్రానెను.

ఇందే గ్రంథాంతరముగలదు. 20a సహదేవ పశుశాస్త్రము.

No. 1625. బింబాధరా శతకము.

BIMBĀDHARĀŚATAKAMU.

Substance, palm-leaf. Size. $11\frac{1}{4} \times 1\frac{1}{4}$ inches. Pages, 4. Lines, 5 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, good but contains mistakes.

Begins on fol. 59a of the MS. described under No. 1482 ante. Incomplete.

Contains only six stanzas on erotics. The name of the author is not known.

Beginning :

శా. ఆయెంబోయె నిఁకేలనావలనఁ దప్పామాట సైరించవే
రాయో కానము నీమనంబుదయ మీఅంబల్కు వింతైన నీ
ప్రాయంబేటికి నిన్నుఁబాసినఁ దృణప్రాయం బయ్యో కొక్కొరో
కోయంచుం దొలికోడి కూయుదనుకం గోకుంబె బింబాధరా!

End :

శా. ఆమవ్యంపుటనంటి పొన్నగుమిలో నామూల పూఁదోఁటలో
నామాణిక్యపు రత్నమందిరములో నాతూఁగుటుయ్యాలపై
నేమే యిద్దఱ మొక్కనాఁడు కవలై యింపాఱఁగా నుండుటల్
స్వామేసాక్షిగ నెప్పుడుండలఁతు వాలాయంబు బింబాధరా !

(వి-వి.)—

అసమగ్రము. 6 పద్యములున్నవి. వ్రాఁతమంచిది తప్పులున్నవి. శిథిల్యము గ్రంథపాతములుగలవు.

'బింబాధరా' యని మకుటముగల యీ రసోత్తర శార్దూల వృత్త శతకము శృంగార రసాత్మకము. గ్రంథకర్త పేరెఱుంగరాదు.

ఇందలి గ్రంథాంతరములకు నె 1482 రు చూచునది.

No. 1626. భద్రగిరీశ రాఘవ శతకము.

BHADRAGIRĪŚARĀGHAVAŚATAKAMU.

Substance, palm-leaf. Size, $13\frac{3}{8} \times 1\frac{1}{2}$ inches. Pages, 17. Lines, 8 on a page, Character, Telugu. C, dition, air. Appearance, very old. Mode of writing, fair but ull of mistakes.

Begins on fol. 1b of the MS. described under No. 1617 ante. Complete in 102 stanzas dedicated to God Raghava of Bhadragiri; by Akkirāju kṛṣṇadāsa.

Beginning ;

ఉ. శ్రీ రమణీమణీ హృదయసీమవిహార కృపాబ్ధి భక్తమం
దార దినేశవంశభవతారణ నిన్ను భజింతు సర్వదా
వారిజనాభ మానిసురవందితపాద కపా రసంబునన్
మీఱిన వేడ్కఁ బ్రోవునను మేలుగ భద్రగిరీశ రాఘవా !

End :

చ. సరసముతోడఁ బెద్దలను సన్నుతి చేసి కృతాంజలుండనై
గురువగు రంగభట్టరునిఁ గోరిభజించియు భారతీకృపన్
కురియుచుఁ జెప్పితిన్ శతక మొక్కటి భద్రగిరీశ యంచు నీ
కరుణయొనర్చి కైకొనుము ఘనతరభద్రగిరీశ రాఘవా !

చ. వినుతుఁడు అక్కిరాజుకుల వీరనమంత్రికి అచ్చమాంబకున్
దనయుఁడఁ గృష్ణదాసుఁడను దత్త్వరస ప్రియరామ భక్తుఁడన్
ఇనకులవంశ మీకుఁ గృతియిచ్చితి గైకొనినన్నుఁ బ్రోవుమీ
అనిశము నిన్ను గొల్చెదను ఆదుకో భద్రగిరీశ రాఘవా !

(వి-పి.)—

సమగ్రము. 102 పద్యములున్నవి. వ్రాఁతిన్నది. తప్పులమయము. శోధ్యము గ్రంథపాతములు లేవు.

'భద్రగిరీశ రాఘవా' అని మకుటముగల యీ చంప కోత్పలమాలికా వృత్తశతకము అక్కిరాజు కృష్ణదాసుఁడు రచించినది.

ఇందలి గ్రంథాంతరములకు 'నె 1617 రు' చూచునది.

No. 1627. భద్రాద్రి రామ శతకము.

BHADRĀDRIRĀMA ŚATAKAMU.

Substance, palm-leaf. Size, $11\frac{1}{2} \times 1\frac{1}{2}$ inches. Pages, 8. Lines, 9 on a page. Character Telugu. Condition, slightly injured. Mode of writing, good and free from mistakes.

Complete.

Written in praise of Rāma; by Mallamantri of Pāvalūru (not Mallana the author of gaṇitam). son of Rāmanna.

Beginning :

క. శ్రీమద్రఘు వంశార్ణవ, సోమా శ్రీ రామనామ సువ్రతకామా
కోమలదేహశ్యామా, శ్రీమద్భద్రాద్రిరామ శ్రీరఘురామా !

End :

క. శ్రీ మహిత పావులూరి(గ్రా?)ము, ధాముఁడు రామన్నమంత్రి తనయుఁడఁ గవిను
త్రామఁడ మల్లనసచివుఁడ, శ్రీమద్భద్రాద్రిరామ శ్రీరఘురామా !

క. ఈ మహిలో నీశతకం, బే మనుజుఁడు వ్రాయఁజదువ నీప్సిత ఫలముం
బ్రేమనొసంగుమి దయచే, శ్రీమద్భద్రాద్రిరామ శ్రీ రఘురామా !

(వి-వి.)—

సమగ్రము వ్రాఁతమంచిది. తప్పులులేవు. శైథిల్యముగలదు. గ్రంథపాతనులు లేవు.

శ్రీరామ స్తుత్యాత్మకమయిన యీ శతకము పావులూరి మల్లమంత్రి రచించినది. ఈతఁడు పావులూరి గ్రామవాసి. రామన్న కొడుకు. గణితము రచించిన మల్లన వేఱు. ఈతఁడు వేఱు.

No. 1628. భళిరకటివేల్పు శతకము.

BHAḶIRAKARIVĒLPU ŚATAKAMU.

Substance, palm-leaf. Size, $17 \times 1\frac{1}{4}$ inches. Pages, 40. Lines, 5 on a page. Character, Telugu, Condition. slightly injured. Appearance, old. Mode of writing, good and almost free from mistakes.

Contains 82 erotic stanzas each ending with " భళిర కటివేల్పపట్టు దువ్వలువదాల్ప. " The name of the author is not found in this.

Beginning :

సీ. సిరిమించుమించు వైఖరిఁగనుపట్టు పొలుంబట్టు దుప్పటివలెవాటు మణికి
రీటుంబు నీటు సిరిమెఱుంగుబోఁడితోఁబుట్టిన గొప్ప కెంపు పతకంబు
కమ్మకస్తురి తిలకంబు డంబువిడంబనం బొనర్పఁ జతుర్భుజంబులందుఁ
జిందంబుసుడివాలు సింగాణియడిదంబుగద మొదలగు నైదు కైదువులను
బూని దేవకీ కడుపున బుడుతవడువు నఁ బొడమిపుడమి జడుపుడుపఁబచరించి
నట్టి నా సామి నీకు జోహారు సేతు భళిర కటివేల్ప పసిఁడి దువ్వలువదాల్ప.

* * * *

సీ కట్టిడివై బలిఁగట్టి వేయఁగఁగదా చెలినింతు కౌఁగిటఁ జిక్కవలసెఁ
బొంచికోలనువాలిఁ బొలియింపఁగాఁగదా మెఁత కన్సన్నలమెలఁగవలసె
వెలఁదివై శివుని విల్విఱిచివేయఁగఁగదా మదిరాక్షి బొమముల్లు కొడుగవలసె
మగువవై శితికంఠుమరులుగొల్పఁగఁగదా విరిబోండ్ల వెనువెంటఁదిరుగవలసె
నటులయిుట నీకుఁజేసేత నత్తచేత ననుభవంబయ్యెనింకనీయత్తయెదుట
నేమికానున్నదో కాని నేఁటఁగరాదు భళిరకరివేల్పపసిఁడి దువ్వలువదాల్ప.

End :

సీ. తివిరితీరిచిన యన్నువగవాక్షులవెంట నొదవుసాంబ్రాణి ధూపోష్మవలనఁ
గలయఁబర్వెడు నవ్యకస్తూరి కాఘుటి కామిళద్వీటి కాఘుర్తకలన

నెయ్యంపుఁ బలుకులనిగిడి పుక్కిళ్లను వెడలునిట్టూర్పు గోర్వెచ్చవలన
సరసమేర్పడబాహ్యసురత క్రమంబునఁ బోడముచెమ్మటనుల పొగరువెట్ట
నెట్లు చలిదీర నబ్బనీ కిరుకు గుబ్బ గుబ్బలుల గుబ్బతిలు సుబ్బెయబ్బకున్న
మిన్నయగురాధ కౌఁగిటిమిద్దెటింటు భళిరకరివేల్ప పసిఁడి దువ్వలువదాల్ప.

(వి-వి.)—

అసమగ్రము. 82 పద్యములు మాత్రమున్నవి. వ్రాఁత చక్కనిది. తప్పు లంతగా లేవు. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

'భళిరకరి వేల్పపట్టుదువ్వలువ దాల్ప' అని మకుటముగల యీ ప్రశస్త సీసపద్య శతకము శృంగార రసాత్మకము. ఇందలి పద్యములెల్లగునుగు నడకగలవి. గ్రంథకర్త పేరిందు గానరాదు.

No. 1629. భళిరకరివేల్పు శతకము.

BHAḶIRAKARIVĒLPU ŚATAKAMU.

Substance, palm-leaf. Size, 9¼ × 1¼ inches. Pages, 68. Lines, 5 on a page. Character, Telugu. Condition, not injured. Appearance, old. Mode of writing good but contains mistakes.

Contains 61 stanzas.

Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. 61 పద్యము లున్నవి. వ్రాఁత మంచిది. తప్పు లున్నవి. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

పూర్వము వోలె.

No. 1630. భళిరకరివేల్పు శతకము.

BHAḶIRAKARIVĒLPU ŚATAKAMU.

Substance, paper. Size, 8 × 6½ inches. Pages, 52. Lines, 16 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, good but contains mistakes.

Begins on fol. 109a of the MS. described under No. 1489 ante.

Contains only 68 stanzas.

Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. 68 పద్యములు మాత్రమున్నవి. వ్రాఁత మంచిది. తప్పు లున్నవి. సంస్కారములు సూచింపఁబడినవి. శైథిల్యము గలదు. గ్రంథపాతములు లేవు.

పూర్వము వోలె.

ఇందలి గ్రంథాంతరములను నెం 1489 రు కలువాయి శతకమున చూచునది.

No. 1631. భళిరకరివేల్పు శతకము.

BHALIRAKARIVĒLPU ŚATAKAMU.

Substance, palm-leaf. Size, $10\frac{1}{2} \times 1\frac{3}{8}$ inches. Pages, 33. Lines, 7 on a page. Character, Telugu. Condition, injured. Appearance, very old. Mode of writing, not good and not free from mistakes.

Contains 54 stanzas.

Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. 54 పద్యములు గలవు. వ్రాత మంచిదిగాదు. తప్పు లున్నవి. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

పూర్వము వలె.

No. 1632. భళిరకరివేల్పు శతకము.

BHALIRAKARIVĒLPU ŚATAKAMU.

Substance, palm-leaf. Size, $17\frac{1}{4} \times 1\frac{3}{8}$ inches. Pages 6. Lines, 8 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, fair and almost free from mistakes.

Contains only 22 stanzas.

Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. 22 పద్యములు మాత్రమున్నవి. వ్రాత చక్కనిది. తప్పు లంతగా లేవు. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

పూర్వము వలె.

No. 1633. భళిరకరివేల్పు శతకము.

BHALIRAKARIVĒLPU ŚATAKAMU.

Substance, paper. Size, $7\frac{3}{4} \times 6\frac{3}{8}$ inches. Pages, 60. Lines, 16 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, good but contains mistakes.

Begins on fol. 193 a of the MS. described under No. 1486.

Contains 80 Stanzas.

Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. 80 పద్యములు మాత్రమున్నవి. వ్రాత మంచిది. తప్పు లున్నవి. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

పూర్వము వలె.

ఇందలి గ్రంథాంతరములకు నె 1486 రు చూచునది.

No. 1634. భళిరకరివేల్పు శతకము.

BHAḶIRAKARIVĒLPU ŚATAKAMU.

Substance, paper. Size, 12 × 8 inches. Pages, 13. Lines, 20 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, fair but contains mistakes.

Begins on fol. 269 a. The other works herein are Nṛsimhapurāṇamu 1 a, Kṛṣṇarāya vijayamu 85 a, Rādhikā sāntvanamu 156 a, Rāghava-yādava pāṇḍavīyamu 276 b.

Contains 43 stanzas.

Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. ఇందు 43 పద్యములు మాత్రమున్నవి. వ్రాఁత తిన్ననిది. తప్పు లున్నవి. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

పూర్వము వలె.

ఇందీ గ్రంథాంతరములున్నవి. 1 a నృసింహ పురాణము, 85 a కృష్ణరాయ విజయము, 156 a రాధికాసాంత్వనము, 276 b రాఘవ యాదవ పాండవీయము.

No. 1635. భాస్కర శతకము (సవ్యాఖ్యానము).

BHASKARA ŚATAKAMU (with commentary).

Substance, paper. Size, $7\frac{7}{8} \times 6\frac{1}{4}$ inches. Pages, 131. Lines, 15 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Begins on fol. 1 b. The other works herein are—Bhāmavēṣakatha 132 b, Candravadanāśatakamu 254 b, Sampegamanna śatakamu 267a, Dāsarathi śatakamu.

Complete.

Contains 110 stanzas on morals and good conduct in Campaka and Utpalamālikā metre. The first half of each stanza contains a moral which is illustrated in the second half. There is also a word for word meaning for each stanza. The names of the author and the Commenetator are not known.

Beginning :

ఉ॥ శ్రీగల భాగ్యశాలిఁ గడుఁ జేరఁగ వత్తురు కారు దారి మూ
రాగమన ప్రయాసమున కాదట నోర్చియునైన నిల్వ ను
ద్యోగము చేసి రత్ననిలయుండగి కాదె సమస్త వాహినుల్
సాగరుఁ జేరు టెల్ల మునిసన్నుత మద్గురుమూర్తి భాస్కరా॥

టీ॥ శ్రీగల భాగ్యశాలి। సంపత్తుగలిగిన భాగ్యవంతునిఁగూర్చి । దూరాగమ నప్రయాసమునకు । దూరదేశమునుంచి రావడముయొక్క కష్టమునకు । అడటనోర్చియునైన । తర్వాత సహించియైనా । నిల్వ నుద్యోగముజేసి । ఆ భాగ్యవంతుని దగ్గరను ఉండేటందుకు యత్నముచేసి । తారుదారె పిలుపించనిది తమకు తమరే । కడుజేరగ వత్తురు । మిక్కిలిన్ని సమీపమునకు వస్తున్నారని - పూర్వార్థము - అది యేలాగంటె । రత్ననిలయుండని కాదె । మణులకు స్థాన భూతుడనికాదా । సమస్త వాహినుల్ । సకలమైన నదులున్నూ । సాగరుజేరుటెల్ల । సముద్రునిగూర్చి ప్రవేశించడమంతా । అని ఉత్తరార్థము । భాస్కరా అని ప్రతి పద్యముయొక్క । తుదను చెప్పడముయెందుకంటె. కవులు సూర్యునిగూర్చి పద్యార్థమును వినుమని ప్రార్థించుట ॥

చ॥ పరహితమైన కార్యమతి భారముతోడిదియైనఁబూనుస
త్పురుషుఁడు లోకము ల్వాగడఁ బూర్వమునందొకరాల వానయున్
గురియఁగఁ జొచ్చినం గదిసి గొబ్బున గోజన రక్షణార్థమై
గిరి నొకకేల నెత్తెనట కృష్ణుఁడు ఛత్రముభాతి భాస్కరా ॥

టీ॥ పరహితమైన కార్యము। అన్యులకు యిష్టమైనటువంటి పని । ఒకకేల నెత్తెగద। ఒకచేత మీదికి ఎత్తినాడుగదా అని ఉత్తరార్థము ॥

End :

ఉ॥ ఇంచుక నేర్పు చాలక విహీనతనొందిన నాకవిత్వమున్
మించు వహించునీకతన మిక్కిలి తోల్లనఁ దోలు బొమ్మలన్
మంచి వివేకివానిఁ దెరమాటునఁ దాఁ దెరలోననుండి యా
డించిననాడవే జనులడెందమునించవె ప్రీతి భాస్కరా ॥

టీ॥ ఇంచుక నేర్పుజాలక । కొంచెమంతైనా నిపుణత్వముచాలనిదై । విహీనతనొందిన । మిక్కిలిన్నీ అసమర్థత్వమును పొందినటువంటి । నాకవిత్వమున్ । నా పద్యముల పుస్తకం । అనగా నాచేత రచింపబడిన శతకము నీకతన । నిన్నుంచి । అనగా భాస్కరా నీ నామముతోఁగూడినందువల్లను । మిక్కిలి అధిక మానటుగాను । మించు వహించె । మెప్పువహించెను । అనగా ప్రకాశించెను । అని పూర్వార్థము । ఎట్లన । అది యేలాగంటే । తోలు బొమ్మలన్ । చర్మముతో చేసిన ప్రతిమలను । తెరమాటున । తెరచాటునందు । తాదెరలోననుండి । తాను తెరలోగా కూర్చుండి । ఆడించిన యాడవే । ఆడిస్తే ఆడలేదా । జనులడెందమును । నరులయొక్క మనస్సును । అనగా మనస్సునందు । ప్రీతి । సంతోషమును । నించవె । నిండింపదా । అని ఉత్తరార్థము ॥
(వి-వి.)—

సమగ్రము. 110 పద్యములున్నవి. ప్రతి పద్యమునకును, క్రింద టీక వ్రాయఁబడినది. వ్రాఁత పత్రమున కొక వైపు మాత్రమేకలదు. వ్రాఁత చక్కనిది. తప్పులున్నవి. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

‘భాస్కరా’ అని మకుటముగల యీ చంపకోత్పల మాలికావృత్త శతకము నీతి బోధకమయినది. ఇందు ప్రతి పద్యము పూర్వార్థము నీతియు, ఉత్తరార్థము దానికి దృష్టాంతరమునుగా రచితమయ్యెను. గ్రంథకర్త పేరుగాని వ్యాఖ్యాత పేరుగాని తెలియఁగరాదు. ‘భాస్కరా’ యను మకుటము సూర్యదేవు నుద్దేశించి కూర్పఁబడినదిగాఁ దగును. తొలి పద్యమున ‘మునిసన్నుత మద్గురుమూర్తి భాస్కరా’ అని కలదు.

ఇందీ గ్రంథాంతరములుగలవు:—

132 b భామవేష కథ, 254a చంద్రవదనా శతకము, 267b సంపెఁగ మన్న శతకము, 279a దాశరథి శతకము.

No. 1636. భాస్కరశతకము (సవ్యాఖ్యానము.)

BHĀSKARAŚATAKAMU (with commentary).

Substance, paper. Size, 13⅛ × 7⅛ inches. Pages, 95. Lines, 19 on a page. Character, Telugu. Condition, fair. Appearance, not old. Mode of writing, good but full of mistakes.

Begins on fol. 193b. The other works herein are—Āndhrabhāṣāruavamu 1b, Tālalakṣaṇamu 110a, Sumatiśatakamu 242a, Prasanna Rāghavaśatakamu 279a, Hamsaladīvi gōpāla śatakamu 310a, Vēmanapadyamulu 322a.

Complete in 110 stanzas.

Same work as the above.

(వి-వి.)—

సమగ్రము. 110 పద్యములున్నవి. ప్రతి పద్యము క్రింద వ్యాఖ్యానము వ్రాఁతగలదు. ఇది చిత్తుప్రతి. సంస్కారములు బంతులనడుమఁ జేర్పఁబడినవి. వ్రాఁత చక్కనిది. తప్పులు హెచ్చు.

పూర్వవర్ణితమే, నె 1635 రు కిది మాతృక.

No. 1637. భాస్కరశతకము (సవ్యాఖ్యానము.)

BHĀSKARAŚATAKAMU (with meanings).

Substance, paper. Size, 12¼ × 8⅛ inches. Pages, 72. Lines, 23 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, very old. Mode of writing, fair but not free from mistakes.

Begins on fol. 249a. The other works herein are—Svaracintmāaṇi 1a, Pāvulūriganitamu 78 a, Kāmakalānidhi 102a, Kalāpūrṇōdayamu 130b, Vēmanapadyamulu 287a.

Complete in 110 stanzas.

Same work as the above.

(వి-వి.)—

సమగ్రము. 110 పద్యములున్నవి. ప్రతి పద్యముక్రిందను వ్యాఖ్యకలదు. వ్రాంత చక్కనిది. తప్పులున్నవి. శైథిల్యము గ్రంథపాతములులేవు.

పూర్వము వోలె.

1a స్వర చింతామణి (తెల్గు టీకతో), 78a పావులూరి గణితము, 102a కాము కళానిధి, 130b కళాపూర్ణోదయము, 287a వేమనపద్యములు.

No. 1638. భాస్కరశతకము (సవ్యాఖ్యానము.)

BHĀSKARAŚATAKAMU (with commentary).

Substance, paper. Size, 12⅜ × 8 inches. Pages, 73. Lines, 21 on a page. Character Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing fair but full of mistakes.

Begins on fol. 31a. The other works herein are—Candrāngada caritra 1a, Uṣāpariṇayamu 121a, Vēdāntavārtikamu 240a, Pāncikaraṇamu 279b, Prabhudēvaravākyamu 290a, Misrārpaṇamu 295a, Vēdāntavārtikaviṣayasūci 301a, Pancikaraṇaviṣayasūci 306a, Prabhudēvaravākyaviṣayasūci 306b, Misrrāpaṇaviṣayasūci 306b.

Complete.

'Same work as the above.

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత తిన్ననిది. తప్పులు హెచ్చు. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

పూర్వము వోలె.

ఇందీ గ్రంథాంతరములు గలవు.

1a చంద్రాంగద చరిత్ర, 121a ఉషాపరిణయము, 240a వేదాంత వార్తికము, 279b పంచీకరణము, 290a ప్రభుదేవరవాక్యము, 295a మిశ్రార్పణము. 301a వేదాంతవార్తిక విషయసూచి, 306a పంచీకరణ విషయసూచి, 306a ప్రభుదేవరవాక్య విషయసూచి, 306b మిశ్రార్పణ విషయసూచి.

No. 1639. భాస్కరశతకము.

BHĀSKARAŚATAKAMU.

Substance, paper. Size, 12 × 7⅜ inches. Pages, 32. Lines, 11 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, good but not free from mistekes.

Begins on fol. 216b of the MS. described under No. 1473 ante.

Incomplete.

Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. ఆదినుండి 86 పద్యములున్నవి. కాని ఇందునుగూడ 74 నుండి 78 వఱకు పద్యములు లేవు. వ్రాతపత్రమునకొక ప్రక్కనే కలదు. వ్రాంత దక్కనిది. తప్పులున్నవి. శైథిల్యము, గ్రంథపాతములు గలవు.

పూర్వము వలె.

ఇందలి గ్రంథాంతరములను నెం 1473 రు చూచునది.

No. 1640. భాస్కరశతకము.

BHĀSKARAŚATAKAMU.

Substance, palm-leaf. Size, 16⅞ × 1½ inches. Pages, 17. Lines, 7 on a page. Character, Telugu. Condition, injured. Appearance, very old. Mode of writing, fair but not free from mistakes.

Incomplete. Contains 88 stanzas.

Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. 88 పద్యములున్నవి. వ్రాతమంచిది. తప్పులున్నవి. శైథిల్యము గ్రంథపాతములు కొలదిగాఁగలవు.

పూర్వము వలె.

గ్రంథాంతమున " భాగ్యచారిత్ర బడ హైదర పాశ్చాత్య పుత్ర । సరసగుణ సాంద్ర అవరంగ తగతు శాంస సహనులతాను పాచ్చ ।" అని ముగియు సీసపద్య మొకటి కలదు.

No. 1641. భాస్కరశతకము.

BHĀSKARAŚATAKAMU.

Substance, palm-leaf. Size, 9¼ × 1¼ inches. Pages, 37. Lines, 3 and 4 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, very old. Mode of writing, good but not free from mistakes.

Begins on fol. 1a. The other work herein is Ādityanārāyanatārāvaḷi 20a.

Incomplete.

Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. 30 పద్యములు గలవు. వ్రాత మంచిది. తప్పులు గలవు. శైథిల్యము గలదు. గ్రంథపాతములు లేవు.

పూర్వము వోలె—

ఇందు గ్రంథాంతరము గలదు :—

20a ఆదిత్యనారాయణతారావళి.

No. 1642. భాస్కర శతకము.

BHĀSKRAŚATAKAMU.

Substance, palm-leaf. Size, $14\frac{1}{2} \times 1\frac{1}{2}$ inches. Pages, 18. Lines, 9 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, good but full of mistakes.

Begins on fol. 1a. The other work herein is Rangulapadyamulu 10 a.

Complete in 102 stanzas.

Same work as the above

(వి-వి.)—

సమగ్రమని వ్రాత కలదు. 102 పద్యములున్నవి. వ్రాత తిన్ననిదే కాని తప్పులు హెచ్చు. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

పూర్వమువోలె.

ఇందు గ్రంథాంతరము గలదు :—

10a రంగుల పద్యములు.

గ్రంథాంతమందిట్లు గలదు :—

శ్రీ మురుమళ్ల వీరేశస్వామీ నీవే కలవు సుమీ........ప్రమాదీచనామ సంవత్సరం ఆశ్వీజ బహుళ ౧ గురువారం రెండు ఝాముఅప్పటికి శ్రీ కోలంక కేశవస్వామి, సోమేశ్వరస్వామి అనుగ్రహంవల్లను శృంగారకవి వెంకన్న వ్రాసుకు నెను.

No. 1643. భాస్కర శతకము.

BHĀSKARAŚATAKAMU.

Substance, palm-leaf. Size, $17\frac{1}{4} \times 1\frac{3}{8}$ inches. Pages, 18. Lines, 7 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Incomplete. 10 stanzas in the beginning are wanting.

Same work as the above.

(వి-వి).—

అసమగ్రము. 102 పద్యములున్నవి. తొలియాకు పోయినది. 10 పద్యము లారంభమున లేవు. వ్రాఁత తిన్ననిది. తప్పులున్నవి. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

పూర్వమువోలె.

No. 1644. భాస్కర శతకము.

BHĀSKARAŚATAKAMU.

Substance, paper. Size, $6\frac{7}{8} \times 4\frac{1}{2}$ inches. Pages, 36. Lines, 20 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Incomplete.

Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. 99 పద్యములు పూర్తిగాఁ గలవు. వ్రాఁత మంచిది. తప్పులున్నవి. శైథిల్యము గ్రంథపాతములు గలవు.

పూర్వమువోలె.

No. 1645. భాస్కర శతకము.

BHĀSKARAŚATAKAMU.

Substance, palm-leaf. Size, $14\frac{3}{4} \times 1\frac{1}{4}$ inches. Pages, 10. Lines, 4 on a page, Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Incomplete. Contains 23 stanzas.

Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. 23 పద్యములు గలవు వ్రాఁత తిన్ననిది. తప్పులున్నవి. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

పూర్వమువోలె.

'బారు రామన్న పుస్తకం' అని వ్రాఁత కలదు.

No. 1646. భాస్కర శతకము.

BHĀSKARAŚATAKAMU.

Substance, palm-leaf. Size, $15\frac{5}{8} \times 1\frac{1}{4}$ inches. Pages, 26. Lines, 6 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, good but full of mistakes.

Complete in 106 stanzas.

Same work as the above.

(వి-వి.)—

సమగ్రము. 106 పద్యములు గలవు. వ్రాఁత మంచిది. తప్పులు హెచ్చు. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

పూర్వమువలె.

ఇందు వ్యాఖ్యానము లేదు.

గ్రంథాంతరమందీ వ్రాఁత గలదు :—

'ఇది శ్రీ సూర్యనారాయణ వరప్రసాద లబ్ధకవితామహత్త్వంబున మారవికవిత్వంబును భాస్కరశతకము అష్టోత్తరవృత్తములు సంపూర్ణము. శ్రీ సూర్యనారాయణార్పణమస్తు.

శుక్లనామ సం॥ మార్గశిర బహుళ 30 సరికి మాదేటి కొండు రెడ్డి సంపూర్ణంగా చదివెను.'

No. 1647. భైరవ శతకము.

BHAIRAVAŚATAKAMU.

Substance, paper. Size, $12\frac{3}{8} \times 8\frac{1}{4}$ inches. Pages, 19. Lines, 28 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Begins on fol. 93a of the MS. described under No. 1471 ante.

A work in 130 stanzas on morals. Written by Vākalapuri Śankara.

Beginning :

ఉ. శ్రీ రజతాద్రి నాయకుని శ్రీపతి నంబుజ సంభవున్ సునా
సీరు సమస్తదేవతలఁ జెన్నుగ నాత్మను మున్ను వేఁడి వి
స్ఫారముగాఁగ నీభువిని సాధుజనుల్ విని సంతసింప నే
నేరిచి యేర్చి పద్యములు నీకు సమర్పణ సేతు భైరవా !

చ. హరిహరులిద్దఱుం గలసినప్పుడు నీవు జనించినావనన్
దలఁచుగ వింటిఁ గావున ముదంబున వేఁడితి నిట్టి మర్మమే
మెఱుఁగనివారు భైరవు నదేటికి వేఁడెదవంచు సంశయిం
తురు బుధులైనవారెఱిఁగి దూషణ సేయఁగలేరు భైరవా !

చ. చెఱకు రసంబుకన్న నవకుజీడెలకన్నను దేనెకన్న భా
సురసుధకన్నఁ దియ్యనగు చూతఫలంబులకన్నఁ బాండు శ
ర్కరరుచికన్న భ్రాంతి మధురంబయితోఁచు వివేకియౌ మహా
సరసునితోడి ముచ్చటలు సారెకు సల్పుచునున్న భైరవా!

End:

చ. తిలకము ప్రేమచే నుదుట దిద్దనెడన్ ముఖమండలంబు గ
న్నులఁ గనుపింప నద్దము ఘనుండు సృజించినమాడ్కిఁ దన్నుఁ దాఁ
దెలియుట కీశ్వరుండు జగతీబుధులన్ సృజియించి వారిలోఁ
బలవనీయించియున్ సకల భావములన్ దలపోయు భైరవా!

చ. కలుజుకులంబులోనఁ గనకంబున విగ్రహముల్ సృజించు వా
కలపురి శంకరుండు సుముఖంబున సల్పిన చంపకంబు లు
త్పలములు నూటయుప్పది ముదంబున నీశతకంబువిన్న మ
ర్త్యులకును దృష్టమై సకల యుక్తులు దోఁచకయున్నె భైరవా!

(వి-వి.)—

సమగ్రము 130 పద్యములున్నవి. వ్రాఁత తిన్ననిది. తప్పులున్నవి. పాఠ భేదములు బంతుల నడుమఁ జేర్పఁబడినవి. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

'భైరవా' యని మకుటముగల యీ చంపకోత్పలమాలికావృత్తముల శతకము లోకనీతి స్తుత్యాత్మకము. కలుజు కులమువాఁడగు వాకలపురి శంకరుఁడు దీనికిఁ గర్త. ఈతఁడు 'కనకంబున విగ్రహముల్ సృజించువాఁ'డనని చెప్పుకొన్నాఁడు. స్వర్ణకారుఁడు కాఁబోలును.

ఇందలి గ్రంథాంతరములకు నెం 1471 రు అన్యవాదకోలాహలము చూచునది.

No. 1648. భ్రమరామనోహర శతకము.

BHRAMARĀMANŌHARAŚATAKAMU.

Substance, palm-leaf. Size, $16\frac{5}{8} \times 1\frac{1}{8}$ inches. Pages, 31. Lines, 5 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, fair and almost free from mistakes.

Complete in 102 stanzas.

Written in praise of God Śiva, by Sriśailapati disciple of Sriśailapati of Ivaṭūru

Beginning.

ఉ. శ్రీ శివనామ భోగికుల శేఖరధామ మదుగ్ర కల్మష
క్లేశవిరామ పద్మభవ కేశవపాకవిభేదనాది నా
కేశశుకాత్రి ముఖ్య ఋషికీర్తిత పూజిత పాదనీరజ
శ్రీ శిఖరాగ్రధామ శివ శ్రీభ్రమరారమణీ మనోహరా !

ఉ. మంచిదినంబునందునను మజ్జనకుండ్ జనయిత్రిఁ జాలఁ బ్రా
ర్థించి నమస్కరించి శివదేవున కంకితమిచ్చి పుణ్యచుల్
గాచఁగఁగోరి పద్యశతకం బొకమాలిక గూర్చి నిన్నుఁ బూ
జించెదవాక్ప్రసూనముల శ్రీ భ్రమరా రమణీ మనోహరా.

ఉ. తాలిమిఁ బెద్దలం గొలిచి ధన్యత నేటురి వంశవర్య శ్రీ
శైలపతిన్ స్వనామగురు సత్తము మామకదోషతూలవా
తూలుని సంస్మరించి పదతోయజముల్ మదిలోన నిల్పి సం
శీలతఁ బూజచేసెదను శ్రీభ్రమరారమణీమనోహరా !

End :

చ. సతతమనేక పారిషద సంఘము పాకవిభేదనాది ది
క్పతులును గూడి మీచరణ పద్మము లెప్పుడుఁ బారిజాతపు
ష్పతతులఁ బూజసేయఁగను బర్వెడు సందడి మర్త్యలోకయా
శ్రితు నను సత్కృపం గనుము శ్రీభ్రమరా రమణీమనోహరా.

(వి-వి.)—

సమగ్రము. 102 పద్యములున్నవి. వ్రాఁత తిన్ననిది. తప్పులంత గాలేవు. శైథిల్యము గ్రంథ పాతములు లేవు.

[1] 'శ్రీ భ్రమరా రమణీమనోహరా' అను మకుటముతో ముగియు నీ చంపకోత్పలమాలికావృత్త శతకము శివస్తుత్యాత్మకము. ఇవటూరి శ్రీశైలపతి శిష్యుఁడగు శ్రీశైలపతి దీని రచించెను.

No. 1649. మన్నారుకృష్ణ శతకము.

MANNĀRUKṚṢṆAŚATAKAMU.

Substance, paper. Size, $7\frac{7}{8} \times 5\frac{7}{8}$ inches. Pages, 41. Lines, 16 on a page Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Begins on fol. 65 a. The other works herein are Garuḍācala vilāsamu 1 a. Rāmacandraśatakamu 49 a. Saṅkīrnagēyamulu 87 a. Gōvyāghra caritra 114 b. Nṛsimhadaṇḍakamu 123 a.

Complete in 111 stanzas.

In 11 parts of 10 stanzas each the author has written about prayer to god, nature of service, devotion to parents, morals, etc. Paiḍipāṭi Vēnkaṭanṛsimhakavi is the author. He was the son of Lakṣhmīpati, and belonged to Śaṭhamarṣaṇagōtra.

Beginning :

సీ. శ్రీ రుక్మిణీరమణీ క్రీడాకళా సత్య - సత్యభామా మనోజలజమిత్ర
మిత్రవిందాధరామృతపానచా తుర్య - తుర్యకాళిందీమృదు ప్రసంగ
సంగమనిపుణలక్షణలక్షణాధీన - ధీనయనాగ్నజితీ ప్రసాద
సాదర సల్లాప జాంబవతీలోల - లోలదృగ్భద్రాముదాలవాల
వాలఖిల్యాదిముని సంస్తవ ప్రభావ - భావమున నెంతు నిను విష్టప్రచారుఁ
జారుతరమందహాస పోలూరివాస - వారితామితతృష్ణ మన్నారుకృష్ణ॥

సీ. పద్మాసనీమనః పంకజసారంగ - రంగదంభోధిపర్యంకమోద
మోదకభుక్తాత సాదర సాంగత్య - గత్యంతరాభావఖచరరక్ష
రక్షశ్చమూ మహారణ్య పావకకీల - కీలాలభృత్తుల్య నీలవర్ణ
వర్ణమాలాజపోదీర్ణమంత్రాధార - ధారణాయోగమేధావివరద
వరదయామతికు జనధూర్వహము నడువ-నడువవేమందకని వేడుపుడమి నెంతుఁ
జారుతరమందహాసపోలూరి వాస - వారితామితతృష్ణ మన్నారుకృష్ణ॥

End :

సీ. దాతృత్వమునకు శాంతము సంక్రమించిన - మించిన పైడివాసించినట్లు
చదివించు గురువు ప్రాశనమియ్యఁగలిగినఁ - గలిగిన నెయిపాలఁగలసినట్లు
పతిభక్తి సౌందర్యవతికిఁజేకూరినఁ - గూరినమణిసానఁ దీఱినట్లు
సుగుణంబు వ్యవహారశూరుని-బొందినఁ - బొందిన పవిజోడుఁబూనినట్లు
నీదుభజనంబునకు మనోనియతియమర - నమరతతులకు సంతానమబ్బినట్లు
చారుతరమందహాస పోలూరివాస - వారితామితతృష్ణ మన్నారు కృష్ణ॥

సీ. జ్ఞానసంప్రాప్తికాచార్యోపదేశంబు - దేశంబులెన్నెని దిరిగికొనిన
జీవన ప్రాప్తికిక్షితిపసన్మానంబు - మానంబు వదలించుమమతఁగొనినఁ
దనుసుఖ ప్రాప్తికాత్మ స్త్రీవిలోలంబు - లోలంబుగలిగించు జాలిగొనిన
సుగతిసంప్రాప్తికిసుతుఁడిచ్చుభువనంబు - భువనంబుద్రిప్పులాఘవముగొనిన
భుక్తిముక్తులఁగనభవద్భక్తిఁగాక - గాక దుస్సంగతిని గొన్నఁగలదె తెలియఁ
జారుతరమందహాస పోలూరివాస - వారితామిత తృష్ణమన్నారు కృష్ణ॥

Colophon :

సీ. సురుచిరాపస్తంభసూత్ర విప్రాజ్ఞుఁడై - ప్రాజ్ఞుఁడై శ్రీపైడి పాటికులజుఁ
డైశఠమర్షణయతి గోత్రధర్ముఁడై - ధర్ముఁడై సూనృతతపము పెంపు

గనిన లక్ష్మీకతికవిఘనాఘనూనరు - ఘనునకునుతుఁడ వేంకటనృసింహ
నామధేయుఁడభవన్నర్తనాచరితంబు - చరితంబుగా సీసశతకకృతిని
జెప్పియర్పించితి సుధీవిశేషదాని - దానివినినన్నుఁ గైకొను దైవరాయ
చారుతరమందహాసపోలూరివాస - వారితామిత తృష్ణ మన్నారుకృష్ణ

(వి-వి.)—

సమగ్రము. 111 పద్యములున్నవి. వ్రాంతమంచిది. తప్పులున్నవి. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

'చారుతర మందహాస పోలూరివాస వారి తామిత తృష్ణ మన్నారుకృష్ణ' అని మకుటముతో ముగియు సీస పద్యములుగల యీ శతకము పోలూరు గ్రామమున వెలసిన మన్నారు కృష్ణదేవుని స్తుతిరూపమునసున్నది. ఇందలి పద్యములు పదొకొండు దశకములుగా, స్తుతి, దాసవృత్తి, పితృమాతృ ప్రశంసా, బాల్యచోరత్వ, జారత్వ, గోపాలన, దుష్టనిగ్రహ, శిష్టప్రతిపాల, నావతార, నీతి, విషయములతో విభక్తమైయున్నవి. ఇందలి పద్యములు ప్రాయికముగాము క్తపదగ్రస్తయమకాలంకార కలితములయి యున్నవి. గ్రంథకర్త పైఁడిపాటి వేంకటనృసింహకవి. ఇతఁడు శఠమర్షణగోత్రుడు. లక్ష్మీపతికిఁ గుమారుడు. రామచంద్ర శతకముగూడ నీతనికృతియే.

ఇందీ గ్రంథాంతరములున్నవి :—

1a గరుడాచలవిలాసము, 49a రామచంద్ర శతకము, 87a సంకీర్తనగేయములు, 114b గోవ్యాఘ్రచరిత్ర, 124a నృసింహదండకము.

No. 1650. మల్లెల రంగనాథ శతకము.

MALLELARAṄGANĀTHAŚATAKAMU.

Substance, palm-leaf. Size, $13\frac{3}{8} \times 1\frac{3}{8}$ inches. Pages. 4. Lines, 7 on a page, Character, Telugu Condition, slightly injured. Appearance, old. Mode of writing, fair, but not free from mistakes.

Begins on fol. 49a. The other works herein are—**Kṛṣṇamācārya** vacanamulu 1a Mēlnāṭivēnkatesasatakamu 50 b.

Contains only 8 stanzas.

Written in praise of God **Raṅganātha** worshipped at Mallela according to Visiṣṭādvaita system. Mallela is a village in the Nizam's state.

Beginning :

సీ. తానును దనవారు తనద్రవ్యమెల్లను - నాచార్య సొమ్మని యనఁగవలయు
నాచార్యు చెప్పిన యాజ్ఞఁ ద్రోవకమహా - పారతంత్ర్యంబునఁ బఱలవలయు

శ్రీ వైష్ణవులఁ జాల సేవచేయుచు మహా - వాంఛన తోడవర్తించవలయు
నాచార్యుఁడే తనయాది పూరుషుఁడైన - నారాయణుండని నమ్మవలయు
శిష్యుఁడెప్పుడు నీరీతిఁ జెలఁగెనేని - కలదు మోక్షంబునీయొక్క కరుణచేత
నిగమగోచర గోవింద నీలవర్ణ - రాజితైశ్వర్యమల్లెల రంగనాథ !

End:

సీ. గీ. ఏలచెడిపోదు లోకంబు తెలుకలేక-మాయగడచెడినేర్పును మదినినుంచి
పారతంత్ర్యాన మిము గొల్చి బ్రదుకవలయు-రాజితైశ్వర్య మల్లెల రంగనాథ !

(వి-వి.)—

అసమగ్రము. 8 పద్యములు మాత్రమున్నవి. వ్రాఁతతిన్ననిది. తప్పులున్నవి. శోధ్యము కలదు. గ్రంథపాతములు లేవు.

"రాజితైశ్వర్య మల్లెల రంగనాథ" అని మకుటముగల యీ సీసపద్య శతకము విశిష్టాద్వైతమత సంప్రదాయము చొప్పున రంగనాథస్వామి స్తుతిరూపముగానున్నది. మల్లెల నిజాం రాష్ట్రమునగల గ్రామము. రంగనాథస్వామి యక్కడ వెలసిన వేల్పుగావలయును.

ఇందీ గ్రంథాంతరములున్నవి. 1a కృష్ణమాచార్య వచనములు, 50b మేల్నాటి వెంకటేశ శతకము.

No. 1651. మహాప్రభు శతకము.

MAHĀPRABHUŚATAKAMU.

Substance, palm-leaf. Size, 13 × 1⅛ inches. Pages 6. Lines, 6, on a page. Character, Telugu. Condition, good. Appearance, old. Mode of writing, not good and not free from mistakes.

Begins on fol. 19a of the MS. described under No. 1488 ante.

Contains only 12 stanzas.

Written in praise of Śiva. The name of the author is not known.

Beginning.

ఉ. శ్రీకరమై సమస్తశుభచిహ్నలతోడ విజృంభమాణమై
మాకరసారసంబుల సమానసరాగ సరూపయుక్తమై
యాకరణింబ్రకాశితమదిచ్ఛ హెచ్చింగిన కన్నతండ్రి......
ఓకరుణాసముద్ర నయనోద్భవమొందెదనయ్య పూర్ణభా
గ్యాకరమైన యట్టి భవదంఘ్రులు చూపఁగదే మహాప్రభూ !

చ. కుగడపుఁదీగయో మృదుల పల్లవముల్ వికసించు రక్తిమో
జగములఁ గెంపు గ్రమ్మెడి ద్విసంధ్యలగన్పడు భాను తేజమో
జిగికలకొల్లఁ దామరవసించుగ సిందురవన్నె దిక్కులన్
బొగిలెడు మార్దవంబునను బొల్పగుమంకెన పూలకాంతియో
యగణితమైన చర్యభవదంఘ్రులుఁ జూపఁగదే మహాప్రభూ !

End :

ఉ. పాపములన్ విదల్చి తనుభక్తిని జేసి తరింపఁజేయసం
తాపములార్చి యెప్పటికి ధైర్యము దెల్ప మదీయవంశసం
స్థాపనసేయ నావరకథల్ వనగూర్చు కవిత్వమార్గమం
దేపురుషార్థబుద్ధుల విధింప ననుజ్ఞత కొలకియ్యమా
కాపరమాత్ములైన భవదంఘ్రులు చూపగదే మహాప్రభూ !

(వి-వి).—

అసమగ్రము 12 పద్యములు మాత్రమున్నవి. వ్రాతమంచిదిగాదు. తప్పులుగలవు శైథిల్యము గ్రంథపాతములు లేవు.

'భవదంఘ్రులు చూపఁగదే మహాప్రభూ' అని మకుటముగల యీ చంపకోత్పలమాలికా వృత్త శతకము శివస్తుత్యాత్మకము. ఈ నీరసరచనమునకుఁ గర్తపేరెఱుఁగరాదు.

' ఇందలి గ్రంథాంతరములకు నెం 1488 రు చూచునది.

No. 1652, మహిషాసుర మర్దనీ శతకము.

MAHIṢĀSURAMARDANĪ ŚATAKAMU.

Substance, palm-leaf. Size, 17½ × 1½ inches. Pages. 26. Lines, 6 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, fair and free from mistakes.

Complete in 103 stanzas.

Written in praise of Goddess Mahiṣāsuramardanī worshipped at Ellore in Godavari district, by Mallamapalli Buccaya Sastri.

Beginning :

సీ. శ్రీగౌరి శాంకరి చింతితార్థప్రద - కళ్యాణి పార్వతి కంబుకంఠి
అంబుజలోచన యార్యకాత్యాయని - యీశ్వరి జగదంబ హేమవర్ణ
పరమవిద్యారూప పర్వతనందని - త్రిపురసుందరి కామ రిపుసహాయ
సర్వమంగళ శివ శర్వాణిగజముఖ - షణ్ముఖజనయిత్రి శక్తిహస్త
అంబ గీర్వాణసంసేవితాంఘ్రిపద్మ - దుర్గ హేలాపురాంతరస్తుత్యసద్మ
వరజలాపహారీశ్వర వశ్యదార - మహిషదానవదుర్వార మదవిదార !

సీ. ఏకార్ణవంబైనయెడ మధుకైటభ - ద్వయముచే బ్రహ్మ రెంతయునునొచ్చి
నిద్రాస్వరూపనౌ నిన్నుఁ బ్రార్థించినఁ - దద్దైత్యులను దైత్యదమను చేత
శిక్షింపఁగాఁ జేసి సృష్టిక్రియాహేతు - మేదినిగా వాండ్ర మెదడునీట
వైచి విధాతకు వరమొసంగిన నిన్ను - వర్ణింప నెవ్వరి వశము దేవి
యంబ గీర్వాణసంసేవితాంఘ్రిపద్మ - దుర్గ హేలాపురాంతరసుత్యసద్మ
వరజలాపహారీశ్వర వశ్యదార - మహిషదానవదుర్వార మదవిదార !

* * *

సీ. వీరవల్లియనంగ వెలయుసూరవసించి - యంబికాలిఖిత బీజాక్షరుండయి
మృదుకవిత్వముఁ జేసి మెప్పించెనమ్మమా - పూరుషు మీతాత భోగలింగ
మెల్ల వేళలయందు మల్లమపల్లి బు - చ్చికవీంద్రయటు మీకుక్షేమముగను
వచియింపుమని రచింపనొనర్చెఁ దానైనా - చేతనీ పైమేలి సీసశతక
మంబ గీర్వాణసంసేవితాంఘ్రిపద్మ॥ 97

* * *

సీ. అప్పుదీర్పింపు గృహంబులు గట్టింపు - పెండిలిసేయింపు పిన్నవాండ్ర
కిఁకముందు జీవనంబేంతయుగారవం - బగునట్లు జరపు మిమ్మాశ్రయించు
వారికి వెలితియగ్ వార్త సోకఁగరాదు - మీకంటె నా శ్రితలోకరక్ష
ణైకతత్పరులు నేలోకమందున నున్న - వారె కవీంద్రమందారవల్లి
యంబగీర్వాణసంసేవితాంఘ్రిపద్మ - దుర్గ హేలాపురాంతరసుత్యసద్మ
వరజలాపహారీశ్వర వశ్యదార - మహిషదానవదుర్వార మదవిదార ! 103

గ్రంథాంతమందిట్లుగలదు.—

"శ్రీ మద్బసవేశ్వరాద్య సంఖ్యాతనూతన పురాతన మహాప్రమథ గణేభ్యోనమః ఖరనామ సంవత్సర ఆషాఢ శు ౯ ఆదివారం."

(వి-వి.)—

సమగ్రము. 103 పద్యములున్నవి. వ్రాఁతచక్కనిది. తప్పులులేవు. శైథిల్యములేదు. గ్రంథపాతములులేవు.

గోదావరి మండలమందలి యేలూర వెలసిన జలాపహారీశ్వరస్వామి దేవియగు మహిషాసురమర్దని స్తుతిగా నీ సీసపద్య శతకమును మల్లమపల్లి బుచ్చయశాస్త్రి యను కవి రచియించెను. కవినిగూర్చి విశేషము లుదాహృతపద్యములఁ జూచునది.

No. 1653. మాతృ శతకము.

MĀTṚŚATAKAMU.

Substance, paper. Size, $12\frac{3}{8} \times 8\frac{1}{4}$ inches. Pages, 22. Lines, 22 on a page. **Character**, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, not good and not free from mistakes.

Begins on fol. 142a of the MS. described under No. 1471 ante, Complete in 109 stanzas.

Describes motherly affection and filial duty. The author does not give out his name but it is made out from the extracts given below that he was the son of King Gōpa and Lingamma. He was a disciple of one Rangappa, son of Mariganṭi Jaggayya.

Beginning :

ఉ. శ్రీకరవాంఛితార్థఘన సిద్ధికిఁగావ్యపటుత్వవృద్ధికిన్
ప్రాకటభక్తిఁ దచ్చరణపద్మము లుల్లమునందుఁ జేర్చుచున్
జేకొని సన్నుతింతు హరిచింతనకుం బ్రతినేసి భావముల్
దాకొనియుండునట్లుగమదంబను దల్లినిబోలరెవ్వరున్.

చ. వినుతికినెక్కు నీలగిరివెంకట మంగళ భద్రసింహ శో
భనగిరులందు సిద్ధులును ఛాయకభక్తి వసించునట్లుగా
ననయము వేడ్కఁ గోటగిరియందులనిల్చి మదన్వయంబు పెం
పెసయఁగఁ బ్రోచు దాశరథి నెన్నఁ దఁదల్లిని బోల రెవ్వరున్.

చ. పరమతనాగ పంచముఖ భక్త సురద్రుమునర్థవిస్ఫుర
త్స్వరుచిరతత్త్వబోధపరిశోధను వైష్ణవ సార్వభౌము నా
గురుమది (తిఁ?) గంటి జగ్గగురు కూర్మితనూభవు రంగపాగ్రణిన్
స్థిరమతిఁగొల్తు నిష్టఫలసిద్ధికిఁదల్లినిబోలరెవ్వరున్.

ఉ. కయ్యమునన్ ధనంజయుఁడు కర్ణుఁడు దానమునందు ధైర్యమం
దెయ్యెడ దివ్యభూమిధర మెట్లు గణింపఁగవచ్చు నేరికిన్
దయ్యెమెుంగఁగాకితని ధర్మవిచారములట్టి నాదు పె
ద్దయ్యసదాశివాఖ్యుఁ గొనియాడెదఁదల్లిని బోలరెవ్వరున్.

ఉ. నెయ్యముమీఱ నార్యధరణీంద్రసభాంతరపంక్తులందు రా
వయ్యమహాత్మయంచు నతులాదరమొప్పఁగ నందఁగల్గి మా
యయ్యలురారయంచుఁ గొనియాడెడుధన్యుని నన్నుఁగన్న మా
యయ్యదలంతు గోపవసుధాధిపుఁదల్లినిబోలరెవ్వరున్.

ఉ. నమ్మికగా సమస్తభువనావనదక్షత నాద్యలైనయా
యమ్మలు ముగ్గురొక్కరొడనందముగా మను నాదుతల్లిలిం
గమ్మపదాంబుజంబుల సహాయతఁ జెప్పెదఁబూనిసత్యవా
క్యమ్ములుగల్గు మాతృశతకంబదితల్లిని బోలరెవ్వరున్.

End :

చ. ఇడుమునఁ దన్నుఁ గన్న ఋణమింత సహించెదఁ గట్టి తల్లికిన్
గుడువను గట్టఁ గాంచఁ దొడువన్ గోరికలందు హితంబు నేయుచున్.
దడయక దానధర్మ నిరతవ్రతనిష్ఠలఁ జేర్పఁ డెవ్వఁడో
కొడుకని వానిఁ జెప్పనొనఁగూడదు తల్లినిబోలరెవ్వరున్.

(వి-వి.)—

సమగ్రము. 109 పద్యములు గలవు. వ్రాఁత తిన్ననిదిగాదు. తప్పులున్నవి. శైథిల్యముగలదు. గ్రంథపాతములులేవు.

“ తల్లినిబోల రెవ్వరున్ ” అను మకుటముతో చంపకోత్పల మాలికావృత్తములతో మాతృదేవతాస్తుతి రూపమున వ్రాయఁబడిన యీ శతకముకర్త పేరెఱుఁగరాదుగాని యాతఁడు మఱిగంటి జగ్గయ పుత్త్రుఁడగు రంగప్పకు శిష్యుఁడని, సదాశివాఖ్యుని తమ్ముని పుత్త్రుఁడని, విద్వద్రాజ సభలందు మెప్పుగను గోపవసుధాధిపునకు లింగమ్మకుఁ గుమారుఁ డని యుదాహృత పద్యములఁబట్టి గుర్తింపనగును. కోటగిరి గ్రామమున నెలకొన్న దాశరథి కవి యిష్టదైవము.

ఇందల గ్రంథాంతరములకు నై 1471 రు చూచునది.

No. 1654, మాతృ శతకము.

MĀTṚŚATAKAMU.

Substance, palm-leaf. Size, $14\frac{5}{8} \times 1\frac{3}{8}$ inches. Pages, 15. Lines, 8 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, not bad and not free from mistakes.

Complete in 101 stanzas.

Same work as the above.

Date of transcription:— 3rd day of the bright fortnight in the month of Nija Śrāvaṇa, of the year Kālayukti. By Turagā Appanna.

(వి-వి.)—

సమగ్రము. 101 పద్యములున్నవి. వ్రాఁత యొకమాదిరిగా నున్నది. నిర్దుష్టముగాదు. శైథిల్యము గ్రంథపాతములులేవు.

పూర్వమువలె.

గ్రంథాంతమందీ వ్రాఁతగలదు:—

“కాలయుక్తినామ సంవత్సర నిజశ్రావణ శుద్ధ 3 జ. వరకు తురగా అప్పన్న తమ ఖాసానిమిత్తం మాతృశతకం యథామాతృక ప్రకారంగా వ్రాశెను.”

No. 1655. మాతృ శతకము.

MĀTṚŚATAKAMU.

Substance, paper. Size, $10\frac{1}{4} \times 7\frac{1}{2}$ inches. Pages, 24. Lines, 18 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, very good but not free from mistakes.

Begins on fol. 35b. The other works herein are—Virakalikamba sataka 1a, Somanadhalinga śataka 60a, Sasyānanda 91b, Sālihōtriya 111b, Hayalaksana vilasa 120b. Ratnapariksha 124b, Jyotiṣa viṣaya 128b Gōpālalila sudhalahari 155a,

Complete in 109 stanzas.

Same work as the above.

(వి-వి.)—

సమగ్రము. 109 పద్యములున్నవి. పద్యములు పత్రమునకొక ప్రక్క మాత్రమే వ్రాయఁబడినవి. వ్రాఁతమిక్కిలి చక్కనిది. తప్పులున్నవి. పాఠభేదములు సంస్కారములు బంతులనడుమఁ జేర్పంబడినవి. శైథిల్యము. గ్రంథపాతములుగలవు.

పూర్వము వోలె.

ఇందలి గ్రంథాంతరములు 1a వీరకాళీకాంబా శతకము, 60 a సోమనాథలింగ శతకము, 91b సస్యానందము, 111b శాలిహోత్రీయము. 120b హయలక్షణ విలాసము, 124B. రత్నపరీక్షా, 128 b జ్యోతిష విషయము, 155a గోపాలలీలా సుధాలహరి.

No. 1656. మాతృ శతకము.

MT ṚŚATAKAMU.

Substance, palm-leaf. Size, $8\frac{7}{8} \times 1\frac{1}{4}$ inches. Pages, 40. Lines, 6 on a page. Character, Telugu. Condition, much injured. Appearance, very old. Mode of writing, fair but not quite free from mistakes.

Complete in 101 stanzas.

Same work as the above.

(వి-వి.)—

సమగ్రము. 101 పద్యములున్నవి. వ్రాతమంచిది. నిర్దుష్టముగాదు. శైథిల్యము గ్రంథపాతములు హెచ్చు.

పూర్వమువోలె.

No. 1657. మాతృ శతకము.

MĀTṚŚATAKAMU.

Substance, palm-leaf. Size, 12×1 inches. Pages, 12. Lines, 5 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, not bad but not quite free from mistakes.

Contains the first 35 stanzas.

Same work as the above.

(వి వి.)—

అసమగ్రము. తొలిపద్యములు 35 మాత్రమున్నవి. వ్రాంత యొకమాదిరిగా నున్నది కాని నిర్దుష్టముగాదు.

పూర్వముద్రిత.

No. 1658. మాధవకృష్ణ శతకము.

MĀDHAVAKṚṢṆAŚATAKAMU.

Substance, palm-leaf. Size, 17 × 1½ inches. Pages, 10. Lines, 7 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old,. Mode of writing, fair and free from mistakes.

Begins on fol. 2a

Incomplete.

Contains only 82 stanzas written on morals.

Beginning :

క. శ్రీనిధిసురవరుని సన్నుత దానవమత్తేభసింహ ధర్మజవరదా
నీనిజదాసులదాసుఁడ మానక రక్షింపుమమ్ము మాధవకృష్ణా !

క. నీనామము సురధేనువు నీనామము కల్పతరువు నిఖిలమునందుఁ
నీనామము చింతామణి మానక నేఁదలఁతునయ్య మాధవకృష్ణా !

End :

క. అడిగిన లేదను వారును నడిగిన లేద నెడివాండ్ర నడిగెడివారుఁ
బడిబడిబొంకెడి వారును మడిలోవలి కప్పవారు మాధవకృష్ణా !

క. నరపతులు లోభులయినను స్థిరముగ నాయింటివెధవ తీర్పరియైనఁ
కరణము వైదికుఁడయినను మరణాంత్యము ప్రజలకెల్ల మాధవకృష్ణా !

(వి-వి.)—

అసమగ్రము. 82 పద్యములున్నవి. వ్రాంత చక్కనిది. తప్పులులేవు. శైథిల్యముగలదు. గ్రంథపాతములు లేవు.

'మాధవకృష్ణా' అను మకుటముతో ముగియు కందపద్యముల శతకమిది ప్రధానముగా లోకనీతివిలసితము. గ్రంథకర్త పేరెఱుఁగరాదు.

No. 1659. మాధవకృష్ణ శతకము.

MĀDHAVAKṚṢṆAŚATAKAMU.

Substance. palm-leaf- Size, 13½ × 1⅛ inches. Pages, 2. Lines. 4 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, fair and free from mistakes.

Begins on fol. 13 a of the MS. described under No. 1612 ante.

Incomplete.

Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. 7 పద్యములు మాత్రమున్నవి. వ్రాంత తిన్ననిది. తప్పులులేవు. శైథిల్యము హెచ్చు. గ్రంథపాతములు గలవు.

పూర్వమువోలె.

ఇందలి గ్రంథాంతరములకు ' నె 1612 రు ' చూచునది.

No. 1660. మాధవకృష్ణ శతకము.

MĀDHAVAKṚṢṆAŚATAKAMU.

Substance, paper. Size, 12 × 7⅜ inches. Pages, 10. Lines, 19 on a page. Character, Telugu. Condition. good. Appearance, old. Mode of writing, good but not free from mistakes.

Begins on fol. 32. The other works herein are—Kṛṣṇaśatakamu 1a, Vēnkaṭācalavihāraśatakamu 11a, Kālahastilingaśatakumu 17 a.

Incomplete.

Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. 82 పద్యములున్నవి. వ్రాంత చక్కనిది. తప్పులంతగాలేవు. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

పూర్వమువోలె.

1 a కృష్ణశతకము. 11 a వేంకటాచలవిహార శతకము. 17a కాళహస్తి లింగ శతకము వగైరాలు.

No. 1661. మాధవకృష్ణ శతకము.

MĀDHAVAKṚṢṆAŚATAKAMU.

Substance, palm-leaf. Size, 11¼ × 1¼. inches. Pages, 17 Lines, 4 and 5 on a page. Character, Telugu. Condition, much injured. Appearance, very old. Mode of writing, fair but not free from mistakes.

Contains only 71 stanzas.

Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. 71 పద్యములు మాత్రముగలవు. వ్రాఁత తిన్నది. తప్పులుగలవు. శైథిల్యము గ్రంథపాతములు గలవు.

పూర్వమువోలె.

No. 1662. మురమల్లవీరశంకర శతకము.

MURAMALLAVĪRAŚANKARAŚATAKAMU.

Substance, palm-leaf. Size, $18\frac{1}{4} \times 1\frac{1}{8}$ inches. Pages, 18. Lines, 5 on a page. Character, Telugu. Condition, fair Appearance, old. Mode of writing, not good and not free from mistakes.

Complete in 105 stanzas.

A work on erotics written by Velivela Śambhumūrthy.

Beginning :

ఉ. శ్రీకరుణాసముద్రుఁడనినుఁ జిత్తమునందుఁదలంచి ప్రేమ నీ
రాకలగోరుచుండు ననురాగముతోడ నిరంతరంబునన్
బ్రాకటమైన నీచరణపద్మములే గతియంచు నమ్మితిన్
మాకు నభీష్టమిమ్ము మురుమల్లపురాధిప వీరశంకరా !

ఉ. ఎందుకు నీకు నాచెలిమి యెవ్వరికెవ్వరు నాఁడునాఁటికే
పొందులు నింపుసొంపులును బుల్పుతలంపులు నిచ్చకంబులున్
అందని మ్రానిపండ్లకును నాసలుచెందుట యింతెకాక యే
మందురు విన్నవారు మురుముల్ల పురాధిక వీరశంకరా !

End :

చ. చలుకఁనఁ బంత బొక్కటిని భావజుకేళి వినోదలీలచే
నలరులశయ్యపైనను మతిసుఖంబున నేలుకొంటివా ?
వెలివెలశంభుమూర్తికిని వేడుకతో సిరులిచ్చుస్వామి ని
ర్మలకరుణావిధేయ మురుమల్లపురాధిప వీరశంకరా !

(వి-వి.)—

సమగ్రము. 105 పద్యములున్నవి. వ్రాఁత మంచిదిగాదు. తప్పులున్నవి. శైథిల్యము కొంచెము గలదు. గ్రంథపాతములు గలవు.

'మురుమల్ల పురాధిప వీరశంకరా' యను మకుటముతో ముగియు చంపకోత్పలమాలికావృత్తములు గల యీ శృంగారపద్య శతకము వెలివెల శంభుమూర్తి కవి రచియించినది.

గ్రంథాంతమందీ వ్రాఁతగలదు—

'పరాభవ సం॥ మార్గశిర ౨ గు॥ సర్కారు మురుమళ్ల శతకం కట్టాల మామయ్య వ్రాసి మాజేటి సర్వేశలింగంకు ఇచ్చెను.'[1]

ఇందీ గ్రంథాంతరముగలదు.

10 ౩ పాటలు పద్యాలు మొదలగు చిల్లర విషయములు.

No. 1663. మేల్నాటి వెంకటేశ శతకము.

MÉLNĀTĪVÉNKAṬĒŚAŚATAKAMU.

Substance, palm-leaf. Size, 13⅜ × 1⅜ inches. Pages, 3. Lines, 6 on a page. Character, Telugu, Condition, injured. Appearance old. Mode of writing, fair, but not free from mistakes.

Begins on fol. 50b. The other works herein are—Kṛṣṇamācārya-sankirtanalu 1a. Mallelaranganathaśatakamu 49a.

Incomplete. Contains only 5 stanzas on general morals. The name of the author is not known.

Beginning :

సీ. దైవంబు వెదకుచుఁ దత్తరింపఁగనేల వర్ణింపగురుఁడు దైవంబుగాఁడె
దైవంబువెదకుచుఁ దత్తరింపఁగనేల వరుఁడెన్నఁ దనకు దైవంబుగాఁడె
దైవంబు వెదకుచుఁ దత్తరింపఁగనేల వలనొప్పఁదండ్రి దైవంబుగాఁడె
దైవంబు వెదకుచు దత్తరింపఁగనేల వరుసనేలికయు దైవంబుగాఁడె.

గీ. శిష్యులకు స్త్రీలకును సుతసేవకులకు తెలిసిచూచినఁదత్త్వార్థ దీపమిదియా
భక్తజనపారిజాతమై పరగువేల్ప విజయలక్ష్మీశ మేల్నాటి వేఁకటేశ !

End :

సీ. మ్రొక్కిననేళను వెక్కిరించినవేళ నొక్కరీతిమననుగా నున్ననాఁడు
కట్టివేసినవేళ గంధిమోసినవేళ నొక్కటేమననుగా నున్నవాఁడు
కుడుపుఁబెట్టినవేళఁ గడుపుసించినవేళ నొక్కటేమననుగా నున్నవాఁడు
తన్నినవేళను దలనిడుకొనువేళ నొక్కటేమననుగా నున్నవాఁడు.

తరుణులనుజూచి మాకులదైవమనుచు నెఱిఁగి నడచినవాఁడెపో పరమయోగి
భక్తజనపారిజాతమై పరగువేల్ప విజయలక్ష్మీశ మేల్నాటి వేంకటేశ !

(వి-వి.)—

అసమగ్రము. 5 పద్యములు మాత్రమే కలవు. వ్రాఁత తిన్ననిది, తప్పులుగలవు.

'విజయలక్ష్మీశ! మేల్నాటి వేంకటేశ' అని మకుటముగల ఈ సీసపద్యశతకము లోకనీతి వేదాంతవిషయికము. కర్త పేరెఱుఁగరాదు. 'మేల్నాడు' ఏదో?

ఇందీ గ్రంథాంతరములు గలవు.

1 a కృష్ణమాచార్య సంకీర్తనము, 49 a మల్లెల రంగనాథ శతకము.

No. 1664. మైథిలీధవ శతకము.

MAITHILIDHAVA ŚATAKAMU.

Substance, palm-leaf. Size, 13 × 1½ inches. Pages, 11. Lines, 6 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, good and free from mistakes.

Incomplete.

Contains only 32 Stanzas written in praise of Śrīrāma.

Beginning:

చ. నవనవరత్న కాంచన కనద్ఘన భూషణపంకజాత సం
భవభవగోత్రభిన్ముఖసుపర్వసమూహనుతా ప్రశాంతవై
భవభవదూరదుస్తర విపద్వనవాహసమీర పద్మబాం
ధవధవళాంశునేత్ర ఖగనాయక సైంధవ మైథిలీధవా !

చ. ఘనఘనసారహారసిత కంధరకీర్తి వితాన భక్తరం
జనజనలోకరక్షణ లసత్కరుణారసనందిత ప్రభం
జన జనకాత్మజావినుత సారనిజాహ్వయ జాలసింధు బం
ధన ధనదాప్తమిత్ర ఖగనాయక సైంధవ మైథిలీధవా !

End:

చ. మానవమానవర్ధన సమగ్రశరాహతరావణాది దు
ర్దానవదాన వర్ణితసురద్రుమ భూరికృపారసాపగా
ధీనసుధీనసువ్రతి మహీసురవాంఛిత వస్తుజాత సం
ధానవిధాన నిత్యవినతాసుత సైంధవమైథిలీధవా !

(వి-వి.)—

అసమగ్రము. 32 పద్యములున్నవి. వ్రాతమంచిది. తప్పులులేవు. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

మైథిలీధవా అను మకుటముతో ముగియు నీ చంపకమాలికావృత్త శతకము శ్రీరామస్తుత్యాత్మకము. పెక్కు పద్యములు సంబోధనరూపమునున్నవి. ప్రతిపద్యమును అనుప్రాస చిత్రముగలది.

No. 1665. యదువంశభూషణ శతకము.

YADUVAMŚABHŪṢAṆA ŚATAKAMU.

Substance, Paper. Size, 7¾ × 6⅜ inches. Pages, 26. Lines, 46 on a page. Character, Telugu. Condition, Slightly injured. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Begins on fol. 25 a. of the Ms. described under No. 1486 ante.

Complete in 100 Stanzas.

Written in praise of Śrikṛṣna: by Jūlūri Appaya, son of Pāpana and Callama. He was a native of Masulipatam. He worked under C. P. Brown and wrote for him commentaries on many Telugu Works, He is also the author of Srīnivāsatārāvali and Rāmapancāsatkandapadya stōtra,

Beginning:

ఉ. శ్రీకర యోగిమానసవశీకర కంసముఖాసురేంద్ర హృ
ద్భీకర చంద్రశేఖర విధిస్వరధీశ్వరవంద్య రత్నచా
మీకరభూషణాకర సమిద్ధకృపాకరకాళియాశ్య ద
ర్వీకరగర్వనాశకర కృష్ణహరీ యదువంశభూషణా॥

ఉ. వాణి నుతించి మద్గురుల వర్ణనచేసి కవీంద్రకోటికిం
బాణియుగంబుమోడ్చి రసబంధుర వాక్ప్రసవాళిచే జగ
త్ప్రాణధురీణపద్య శతదామకముల్ రచియించి భక్తి పా
రీణత నిత్తుఁ గైకొనుము కృష్ణహరీ యదువంశభూషణా॥

చ. తలఁపగ సాహితీ చతురతాలవలేశములేదు లక్షణం
బుల తెఱఁగెట్టిదో తెలియఁబోలదు పూర్వకవిప్రయోగ వా
గ్విలసనమా యెఱుంగను కవిత్వముఁ జెప్పఁగఁబూనినాఁడ న
న్నెలమిఁగృతార్థుఁజేయఁదగుఁ గృష్ణహరీ యదువంశభూషణా॥

End:

చ. అధికతరత్వదీయసుగుణావళు లెన్నెడు వారిలోన నే
నధముఁడఁగాన నావినుతు లాదరణీయము లౌనెయంచు నే
వ్యథపడనేల పిన్నకొడుకాడెడు వెక్కురుమాటలేనియుఁ
వృథయగునయ్య తండ్రికవి కృష్ణహరీ యదువంశభూషణా॥

ఉ. శ్రీ లలరంగ శేషశిఖరి న్విహరించి నిజాముపేట గో
పాలుఁడనంగ భక్తపరిపాలన సేయు మహాత్మ నీకు నే
వేళ శుభంబె కావలయు వేడుక మీఱఁగ నామనంబు నోఁ
గోఁచరింపు మెల్లపుడుఁ గృష్ణహరీ యదువంశభూషణా॥

Colophon :

ఉ. ఉన్నతిమీఱ జూలురికులోదధిపూర్ణసుధాంశుఁడైన పా
పన్నకు నల్లచల్లమకునంచితపుత్రుఁడ నప్పయాఖ్యుఁడన్
గ్రన్ననమీకు నర్పణముగా భువినీశతకంబుఁ జెప్పితిం
కెన్నిక కెక్కఁజేయఁదగుఁ గృష్ణహరీ యదువంశభూషణా.

(వి-వి.)—

సమగ్రము. 100 పద్యములున్నవి. వ్రాఁత చక్కనిది. తప్పులున్నవి. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

'కృష్ణహరీ యదువంశభూషణా' యని మకుటముతో కృష్ణస్తుత్యాత్మకముగాని యుత్పల మాలికావృత్త శతకము రచింపఁబడినది. ఈ గ్రంథమును జూలూరి అప్పయ పండితుఁడు రచియించెను. ఈతఁడు మచిలీ, బందరు వాస్తవ్యుఁడు. చల్లమా పాపనలీతని తలిదండ్రులు. ఇతఁడనేక వత్సరములు సి. పి. బ్రవును దొరగారియొద్ద పండితుఁడుగా నుండి వారి కనేకాంధ్ర గ్రంథములకు వ్యాఖ్యానముల రచియించియు, సంస్కారములు జరపియు ఇచ్చినాఁడు. రామపంచాశత్కందపద్య స్తోత్రమును, శ్రీనివాస తారావళియు, నీతని కృత్యంతరములు.

No. 1666. యదువంశభూషణ శతకము.

YADUVAMŚĀBHŪSAṆAŚATAKAMU.

Substance, paper, Size, 12 × 7 inches. Pages, 24. Lines, 17 on a page, Character, Telugu. Condition, much injured. Appearance, very old. Mode of writing, fair and almost free from mistakes.

Begins on fol. 265a. The other works herein are;—Bhāratamu (Udyōgaparvamu) 1a Nalarājacaritra 85 a. Amaruśatakamu 120a. Bhaskaraśatakamu 216b : Rāmapancāśatkandamulu, 277a, Srinivāsatārāvali 283 a, Kavicauḍappaśatakamu 300c.

Complete in 100 Stanzas.

Same work as the above.

(వి-వి.)—

సమగ్రము. 100 పద్యములు గలవు. వ్రాఁత మంచిది. తప్పు లంతగా లేవు. శైథిల్యమించుక కలదు. గ్రంథ పాతములు లేవు.

పూర్వము వొల.

ఇందీ యితర గ్రంథములు గలవు.

1*a* భారతము (ఉద్యోగపర్వము) 85*a* నలరాజ చరిత్ర 120*a* అమరు శతకము 216b భాస్కరశతకము, 277*a* రామ పంచాశత్కందములు, 283*a* శ్రీనివాస నామావళి, 300b కవిచౌడప్ప శతకము.

No. 1667. రంగ శతకము.

RANGA ŚATAKAMU.

Substance, palm-leaf. Size, 15⅞ × 1⅜ inches. Pages, 17. Lines, 6 on a page. Character, Telugu. Condition, injured. Apperance, very old. Mode of writing, good and free from mistakes.

Begins on fol. 56 a of the MS. described under No. 1519 ante. Complete in 100 Stanzas.

Written in praise of God Ranganātha worshipped at Srīranga-paṭṭanam. The name of the author is not known.

Beginning:

ఉ. శ్రీరమణీమనంబలరఁ జిత్తజుఁగన్న కృపాపయోనిధీ
నీరజనేత్ర నీవెగతి నిర్మలగాత్ర మునీంద్రవంద్య నేఁ
గోరిన కోర్కులన్నియును గూరిమినీకృపలేక యిమ్ముగాఁ
జేరునె రంగ పట్టణము శ్రీపతి రంగవిహంగవాహనా!

చ. కరుణఁదలంచి వందనము సైకొని కావవె భక్తవత్సలా
బిరుదువహించి మించి తనిపేర్కొని దేవ తలంచి మ్రొక్కెదన్
సురగరుడాది మానులకుఁ జూడవిచిత్రము మీమహత్త్వముల్
స్థిరముగ రంగపట్టణము శ్రీపతిరంగ విహంగ వాహనా!

End:

చ. సరసకవుల్ భువింబొగడ సన్నుతికెక్కుచు సర్వకాలమున్
గరుణ నశేషజీవుల కకారణబంధుఁడనౌదువంచు నే
నిరతము భక్తియుక్తముగ నమ్మినుతించి తలంచి మ్రొక్కెదన్
స్థిరముగ రంగపట్టణము శ్రీపతిరంగ విహంగ వాహనా

ఉ. సిరిగల దేవదేవనుత చిన్మయమూర్తి యనంతశాయి యో
నిరుపమసత్కృపామహిమ నీకును వృత్తశతంబు భక్తితో
నరయఁగవిన్నవించి తిపుడైననుఁగైకొని నన్ను నేలుమీ
స్థిరముగ రంగపట్టణము శ్రీపతిరంగవిహంగ వాహనా.

(వి-వి).—

సమగ్రము. 100 పద్యము లున్నవి. వ్రాఁత చక్కనిది. తప్పులు లేవు. శైథిల్యము గ్రంథపాతములు గలవు.

'రంగపట్టణము శ్రీపతి రంగ విహంగవాహనా' యను మకుటముతో ముగియు చంపకోత్పల మాలికలు గల యీ శతకము శ్రీరంగపట్టణమున వెలసిన రంగనాథస్వామి స్తుతిగానున్నది. కర్తపే రెఱుఁగరాదు.

ఇందలి గ్రంథాంతరములను నె 1519 రునఁ జూచునది.

No. 1668. రంగశాయి శతకము.

RANGASĀYI SATAKAMU.

Substance, palm-leaf. Size, $15\frac{1}{8} \times 1\frac{1}{4}$ inches. Pages, 15. Lines, 5 and 6 on a page. Character. Telugu. Condition, fair. Appearance old. Mode of writing bad and full of mistakes.

Incomplete.

Contains only 59 stanzas.

Written in praise of God Viṣṇu. The name of the author is not known.

Beginning:

ఉ. శ్రీ మహిళావరుండు సరసీరుహ సంభవముఖ్యదేవతా
స్తోమనుత ప్రభావుఁడు విశుద్ధయశః కరుణాకటాక్షవీ
క్షామృత భక్తరక్షణుఁడు హారవిభూషణ భూషితాదిళో
భామణి రంగశాయి మనపాలఁగలండు విచారమేటికిన్.

ఉ. శ్రీలలనాకుచస్థల పరిస్ఫుటకుంకుమ గంధసారజం
బాలవిశాల వక్షుఁడు కృపాలలితాక్షుఁడు భక్తవత్సలుం
డోలి సమస్తభాగ్య మహిమోన్నతుఁ డంచిత పుణ్యమూర్తి గో
పాలుఁడు రంగశాయి మనపాలఁగలండు విచారమేటికిన్.

End:

చ. పదువుల ప్రోడఁగన్న కడుఁజక్కనితండ్రి కృపాంబురాశిసాం
ద్రదనుజ సంహరుండు వెలిదామర క్రొవ్విరియందు గండుఁదు
మ్మెద శ్రీయఁ బాలవారినిధిమీఁద వసించిన వేల్పు శ్రీశుభ
ప్రదుఁడగు రంగశాయి మనపాలఁగలండు విచారమేటికిన్.

(వి-వి).—

అసమగ్రము. 59 పద్యము లున్నవి. వ్రాఁత మంచిదిగాదు. తప్పులు హెచ్చు. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

"రంగశాయి మన పాలఁగలందు విచారమేటికిఁ" అని మకుటము గల యీ చంపకోత్పలమాలావృత్తశతకము విష్ణుస్తుత్యాత్మకము. కర్తపేరు తెలియరాదు.

గ్రంథాంతమున మూఁడు పుటలలో ఇతర గ్రంథములలోని నీతి స్తుత్యాత్మక పద్యములు గొన్ని వ్రాయఁబడినవి.

No. 1669. రంగశాయి శతకము.

RANGASĀYI SATAKAMU.

Substance, palm-leaf. Size, $17 \times 1\frac{7}{8}$ inches. Pages, 3. Lines, 4 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, bad and full of mistakes.

Begins on fol. 5 a of the MS. described under No, 1467 ante

Incomplete.

Contains only 8 stanzas ; same work as the above.

(వి-వి).—

అసమగ్రము. 8 పద్యములుమాత్ర మున్నవి. వ్రాఁత మంచిదిగాదు. తప్పు లున్నవి. శైథిల్యము గలదు. గ్రంథపాతములు లేవు.

పూర్వమువలె.

ఇందలి గ్రంథాంతరములను నెం 1467 రున జూచునది.

No. 1670. రాఘవ శతకము.

RĀGHAVA SATAKAMU.

Substance, palm-leaf. Size, $14\frac{5}{8} \times 1\frac{1}{8}$ inches. Pages, 4. Lines, 4 on a page. Character, Telugu. Condition, good. Appearance, new. Mode of writing, not good and not free from mistakes.

Begins on fol. 38 a. The other work herein is Vēmanapadyamulu 1 a.

Incomplete.

A work in praise of God Ráma containing only, 10 stanzas, each ending with 'Kōsalavāsarághava'. The name of the author is not known.

Beginning;

ఉ. శ్రీరమణీయహార తులసీదళశోభిత పాదపద్మ శృం
గారవిభూషణాంచిత జగన్నుత భక్త జనానుకూల బృం
దారక బృందవంద్య దురితద్రుమఘోర కుఠార కామినీ
దారవిదార దూర శుభదాయక కోసలవాస రాఘవా !

ఉ. రంగనివాసశేఖర తురంగ ననుం గలయంగఁ బ్రోవు శ్రీ
రంగయనేక భూరిగుణరవ్యతరంగ తరంగిణీట్స్వము
త్తుంగగభీర భక్తజనతోషచరిత్ర విచిత్రరూప యో
యంగజ భంగ సేవ్య సుగుణాకర కోసలవాస రాఘవా !

End

ఉ. అంచిత భక్తితో శబరియర్పణ చేసిన పండ్లు సమ్మదో
దంచితబుద్ధి నెంగిలనితల్పక మెక్కితి . . . దన్పికో
కాంచన వర్ణచేల మముఁగావఁగ నెంతటి కార్యమైన నా
సంచిత పాపముల్ సడలఁ జల్పవె కోసలవాస రాఘవా !

(వి-వి).—

అసమగ్రము. 10 పద్యములుమాత్ర మున్నవి. వ్రాంత మంచిదిగాదు. తప్పు లున్నవి. శైథిల్యము గలదు. గ్రంథపాతములు లేవు.

'కోసలవాస రాఘవా' అని మకుటము గల యీ చంపకోత్పల మాలికా వృత్త శతకము రామస్తుత్యాత్మకము. కర్తపే రెఱుఁగరాదు.

గ్రంథాంతరము —1 a వేమనపద్యములు.

No. 1671. రాజమహేంద్రవర శ్యామలాంబా శతకము.

RĀJAMAHĒNDRAVARA SYĀMALAMBĀ SATAKAMU.

Substance, palm-leaf. Size, 15½ × 1¼ inches. Pages, 54. Lines, 4 & 5 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, fair but full of mistakes.

Incomplete.

Contains 62 stanzas. This work is written in the form of a prayer by Răcūri Lakṣmirāmadāsu addressed to Goddess SyāmaLámba worshipped at Rājamahēndravarm (Rajahmundry) to set right his family troubles. It is of little value from a literary point of view ; But it contains some account of those times. The author says that he was in service under the Raja of Kāndrēgula and resigned the appointment on account of the enmity of Cintalapūḍi Kṛṣna Rao.

సీ. శ్రీచంద్రశేఖరీ శృంగారచారిత్రి సకలవిద్యాదేవి శ్యామలాంబ
పాకశాసనవిస్త ఖిలబంధమోచన సర్వమంత్రాదేవి శ్యామలాంబ
నారదవందిని నగరాజపుత్రిణి సర్వరాజ్యాదేవి శ్యామలాంబ
త్రిజగసమ్మోహిని త్రిపురసంహారిణి శత్రుసంహారిణి శ్యామలాంబ
సతతమిష్టుడు ప్రార్థన చేస్తినమ్మ వరములెల్లను మాకిమ్ము వామదేవి
పుడమిలో రాజమహేంద్ర పురనివాసి శాశ్వతంబైనవరమిమ్ము శ్యామలాంబ.

సీ. మూషకవాహను ముదమునఁ గొల్చి తిమి భారతీదేవిని బ్రస్తుతించి
వ్యాసవాల్మీకుల నుపుసన్ని గొనియాడి శుకశౌనకాద్యతి శ్రుతియొనర్చి
కాళిదాసాది సత్కవులను గొనియాడి శతకంబు సంబకుఁ జెప్పఁదలఁచి
సీసపద్యంబులు చెప్పితి మేమును బలుమాఱు వినుచును బ్రజలుమీరు
తడువవలెమీరు సరసులైనట్టివారు పెద్దలైతప్పు దిద్దవలెఁ బ్రీతిఁ జేసి
పుడమిలో . . . .

సీ. ఈ పురంబునకును నింపుతో నీవును జేసిన పనులెల్లఁ జెప్ప నేర్తుఁ
గలిదిండివారును ఘనత(ర)బలముతో దోఁచవచ్చినవారిఁ దోలినావు
కోపూరికాడను క్రొవ్విమరాటీలు దిగిదాశ దిగివచ్చిన దునిమినావు
పంబారుఁడుసుమరి ప్రజలనుదండుగ కొనవలెనన్నను గొట్టినావు
ఇట్టి దానవుశత్రుల నిఁకనుదునుము గట్టిగా నిన్ను నమ్మితిఁ గరుణయుంచు
పుడమిలో . . . .

. . . .

సీ. ప్రభుపురాజాజ్ఞకిఁ బ్రీతిగా నెదుటను నిలుచుండి నీవును నెనరుతోడ
మాభక్తులైన యమ్మలివారికిప్పుడు సనదు వ్రాసిమ్మను సంభ్రమమున
రుసుము నిప్పించి దస్త్రంబు రూఢిగాను బరగఁ గూడూరి ఫరగణా లెక్క మాకు
వ్రాసికొమ్మని సెలవియ్య మిడుసజెపుమ
పుడమిలో . . . .

. . . .

సీ. బందరులోపల బాగుగాదయచేసి దొరలచే సనదులు దొడ్డగాను
వ్రాయించితివి నీవు వరుసబైలాంచేతఁ గోటిదొరలచేత గొప్పగాను
రాచూరిలక్ష్మీసు రామదాసుని పేరఁ దాఖీదు వ్రాయించు త్వరితముగను
పటియుఁ జింతలపూడి మరికృష్ణరావుకు రాజాజ్ఞ వ్రాసిచ్చె రమ్యముగను
మొగలితుర్తిలో మాకును ముదముతోను రుసుము నిప్పించుమని వ్రాసె రూఢిసనదు
పుడమిలో . . . .

సీ. . . . .

నిన్నుఁ జూడనినాఁడు నెనరుంచి మాట్లాడి మొగలితుర్తిలో మాకు ముదమునతోను
సనదులు వ్రాయించె సర్వజ్ఞమూర్తియు వ్రాసిన సనదులు వరుసతోడ
నటకావులేకుండ నతని వ్రాయుమటన్నఁ జూచుచునుండెను సుఖముగాను

. . . .

. . . .

సీ. ఈ కంపెనీవార లీరాజ్యమందున తగవులు తీర్పించి ధర్మముగను
సనదులు వ్రాసిచ్చి సత్యంబుగాదొరల్ నడచుకొమ్మన్నను నరులు ఇపుడు

మఱుమాటలాడుచు మమహినినుండిరి నీవాజ్ఞచేయవే నిపుడువారిఁ
గుంఫిణీవారికిఁ గువలయచక్రంబు నేలించవేయుపుడు వేడ్కతోడ
వ్రాసియిచ్చిన సనదులు వరుసతోడ నాజ్ఞచెల్లించు మమ్మనీవు
పుడమిలోపల . . . .

సీ. . . . .
మరియురాజాజిచే మాకునుసనదులు వ్రాసియిప్పించుమీ వరుసమిపుడు
. . . .
. . . .

సీ. నీనాకిటనునున్న నిజముగా గొల్లనికి దృశ్యంబుగాదది దృఢముమాకు
రాజాజిగారికి రాజ్యమహాలక్ష్మి యెదుటనిల్చియు నీవు ఎఱుకచెయ్యి
ప్రభువుగోరంగానిప్పుడు ప్రీతిగాఁ దెల్పుము జగపతి రాజుకుఁ జెప్పవలయు
. . . .

సీ. కాంద్రేగుకులజుఁడు ఘనతరాజాజితో నీవు వెళ్లియు నిపుడు నిజముగాను
తిమరాజుచెఱుపుకు దయచేసిసనదులు మఱివ్రాసి యిప్పించ మదినినుంచు
. . . .
శ్యామలాంబనునేను శత్రుఁడునుమ నున్నదాననునన్నిపుడు నీవు కొల్వ
స్వప్నమునననివినిపించు శంభురాణి పుడమిలో . . . .
. . . .

సీ. వినవమ్మచెప్పెద వృత్తాంత మీప్రొద్దు భూలోకమందునఁ బుట్టెవింత
కుంఫిణివ్రాసిన గుఱుతైన సనదులు మావద్దనుండఁగా మఱియుఁదెలిసి
యాసనదులచూచి యటకావులేకుండ రాజాజివ్రాసిచ్చె రమ్యముగను
మఱియెవరుచెప్పిరో మదినిదెలియక యతఁడు శత్రులతగవుకు సెలవుఆనెను
. . . .

(౨-౨).—

అసమగ్రము. 62 పద్యములు గలవు. వ్రాఁత తిన్ననిదేకాని తప్పులు హెచ్చు. శైథిల్యముకలదు. గ్రంథపాతములు లేవు.

రాచూరి లక్ష్మీరామదాసు తన సాంసారిక క్లేశములను జక్కఁబఱచుటకై రాజమహేంద్రవరమున వెలసిన శ్యామలాంబదేవిని ప్రార్థించుచు నీశతకము రచించినాఁడు. ఇది తప్పులతో నిండిన నీరసరచనముగల శతకము. కాని యిందు గ్రంథకర్తయగు రాచూరి లక్ష్మీరామదాసు, చింతలపూఁడి కృష్ణరావు విరోధముచే, కాంద్రేగుల రాజాజీ గారియొద్ద తన యుద్యోగము తొలఁగుట మొదలగు క్లేశములను వివరించుకొనుటలో అప్పటి చరిత్ర విషయముల కుపకరించు సందర్భములఁ గొన్నింటిఁ దెలిపినాఁడు.

ఈస్టిండియా కంపెనీవారి ధర్మప్రవర్తనమునుగూడ గ్రంథకర్త యిందుఁ దడవినాఁడు. విశేషము లుదాహృత పద్యభాగములఁబట్టి గుర్తించునది.

No. 1672. రామచంద్రశతకము.
RĀMACANDRASATAKAMU.

Substance, paper, Size, 7⅞ × 5⅞ inches. Pages, 32. Lines, 16 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, good and free from mistakes.

Begins on fol. 49 *a* of the MS. described under No. 1649 ante.

Complete in 112 stanzas.

Contains eleven chapters of 10 stanzas each dealing with Stuti, Samsāra, Māya etc., Paiḍipāṭi Vēnkaṭanṛsimha kavi of Sāṭhamarṣaṇa-gōtra is the author. He was the eldest son of Lakṣmipati kavi, under whom he studied.

స్తుతిదశకము.

శా. శ్రీ సీతా హృదయాబ్జ భాస్కర దరారి ప్రస్ఫుర ద్బాణబా
ణాసోపేత లసచ్ఛుభస్ఫుర శరీరా శ్లిష్ట గోచార్ఘురో
చ్చాడ్య స్వప్రోల్లలదంబు శీకరనిజ స్థానైక భద్రాద్రి యు
గ్ద్వాస శ్రీకర నన్నుఁ గైకొను ముపేంద్రా రామచంద్రాహరీ.

కావ్యోన్నతిదశకము.

మ. క్షితినేకాదశ సంఖ్యచే దశకము ల్చెన్నొంద మాణిక్య వ
వ్రజతతిం గూర్చిన హారపంక్తి గతి గీర్వాణాంధ్ర శబ్దంబులన్
శతక గ్రంథ మొనర్చి నీకొసఁగెద న్సర్వేశయస్త త్కృవి
త్వ తసత్సిద్ధికి నన్నుఁ గైకొను ముపేంద్రా రామచంద్రాహరీ.

దాసవృత్తదశకము.

మ. ప్రతివీధిన్ శునకంబు వైఖరిఁ బ్రతి గ్రామంబు కాకాకృతిన్
బ్రతిగేహంబు బిడాలముంబలె విదిర్పం జొచ్చి వర్తింపుచున్
బ్రతి మర్త్యాధమునిం బిశాచమువలెన్ బాధింతు విస్తార మ
ప్రతిమస్ఫూర్తిని నన్నుఁ గైకొను ముపేంద్రా రామచంద్రాహరీ.

మనోవృత్తిదశకము.

శా. శ్రీనాథా సకలేంద్రియంబులు మనోవృత్తిం బ్రబోధంబులై
దానింగూడనినాఁ డబోధములగున్ ధారాధరంబుల్ గ
త్రాప్తి నాధీనములైన రీతి నది తొల్త న్సర్వ సంకల్పమూ
లానుష్ఠానము నన్నుఁ గైకొను ముపేంద్రా రామచంద్రాహరీ.

సంసారదశకము.

మ. జడధింజొచ్చిన తుంగ భంగతటినీసందోహ నీరంబులై
బడి నిస్సారము దుర్విచారము మృషా వాక్ప్రార సంసార మం
దడఁగు న్వైదిక లౌకిక క్రియలనే నార్జించు విత్తం బికం
దడయం జూడక నన్నుఁ గైకొను ముపేంద్రా రామచంద్రాహరీ

మాయాదశకము.

మ. లయకాలార్ణవపు మేనులందుఁ జిరకాల భ్రాంతి పుట్టించి మో
హయుత స్వాంతులఁ జేసె మాయ మమ మాయాదుర్మతీనాం దుర
త్యయ యంచు న్నరుతోడనీవనిన గీతావాక్యమే రూఢి నీ
దయకుం బ్రాపుఁడ నన్నుఁ గైకొను ముపేంద్రా రామచంద్రాహరీ.

తత్త్వదశకము.

మ. విమలాత్ముండగు రాజయోగి వరుఁ డన్వేషించు భ్రూమధ్య భా
గమునన్ లో నమనస్కముద్రను జిదాకాశంబునం దైక్యమొం
దమన స్తత్త్వముఁ జేర్చి వెన్నెల బయ ల్దర్శించు నద్వైతుఁడై
య మనస్కం బిది నన్నుఁ గైకొను ముపేంద్రా రామచంద్రాహరీ.

అభేదదశకము.

శా. శ్రీ రామా వినుమంబరంబు ఘటకుక్షిన్ భిన్నమై తోఁచి న
ట్లారూఢిం ద్రిజగన్మయుండవగు నీ వద్యోత సూపాధులన్
వేరై తోఁచు టెఱింగి నిశ్చయమతి న్విద్వజ్జనుల్ సోహ మం
చారాధింతురు నన్నుఁ గైకొను ముపేంద్రా రామచంద్రాహరీ.

దీనత్రాణదశకము.

శా. శ్రీగోవింద సపంజరాం డజముశుష్కీ భూతమైన ట్లవి
ద్యా గర్వాంధ జలగ్రహ గ్రహణ పాదద్వం ద్వుఁడైకుందు త
న్నాగేంద్రున్ మృతవైరిఁ జేసి చిరచింతం బాపి రక్షింపవే
రాగ గ్రస్తుని నన్నుఁ గైకొను ముపేంద్రా రామచంద్రాహరీ.

అవతారదశకము.

మ. తొలి జన్మంబులలేని భూస్థల సరిత్కూల ప్రచారంబులన్
బెలుచం బూననొ భూమి చక్రహరణాపేక్షున్ హిరణ్యాక్షు దో
ర్బల వృత్తి న్వధియింపనో కిటి శరీరం బెత్తి యుద్ధారుణీ
స్థలి వర్తించుట నన్నుఁ గైకొను ముపేంద్రా రామచంద్రాహరీ.

నీతిదశకము.

శా. కోపం బెప్పుడుఁ జేయఁగీడు, పరుషోక్తుల్లాడవేనాఁడు, సం
తాపించన్ ధృతిలేనివాఁడు, తనశాంతంబేసుమీనోఁడు, ధ

ర్థాపాయంబునఁ జేకుమ్మాఁడు, రసికుండా రాటమున్వీడు, ఘో
రా పత్తారక నన్నుఁ గైకొను ముపేంద్రా రామచంద్రాహరీ.

End

మ. సుగుణాత్ముఁడయి పైడిపాటి కులదక్షుండై మనుప్రోక్తి నొ
దుగురుండై శఠమర్ష ణాఖ్యముని గోత్రుండై యజుర్వేదినాఁ
దగు లక్ష్మీపతి సత్కవీంద్రునకుఁ బుత్రజ్యేష్ఠుఁడై నావశం
బగు నల్లెన్నిక నిన్ను వేంకట నృసింహాఖ్యుండ నీవాఁడ భ
ద్రగిరీంద్ర స్థిత నన్నుఁ గైకొను ముపేంద్రా రామచంద్రాహరీ.

మ. స్తుతి కావ్యోన్నతి దాససంగతి మనోదుర్వృత్తి సంసార ప
ద్ధతి మాయాకృతి తత్త్వసంతతి యభేదఖ్యాతి దీనావన
స్థితి సర్వేశ దశావతారనుతి కించిన్నీతినా నొప్పు న
ద్భుత రీతింగృతి రుద్రసంఖ్య శతకంబుల్ సమ్మతిన్ వ్రాసినాం
యతి కారుణ్యత నన్నుఁ గైకొను ముపేంద్రా రామచంద్రాహరీ.

(వి-వి).—

సన్పుటము 112 పద్యములున్నవి. వ్రాఁత తిన్ననిది. తప్పులులేవు. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

"నన్నుఁ గైకొను ముపేంద్రా రామచంద్రాహరీ" అను మకుటముతో ముగియు నీ మత్తేభ శార్దూల వృత్తశతకము స్తుతి, కావ్యోన్నతి, దాసవృత్త, మనోవృత్తి, సంసార, మాయా, తత్త్వా, భేద, దీనత్రా, ణావతార, నీతి నామకములగు పదొకొండు దశకములతో విభాగింపఁబడినది. పైఁడిపాటి వెంకట నృసింహకవి దీనికిఁ గర్త. ఈ తఁడు శఠమర్షణగోత్రుఁడు, లక్ష్మీపతి కవికి జ్యేష్ఠపుత్త్రుఁడును శిష్యుఁడును; మన్నారు కృష్ణశతక మీతని కృత్యంతరము.

ఇఁదలి గ్రంథాంతరములను నెం 1649 రును జూచునది.

No. 1673, రామచంద్ర శతకము.

RĀMACANDRA SATAKAKU.

Substance, palm-leaf. Size, 15⅝ × 1¼ inches. Pages, 20. Lines, 5 and 6 on a page, Character, Telugu. Condition, Slightly injured. Appearance, old. Mode of writing fair but full of mistakes.

Complete.

Written in praise of Sri Rāma. The name of the author is uot known.

Beginning :

క. శ్రీకరముగ మీపదములు-చేకొని మదినమ్మి కొల్చి సేవించెదనే
లోకుల వేఁడఁగ నేటికి-సాకేతపురీశ రామచంద్ర నృపాలా.

క. నాకెవ్వరు దిక్కెన్నఁగ-నీకన్యుఁడఁగాను నేను నిగమస్తుత్యా
నాకభయమొసఁగు వేడుక-సాకేతపురీశ రామచంద్రనృపాలా.

End

క. లక్షణ మేమియు నెఱుఁగను-నక్షయముగ నీదుకృపను నరయఁగ నానా
పేక్షతో చెప్పితినిది భువి చక్షుత్వ మెలర్ప రామచంద్రనృపాలా.

క. ఈ రామచంద్ర శతకము-వారక విన్నట్టివారు వ్రాసిన వారల్
గోరి పఠించినవారుం-గోరిన కోరికల నిమ్ము రామ నృపాలా.

(వి-వి).—

సమగ్రము. వ్రాఁత తిన్ననిది. తప్పులున్నవి. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

తప్పుల మయమగు నీ యీ నీరస కందపద్య శతకము శ్రీ రామచంద్ర స్తుతి, వేదాంత యోగ విషయ ప్రతిపాదకముగానున్నది. కర్త పే రెఱుఁగరాదు.

No. 1674. రామతారకశతకము.

RĀMATĀRAKAŚATAKAMU.

Substance, palm-leaf, Size, 15 × 14 inches. Pages, 43. Lines, 7 on a page, Character, Telugu. Condition, good. Appearance, old. Mode of writing, not good and full of mistakes.

Complete in 108 stanzas.

These devotional Stanzas are written in the form of prayer addressed to Sri Rāma.

Beginning :

సీ. శ్రీరామ నామమే శృంగార వర్ణన-సకలదాన వివేక సాధనంబు
శ్రీరామ నామమే శృంగార చారిత్ర-సకల శాస్త్ర వివేక సాధనంబు
శ్రీరామ నామమే శృంగారచింతన-సకలమంత్ర రహస్య సమ్మతంబు
శ్రీరామనామమే శృంగార ధ్యానంబు-సకల తీర్థాచరణ సత్ఫలంబు.

గీ. అనుచు బ్రహ్మాది సురలెల్ల నను దినంబు-భక్తి శ్రీరామమంత్రంబు పఠన చేసి
ముక్తి సేవించిచెందిరి మోక్ష పదవి-రామతారక దశరథ రాజతనయ.

End :

సీ. ఆవేళయమునిచే నాయాసపడలేక యీవేళ నిన్నునే వేడుకొంటి
నాతల్లిదండ్రివని నమ్మి నీపాదముల్ పట్టవచ్చెదనిపుడు పద్మనయన
శ్రీరామశ్రీరామశ్రీరామ యనిమిమ్ము స్మరణచేసెద నేను సారుమీఱ
కోదండ కోదండ కోదండ రామయని కొలిచెద మీసేవ కోర్కులలర
పద్మభవనుత మాతండ్రి పరమపురుష నన్నుఁగావరక్షించుమీ నయముతోడ
కరుణ సేయుము కాపాడు కమలనయన రామతారక దశరథ రాజతనయ.

గ్రంథాంతమందీ వ్రాతకలదు :—

" యువనామ సంవత్సర భాద్రపద శు ౧ సోమవారాన భట్టిప్రోలి వెంకటనర్సు రామతారక శతకం సంపూర్ణంగాను వ్రాసెను. "

(వి-వి.)—

సమగ్రము. 108 పద్యములున్నవి. వ్రాతమంచిదిగాదు. తప్పులున్నవి. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

' రామతారక దశరథరాజతనయ ' యని మకుటముగల యీ సీసపద్యశతకము, శ్రీరామస్తవాత్మకము. తేలికయి మిక్కిలి భక్తిభరితమయి యీ సీసపద్యరచన మున్నది.

No. 1675. రామతారక శతకము.

RĀMATĀRAKA ŚATAKAMU.

Substance, palm-leaf. Size, 17 × $1\frac{1}{4}$ inches. Pages, 98. Lines, 5 and 6 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, good but not free from mistakes.

Incomplete.

Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. 99 పద్యములున్నవి. వ్రాత మంచిది. తప్పులున్నవి. శైథిల్యము గ్రంథపాతములు గలవు.

పూర్వమువలె.

No. 1676. రామతారక శతకము.

RĀMATĀRAKAŚATAKAMU.

Substance, palm-leaf. Size $14\frac{1}{4}$ × $1\frac{1}{4}$ inches. Pages, 56. Lines, 5 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, bad and full of mistakes.

Begins on fol 65a of the manuscript described under No. 1507 ante.

Complete.

Same work as the above.

(వి-వి.)—

సమగ్రము. వ్రాతతిన్నదిగాదు. తప్పులున్నవి. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

పూర్వమువలె.

ఇందలి గ్రంథాంతరములను నెం 1507 దాన జూచునది.

No. 1677. రామతారక శతకము.

RĀMATĀRAKA ŚATAKAMU.

Substance, palm-leaf. Size, 15½ × 1¼ inches. Pages, 17. Lines, 5 and 6 on a page, Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Wants 13 pages in the middle. Otherwise complete.

Same work as the above.

(వి-వి.)—

సమగ్రము. కాని నడుమ 13 పత్రములు పోయినవి. కావున పద్యములు అనుపూర్వి, ఆద్యంతపూర్తి లేక యందముకులుగా ఉన్నవి. వ్రాఁత చక్కనిది. తప్పులున్నవి. శైథిల్యము గ్రంథపాతములుగలవు.

పూర్వమువోలె.

No. 1678. రామతారక శతకము.

RĀMATĀRAKA ŚATAKAMU.

Substance, palm-leaf. Size, 16½ × 1⅛ inches. Pages, 57. Lines, 4 on a page. Character, Telugu. Condition, much injured. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Complete.

Same work as the above.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁతచక్కనిది. తప్పులున్నవి. శైథిల్యము, గ్రంథపాతములు గలవు.

పూర్వమువోలె.

గ్రంథాంతమందీ వ్రాఁతగలదు :—

" విరోధికృత్ సంవత్సరం పెరట్టాశి నెల 17 వ తేది ఆదివారంనాడు అనూరాధానక్షత్రం ఈశుభ దినమందు రామతారకం రాశాది కుప్పా నాగేంద్రరా..... కుమారుడు అళఘురయ్య పుస్తకం."

No. 1679. రామలింగేశ్వర శతకము.

RĀMALIṄGEŚVARA ŚATAKAMU.

Substance, palm-leaf. Size, 15 × 1¼ inches. Pages, 34. Lines, 7 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, fair and free from mistakes.

Complete.

Same work as that described under R. No. 64.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁతచక్కనిది. తప్పులు లేవు. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

ఇది ఆర్. నెం 64 రున వర్ణితము.

గ్రంథాది నిట్లుగలదు :—

“ మల్లంపల్లి బుచ్చయశాస్త్రిగారి వద్దిర శ్రీకాళహస్తిలింగశతకమున్ను, రామలింగేశశతకమున్ను. ”

No. 1680. రామలింగేశ్వర శతకము.

RĀMALINGĒSVARA ŚATAKAMU.

Substance, palm-leaf. Size, 15⅞ × 1⅜ inches. Pages, 33. Lines, 6 on a page. Character, Telugu. Condition, Slightly injured. Appearance, old. Mode of writing, fair but full of mistakes.

Incomplete.

Same work as that described under R. No. 64.

(వి-వి.)

సమగ్రము. వ్రాఁతతిన్ననిది. తప్పులు హెచ్చు. శైథిల్యము గ్రంథపాతములు కలవు.

ఇది ఆర్. నెం 64 రున వర్ణితమైనది.

ఇందుతొలి 5 పద్యములు ‘ హేజీబు రామయ్య ’ కడమ పద్యములు ‘ కూచిమంచి కన్నయ ’ వ్రాసిరి.

తుదినిట్లున్నది :—“ నలసంవ్వత్సర ఆశ్వీజ శు 3 సోమవారం. రాజశ్రీ చల్లపల్లె లక్ష్మీపతి దసూ_రీనిశాసీ పెనుగొండనగరంవారు, ”

No. 1681. లక్ష్మీనారాయణశతకము.

LAKSMĪNĀRĀYANA ŚATAKAM.

Substance, paper. Size, 12⅝ × 8¼ inches. Pages, 16. Lines, 25 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, good but not free from mistakes.

Begins on fol. 14a of the manuscript described under No. 1471 ante.

Complete in 103 stanzas.

Written in praise of God Lakṣmīnārāyana worshipped at Nāgupallipuramu. The author was the son of Viṣapreggada Venkatayya and Jukkāmba and a disciple of Vādibhikara GōvindaDēsika.

Beginning :

శా. శ్రీనాథ్యకముఖీముఖాంబురుహ నేత్రీరత్న రత్నౌఘభా
రానీకద్యుతిభూషిత స్తనపటీరాద్యుల్ల సద్గంధరా
జీనవ్యాంక నికాయగాఢతర విస్ఫీతోరు సద్వృత్తి ల
క్ష్మీనారాయణ మీపదాబ్జములు నాచిత్తంబులోఁ గొల్చెదన్.

శా. శ్రీనిత్యోర్జిత నాగుపల్లి నగర శ్రేష్ఠోత్తమస్థాన ని
కేనత్యుత్తమరీతి వృత్తనికరంబే కాతుర ప్రాసప
ద్యానీకంబు శతంబుగూర్చెదఁ గృపాత్మా! మమ్ము రక్షింపు ల
క్ష్మీనారాయణ మీపదాబ్జములు నాచిత్తంబులోఁ గొల్చెదన్.

*　　　*　　　*

ఉ. భూనిత్య స్తుతవాదిభీకర కులాంభోరాశి తారాళిచే
తోనాథుండగు సత్కృపాత్ముఁడగు మద్గోవింద దేశేంద్రు భ
ద్రానూనాంకుశ పంకజాకరల సద్రమ్యాంఘ్రులందల్చి ల
క్ష్మీనారాయణ మీపదాబ్జములు నాచిత్తంబులోఁ గొల్చెదన్.

End :

శా. జ్ఞాని ప్రస్తుతిఁజెందు విస్సప్రెగడ స్ఫారాన్వయంబందుఁ దే
జోనిత్యత్వముగల్గు వేంకటయకున్ జుక్కాంబకున్ సూతి నా
ద్యానే సూరకవిన్ మిముం బొగడినాఁడన్ మమ్ము రక్షించు ల
క్ష్మీనారాయణ మీపదాబ్జములు నాచిత్తంబులోఁ గొల్చెదన్.

శా. ఆనీర ప్రభవప్రగాఢ్యముగ నిత్యాఖ్యన్ నవర్ణంబు ప్రా
సానీకంబుల నాగుపల్లి పురవాసావృత్తముల్ నూఱునీ
ధ్యానాత్మన్ రచియించి మీకొసఁగితిన్ ధర్మి మముం బ్రోవు ల
క్ష్మీనారాయణ మీపదాబ్జములు నాచిత్తంబులోఁ గొల్చెదన్.

(వి-వి.)—

సమగ్రము. 103 పద్యములున్నవి. వ్రాఁతమంచిది. తప్పులు చాలఁగానున్నవి. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

'లక్ష్మీనారాయణ మీపదాబ్జములు నాచిత్తంబులోఁ దల్చెదన్' అనిమకుటము గల యీ శార్దూల వృత్తశతకము నాగుపల్లి పురమున వెలసిన లక్ష్మీనారాయణస్వామి స్తుతిరూపముగా వాదిభీకరగోవిందదేశికుని శిష్యుఁడును విస్సాప్రెగ్గడ వెంకటయ్యకును, జుక్కాంబకును బుత్త్రుఁడును నగు సూరకవిచే రచింపఁబడినది.

ఇందలి గ్రంథాంతరములను నెం 1471 రున చూచునది.

No. 1682. లావణ్యసీమశతకము.

LĀVAṆYASĪMAŚATAKAMU.

Substance, paper. Size, 7⅜ × 6⅜ inches. Pages, 69. Lines, 17 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, fair but full of mistakes.

Begins on fol. 121 *a* of the Ms. described under No. 1486 ante.

Complete.

This is an erotic work expressing the feelings of a lover in separation, written by Pōlipeddi Venkaṭarāyakavi at the instance of Mākarāju Venkaṭa Perumāllarāju of Karvēṭinagara.

Beginning :

సీ. శ్రీమదఖండ లక్ష్మీప్రసన్నుఁడు మాక - రాట్కులాంభోధి కైరవహితుండు
సరసుఁడౌ వేంకటపెరుమాళ్ల రాజేంద్రుఁ-డొకనాఁడు కొలువున్నార్చుండినన్నుఁ
గని పోలిపెద్ది వేంకటరాయసుకవీంద్ర - రమ్మని ప్రేమమీఱంగఁ బురుష
విరహంబు శ్రీహరిస్మరణ శృంగారంబు - గను జమత్కృతి శతకంబొనర్పు
మనిన శారద నేకదంతుని నుతించి - నే రచించెదఁ బద్యము ల్కేర్చినటుల
నీదుకృపలేక కృతిఁజేయ నెవరికైన - వశమె శ్రీరామరామ లావణ్యసీమ.

సీ. ఆదికావ్యవివేకియై తగువాల్మీకి - నాగమశబ్ద విన్యాసు వ్యాసు
నఖిలసత్కవిహృదయప్రీతి భవభూతి - మహనీయకావ్య నిర్మాణు బాణు
నసమానశబ్ద శాస్త్రసముద్రు శివభద్రుఁ - గవిరాజిత విలాసుఁగాళిదాసు
భవఘోరతిమిర ప్రభారవిభారవి - సురుచిర సద్గుణస్తోము భీము
ననుదినంబును భక్తితో నభినుతించి - సకలజనములువిని సంతసమునఁజెలఁగ
సీసశతకంబొనర్చెదఁ జిత్తగింప - వలయు శ్రీరామరామ లావణ్యసీమ.

సీ.గీ. కాండ వాసిష్ఠశుకశౌనకాది వినుత - వినతనూత వాహనారూఢ విమలకరుణ
కరుణనీకృతినాథు దీర్ఘాయుఁజేయ - వలయు శ్రీరామరామ లావణ్యసీమ.

సీ.గీ. యొకరికవితంబుగని హేళనోక్తులాడు - కుకవిశుంఠల మూతిపైఁ గొట్టినటుల
నేనొనర్చెదఁ బద్యము ల్నీ దుకరుణ - వచ్చునటు రామరామ లావణ్యసీమ.

సీ. శ్రీకరంబుగఁ బ్రేమచే నాదుమననురా - నడచుకొన్నట్టి నీనాగరికము
వినయవివేక భావనలొప్పఁగందువ - మాటలాడెడు నెఱనీటుతనము
దర్పకశాస్త్రపద్ధతి మీఱి కళలంటి - సొక్కించునట్టి నీసోయగంబు
సరసత్వమున బంధసరణి గుర్తెఱిఁగి నక్క - రతులఁదేలించు నీరసికతయును
మదిని దలపోసి యితరరామలను రోసి - నేర్పు లెడఁజేసి కంటికి నిదురఁబాసి
మమతనినుడాసి యుండక మరునిగాసి - వశమఁటే రామరామ లావణ్యసీమ.

End :

సీ. భాస్కరవంశ దీపక యోగిబృందహృ - త్కమలమార్తాండ మంగళమునీకు
సకలసురాసుర సంసేవ్యపాదసా - రరశాయి సహజమంగళమునీకుఁ
గుజనగర్వ విఫాల నిజభక్తపరిపాల - కరుణాపయోధి మంగళమునీకుఁ
వార్ధివేంద్రలలామ ఫలదాయకాభీష్ట - గజరాజవరద మంగళమునీకు
ఘనసుగుణధామ ఘోరసంగ్రామభీమ - బుధజనస్తోమనవ్య సంపూర్ణకామ
పతితపావన కృతినామ భవవిరామ - వరచరిత రామరామ లావణ్యసీమ.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁతమంచిది. తప్పులున్నవి. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

'రామరామ లావణ్యసీమ' అనుమకుటముతో పురుషవిరహవర్ణ నాత్మకములగు సీసపద్యములుగల యీ శతకమును కార్వేటినగర ప్రభువగు మాకరాజు వెంకటపెరుమాళ్లరాజు ప్రేరణమున పోలిపెద్ది వెంకటరాయకవి రచియించెను. విప్రలంభ శృంగార వర్ణనాత్మక శతకముల కెల్లసిది మేలుబంతి.

ఇందలి గ్రంథాంతరములు నెం 1486 రున చూచునది.

No. 1683. లావణ్యసీమశతకము.

LĀVAṆYASĪMAŚATAKAMU.

Substance, paper. Size, 8 × 6¼ inches. Pages, 66. Lines, 19 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Begins on fol. 1 *a*. The other works herein are—Kaluvāyiśatakamu 35 *a*. Kāntālalamaśatakamu 676 *b*. Bhaḷirakarivelpaśatakamu 109 *a*. Kavicauḍappaśatakamu 137 a.

Complete.

Same work as the above.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁతమంచిది. తప్పులున్నవి. శైథిల్యము గ్రంథపాతములు లేవు. పాఠ భేదములు బంతులనడుమఁ జేర్పఁబడినవి.

పూర్వమువోలె.

ఇందలి గ్రంథాంతరములివి :—

35 *a* కలువాయి శతకము, 67 *b* కాంతాలలామ శతకము, 109 *a* భళిర కరివేల్ప శతకము, 137 *a* కవిచౌడప్ప శతకము.

No. 1684. రంగధామశతకము.

RANGADHĀMAŚATAKAMU.

Substance, palm-leaf. Size, 12 × 1¼ inches. Pages, 84. Lines, 6 on a page. Character, Telugu. Condition, much injured. Appearance, very old. Mode of writing, bad and not quite free from mistakes.

A work on morals.

Complete in 102 stanzas. The name of the author is not known.

Beginning :

సీ. శ్రీకాంత వక్షంబుఁ జేర్చి శేషునిమీఁద - నజునకుఁ బ్రత్యక్షమైన దేవ
తపమొనర్పఁగ మెచ్చి ధాతయిక్ష్వాకున - కొసఁగనె ? యోగ్య ? నున్న స్వామి
రఘుపతిదయ సేయ రావణానుజునిచే - కావేరినెలకొన్న దైవరాయ
విప్రనారాయణ విధుధర్మవర్మల - కభిమతంబు లొసంగునట్టి తండ్రి
భవదనుజ్ఞను మీపాదపద్మములకు - సీసశతకంబు నర్పింతుఁ జిత్తగింపు
భక్తమందార సంతతభవవిదూర - రమ్యశుభనామ ! కస్తూరిరంగధామ.!

సీ. ఫణికిరీట ప్రభామహితోత్తమాంగంబు - మంజులస్మిత ముఖమండలంబు
మకరకుండల రాజమాన కర్ణయుగంబు - కలితముక్తాహారకంబుగళము
శ్రీవత్సకౌస్తుభ శృంగారవక్షంబు - ఘనశంఖ చక్రాంక కరయుగంబు
చారుపీతాంబరోజ్జ్వల కటీభాగంబు - భాగీరథీసిక్త పదయుగంబు
నైన మీదివ్య రూపంబు ననుదినంబు - తలఁచి సేవింతు భావింతుఁదమినుతింతు
భక్తమందార సంతతభవవిదూర - రమ్యశుభనామ ! కస్తూరిరంగధామ.!

సీ. మంగళానిభవంతు మధుకైటభవిదార - జయజయఘన శంఖచక్రహస్త
శ్రీరస్తుసన్మౌని సేవితాంఘ్రిసరోజ - స్వస్త్యస్తు దేవతాసార్వభౌమ !
శుభమస్తు నీరదనిభదివ్యవిగ్రహ - విభవోస్తు త్రైలోక్యవినుతచరిత
కళ్యాణమస్తు శ్రీకాంతామనోహర - విజయోస్తు మీకునోభుజగయాన
పుండరీకాక్ష మముఁ బ్రోవు పూర్ణకృపను - శరణుశరణయ్య సాధుహృజ్జలజనిలయ
భక్తమందార సంతతభవవిదూర - రమ్యశుభనామ కస్తూరిరంగధామ.!

End :

సీ. ఒకముహూర్తము దాఁకనుండు జాజులతావి - యరజాముపిరజాజినటులమొల్ల
పొన్నలరెండు జాములుమల్లెల ? - కరవీరములను బొగడలనట్ల
కురువిందములనుండు నరపగల్వాసన - సంపెంగనొకనాడు సొంపుదనరు
సేవంతిసంపెంగ తావిరెణ్ణాళ్లుండు - దినములైదిటుఁ దావినెనయుమొగలి
విడదు కలిగొట్టు సురపొన్న విరుల నెపుడు - తనర నిట్టివి నీ కర్పితము లొనర్తు,
భక్తమందార సంతత భవవిదూర - రమ్యశుభనామ కస్తూరి రంగ ధామ,

(వి-వి.)—

సమగ్రము 102 పద్యము లున్నవి. వ్రాఁత మంచిదిగాదు. తప్పు లంతగా లేవు. కాని శైథిల్యము చాల హెచ్చు. కొన్ని యాకులు తునిఁగిపోయినవి.

లోకనీతిస్తుత్యాత్మకమయిన దీ ప్రశస్త సీసపద్య శతకము. దీనికి కర్త యెవరో తెలియదు.

No. 1685. మల్లెల రామలింగ శతకము.

MALLELA RĀMALINGA ŚATAKAMU.

Substance, palm-leaf. Size, 14 × 1¼ inches, Pages, 4 Lines, 6 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, good but full of mistakes.

Incomplete.

Contains only fifteen stanzas in Sīsa metre written in praise of Śiva. The name of the author is not known.

Beginning :

సీ. దేవుండు రుద్రుఁడని తెలియక హరి యజుల్-పోరుచుండునపుడు హరుఁడువచ్చి
ఉరులింగమై నిల్చి గురుతెంచెఁ బ్రాణముల్-తెలివంది తుదమొదల్ తెలియఁజూని
హరి పందియై భూమి యరసి కానఁగలేక-యొగివచ్చి శివచింతఁ దగులఁబడిరి
హంసయై యాబ్రహ్మ యాకసంబున కేఁగి-కనలేక గేదంగి ఘనతఁ దెచ్చె
తప్పుసాక్షుఁబలిక్న ధాత కపుడు-శాపమిడితివి గుడిపూజ చెల్లదనుచు
భక్తజనసంగ భక్తుల ప్రాణలింగ-రక్తియలరంగ మల్లెల రామలింగ!

End:

సీ. ధర్మంబులేమాయె ధరలోన దఱచుగాఁ-గర్మంబు లధికమై కానఁబడియె
వర్ణంబులెల్ల నవర్ణంబులైతోఁచె-వర్ణహీనఁబు సువర్ణమయ్యె
శివ పురాణంబులు చెవికింపుగావయ్యె-చచ్చువారి కథలు మెచ్చులయ్యె
వెలయ పిండికూర వేల్పులు ఘనమయ్యె-భర్గు నామంబులు పలుచనయ్యె
కల్లయుగము గాన కర్మలైరి? . . . .
భక్తజనసంగ భక్తుల ప్రాణలింగ-రక్తియలరంగ మల్లెల రామలింగ!

(వి-వి)—

అసమగ్రము. 15 పద్యములు మాత్రమే ఉన్నవి. వ్రాఁత తిన్ననిది. తప్పులు హెచ్చు. గ్రంథపాతములు గలవు.

శివస్తుతిరూపమయిన దీ సీసశతకము. దీనికి కర్త యెవరో తెలియరాదు.

No. 1686. రఘురామాక్షర మాలిక.

RAGHURĀMĀKṢARAMĀLIKA.

Substance, palm-leaf. Size, 12 × 1⅛ inches. Pages, 4. Lines, 4 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, fair but not quite free from mistakes.

Begins on fol. 7. The other work herein is Rāmākṣaramālika 1 a. Incomplete.

Written in praise of Sri Rama. The name of the author is not known. The stanzas are so composed in the 'antadi' style, in which letters from 'ka' to 'kṣa' are made the first letters of the stanzas while the last letter of the preceding stanza is made the first letter of the succeeding stanza.

Beginning:

క. కరముల శరకార్ముకములు-సురవైన బలు కెంపులాళి యుత్తమహేమాం
ఖరము కటిస్థలి-రాజిలు-నరవర రఘురామ యత్రి నయనజరేఖా.

క. ఖలులఁ గూడక యితరుల-చెలులఁ రమియింపఁబోక శ్రీహరి నీవే
కలవని నినుఁ దలఁచుట ఘన-మిలపై రఘురామ ఖేచరేశ్వర భోగా!

క. గతిలేనివాని బ్రదుకును-పతిలేని గృహంబు నీవి చాలని కొలువుఁ
మతిలేని చదువు వృథయగుఁ-గృతిపతి రఘురామ యర్ధి గీర్వాణాఘా!

End:

క. జాజా యను వర్ణముపై-రాజిలఁ బద్దునఁ జరించు రసికుఁడు ఘనుఁడం
భోజాక్ష కోటి రవిసమ-తేజా రఘురామ నిరతనుతకంచా?

(వి-వి)—

ఆసమగ్రము—వ్రాఁత యొకమాదిరిగా నున్నది. తప్పులు గలవు. శైథిల్యము గ్రంథపాతములు గలవు.

కకారాది క్షకారాంతమగు వర్ణములు పద్యాద్యక్షరములుగాను, పూర్వపదాంత్యాక్షర ముత్తర పద్యాద్యక్షరముగాను వచ్చునట్లు కందపద్యములందు రచింపఁబడిన శ్రీరామస్తుతి యిది. ఇట్టి రచన 'అంతాది' యనఁబడును.

No. 1687. రామాక్షరమాలిక.

RĀMĀKṢARAMĀLIKA.

Substance, palm-leaf. Size, 12 × 1⅛ inches. Pages, 12. Lines, 4 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance old. Mode of writing, fair but not free from mistakes.

Begins on fol. 1 *a* of the Ms. described under No. 1686 ante.
Complete.

Written in praise of Sri Rāma. in the 'antadi' style. The name of the author is not known.

Beginning :

క. శ్రీకర సీతావల్లభ-రాకాధవళాంశువదన రాజిత సదనా
మీకే నక్షరమాలిక-ప్రాకటముగ విన్నవింతు భావజ జనకా!

క. కనకాంశుకధర నిర్మల-ఘనరత్న కిరీట విజిత కఠిన నిశాటా
అనఘునిఁగా ననుఁబ్రోవుము-వనదాంచిత తనుమయూఖ వరశితవిశిఖా.

క. ఖరదూషణ సంహారక-హరిభామావినుతనామ యాహవభీమా
కరుణింపుము రఘురామా-భరతాద్యనుజానురాగ పాలితయాగా.

End :

క. క్షమతో నిత్యము మీపద-కమలము లర్చించునట్టి ఘనసౌభాగ్యం
బమరఁగ నా కొనఁగూర్చుము-అమరార్చిత రామచంద్ర అర్కకులేంద్రా!

(వి-వి)—

సమగ్రము. వ్రాఁత యొకమాదిరిగా నున్నది. తప్పు లంతగా లేవు. శైథిల్యము గ్రంథపాతములు గలవు.

కకారాది క్షకారాంతమగు వర్ణములు పద్యాద్యక్షరములుగాఁ బూర్వపద్యాంత్యాక్షర ముత్తరపద్యాద్యక్షరముగా వచ్చునట్లు కందపద్యములందు రచింపఁబడిన శ్రీరామస్తుతి యిది. ఇట్టి రచన 'యంతాది' యనఁబడును. కర్తపేరెఱుఁగరాదు.

ఇందలి గ్రంథాంతరము నెం 1686 రు చూచునది.

No. 1688. రాజగోపాలశతకము.

RĀJAGŌPĀLAŚATAKAMU.

Substance, paper, Size, 14¼ × 9⅝ inches. Pages, 4. Lines, 22 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, bad and full of mistakes.

Begins on fol. 326 *b*. The other works herein are Cikitsāsārasangrahamu 1 *a*. Balarāmacaritra 250 *a*. Caturvaṭikāmāhātmyamu 282 *a*. Sankīrnaviṣayamu 325. Āñjanēyaśatakamu 332. Vēnkaṭaśailanāyakaśatakamu 334 *a*.

Incomplete.

Contains only 7 stanzas expressing the feelings of a lady separated from her lover. God Rājagōpālaswāmi worshipped at Tāḍimaḷḷa is made the hero. The name of the author is not known.

Beginning:

సీ. కమలాక్షి నామీఁదఁ గరుణమాటలుమాని - మోహితురాలౌచు మ్రొక్కెనయ్య
వెలఁది నీ పైభ్రాంతి విస్తరించుచునుండి - విరహాగ్ని చేతనే. విసికెనయ్య
పట్టెమంచముమీఁదఁ బవళించినగాని నిద్ర - రాదంచు నిన్నెదుర్చూచెనయ్య
తడవాయె నిద్దుర తాళలేననుగాని - పనిచెప్పి నన్నిప్డు పంపెనయ్య
కమలనాభుండ నామీఁధఁ గాకవలదు - ఆమెతో నేను నేమనియందునయ్య
తరుణి నాయూరి పేర్వీను తాడిమళ్ల - రాజగోపాలుఁడందురే రమణినన్ను.

End:

సీ. సన్నజాజులు సొగసన్నియన్నవిగాని - పతి నన్ను విడనాడెఁ బల్కరమ్మ
తళుకు చీరలుగట్టి తొలకరి మెఱుపువలె - ఉండునోవాని దయిందురాదు
వనితరో నాయేడు వారాలసొమ్ములు - బరిణవిప్పేందుకు భ్రాంతిరాదు
ఆభరణ భూషితాలంకారిమైవున్న - ఫలమేమి కృష్ణుఁడు పారిపోఁగ
ఎన్నిసొమ్ములుఁ గలిగున్న నేమిఫలము - కలికి కృష్ణుఁడు వచ్చుటగాదెసొమ్ము
తరుణి నాయూరిపేర్వీను తాడిమళ్ల - రాజగోపాలుఁ డందురేరమణినన్ను.

(వి.వి.).—

అసమగ్రము. 7 పద్యము లొకవరుసను, 6 పద్యము లొకవరుసను, 326*a* నుండి, 328*a* నుండి, రెండేసి పుటలలోఁ గలవు. వ్రాఁత మంచిదిగాదు. తప్పులు హెచ్చు. శైథిల్యము గలదు. గ్రంథపాతములు లేవు.

తాడిమళ్ల రాజగోపాలస్వామి శృంగార నాయకుఁడుగా సీ శృంగార సీసపద్య శతకము, స్త్రీ విరహవేదనా వర్ణనాత్మకము రచింపఁబడినది. కర్త పేరెఱుఁగరాదు.

ఇందీ గ్రంథాంతరము లున్నవి.

1*a* చికిత్సాసార సంగ్రహము, 250*a* బలరామ చరిత్ర, 282*a* చతుర్వాటికా మాహాత్మ్యము ; 325 సంకీర్ణ విషయము, 332*a* ఆంజనేయశతకము, 334*a* వేంకట శైలనాయక శతకము.

No. 1689. రాజగోపాలశతకము.

RĀJAGŌPĀLAŚATAKAMU.

Substance, palm-leaf. Size, $14\frac{1}{2} \times 1\frac{1}{4}$ inches. Pages, 34. Lines, 7 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, bad and not free from mistakes.

Complete in 103 stanzas.

Written in praise of God Rājagōpālaswāmi worshipped at Unnava in Guntur district. The name of the author is not known.

Beginning:

సీ. శ్రీకరనిలయమై చెన్నొందు యుష్మత్ప్ర - సామృతవృష్టిచే నంకురించి
సత్పద సందర్భ సరసవాఙ్మహనీయ - శాఖోపశాఖలచాయ
.... కృద్బహుమాన - పరిఫుల్ల సుమములఁ బరిమళించి
యలరుచు నుండెడు నస్మన్మహాభాగ - ధేయసారస్వత దివిజతరువు
నందు సత్ఫలముదయంబు నొందుకొఱకు - సముచితమ్ముగ సీస శతమురచింతు
సురుచిరాకార ఉన్నవపురవిహార - రాజగోపాల రాధామనోజఖేల!

సీ. బృందావనంబులో బిబ్బోకవతుల పైఁ - గూర్మిచే మరుకేళిఁ గూడికూడి
కరుణతోఁ గుబ్జను గైకొని రతిలీల - నలువరించిన భంజలవు మెఱసి?
నవరసాలంకార కవివరప్రోక్త ప్ర - బంధాభినుతి చేతఁ బరిఢవిల్లి
కృపఁజూచి నావంటి కించిజ్జ్ఞుఁ డొనరించు - శతకము గొమ్ము శాశ్వతముగాను
నిన్నువర్ణింప శేషాహినీరజాత సంభవభవాదులకునైన శక్యమగునె.

End:

సీ. నాలుక! కేశవ నామము నొడువుము - చిత్తమాహరిమీఁద చింతనిలుపు!
పాణియుగంబ శ్రీపతి పూజసేయుము - కర్ణద్వయమ విష్ణు కథలు వినుము
పదయుగ శ్రీధర భవనంబు వలగొను - నయనయుగ్మ యదునాథుఁజూడు
నాసాపుటమ జగన్నాయక శ్రీపాద - తులసినాఘ్రాణించు మలరననుచు
నవయవంబుల మనవిగా నడుగుకొంటి - విన్నపము లెంతొ చేసియు వేడుకొంటి.

సీ. శ్రీరాజగోపాల శేఖరవరమహా - న్నతగోపురంబు వున్నవపురంబు
సర్వంసహా చక్రసంచరద్భారతీ - నాట్యరంగంబు వున్నవపురంబు
కామితాఖిల వస్తుకల్పనా రుచిరాబ్ధి - నవగోపురంబు వున్నవపురంబు
సలలిత నిర్మల సలిలధారా పూర - నలినాకరంబు వున్నవపురంబు
నవనిధి శ్రీకరంబు వున్నవపురంబు - నవ్యశోభాకరంబు వున్నవపురంబు
నగరరాడ్భూషణంబు వున్నవపురంబు - సరసఖస్థావరంబు వున్నవపురంబు.

క. శ్రీరమణీ కుచకుంభత - టీరమ్యకురంగ మదపటీరసుగంధ
వ్యారోపిత వక్షస్స్థల - గోరాట్పరిపాల రాజగోపాల హరీ!

(వి.వి.)—

సమగ్రము. 103 పద్యములున్నవి. వ్రాఁత మంచిదిగాదు. తప్పులున్నవి. శైథిల్యము గ్రంథపాతములు గలవు.

'సురుచిరాకార యున్నవపురవిహార! రాజగోపాల రాధామనోజఖేల' అని మకుటముగల యీ సీసపద్య శతకము గుంటూరు మండలమునఁగల యున్నవగ్రామమున వెలసిన రాజగోపాలస్వామి స్తుతి రూపముగా రచితము - కర్తపేరెఱుఁగరాదు.

No. 1690. రాజమహేంద్రవరశ్యామలాంబాశతకము.

RĀJAMAHĒNDRAVARAŚYĀMALĀMBĀŚATAKAMU.

Substance, palm-leaf. Size, $14\frac{3}{8} \times 1\frac{3}{8}$ inches. Pages, 32. Lines, 7 on a page. Character, Telugu. Condition, injured. Appearance, very old. Mode of writing good, but not free from mistakes.

Complete in 100 stanzas.

Same work as that described under No. 1617 ante.

(వి.వి.)—

సమగ్రము 100 పద్యములున్నవి. వ్రాఁత తిన్ననిది. తప్పులున్నవి. శైథిల్యము గ్రంథపాతములు హెచ్చుగా గలవు.

నె 1671 రు నవర్ణితము.

No. 1691. రాజలింగశతకము.

RĀJALINGAŚATAKAMU.

Substance, palm-leaf. Size, $14\frac{3}{8} \times 1\frac{1}{2}$ inches. Pages, 38. Lines, 6 and 7 on a page. Character, Telugu. Condition, much injured. Appearance, old.

Begins on fol. 1*a*. The other work herein is Saṅgamēśvaraśatakakamu 21*a*.

Complete.

Written in praise of **Rājalinga** (Śiva) worshipped **at** Banda. **The** name of the author is Narasimhaya.

Beginning :

సీ. శ్రీగురుమూర్తి సంసేవకత్వములేని - మనుజుండు మనుజుఁడేమహిని నెందు
హరినామకీర్తన లభ్యసింపగలేని - మనుజుండు మనుజుఁడే మహిని నెందు
నవరసాలంకార నయమెఱుంగనియట్టి - మనుజుండు మనుజుఁడే మహిని నెందు
సత్యంబుదయయును శాంతంబుగొనలేని - మనుజుండు మనుజుఁడే మహిని నెందు
అనుచు రచియింతుఁబచరింతు నభినుతింతు - హర్షమొనరింతు నరసింహయాఖ్యుఁ
[గాంతుఁ
కృతిసమర్పింతు నీకృపాదృష్టిగలుగ - భూనుతవిలాస శ్రీబందపురనివాస
రాజఖండోత్తమాంగ శ్రీరాజలింగ !.

End :

సీ. శ్రీకరంబుగ నరసింహునిశతకంబు - సాకల్యముగ విని చదివిరేని
నీతియుజాతియు నిర్మలఖ్యాతియు - విద్యయుబుద్ధియు వితరణంబు
శాంతంబు సౌఖ్యంబు శమదమాదిగుణంబు - మాన్యతగల సహజన్యవృద్ధి
గలిగివిలసిల్లు నయ్యయికాలములను - తారకంబయి యాచంద్రతారకముగ
భూనుతవిలాస శ్రీబందపురనివాస - రాజఖండోత్తమాంగ శ్రీరాజలింగ !.

(వి-వి.)—

“ భూనుతవిలాస శ్రీబందపురనివాస ! రాజఖండోత్తమాంగ శ్రీరాజలింగ ” అను మకుటముతో ముగియు నీ సీసపద్యశతకము శివస్తుతిలోకనీత్యాత్మకము. గ్రంథకర్త నరసింహయ. “ బంద ” గ్రామమున వెలసిన రాజలింగస్వామి పేర నిది గలదు.

గ్రంథాంతమున ‘ భూసురోల్లాస అంగరపురనివాస ! కరతలకురంగభస్మాంగ ! కణ్వలింగ ! ’ అని మకుటముగల పద్యములు నాలుగును, ‘ రక్తియలరంగ మల్లెలగామ లింగ ’ అని మకుటముగల పద్య మొకటియు, ‘ అన్నదేవపురవాస మహేశ్వర సంగ మేశ్వరా ’ అని మకుటముగల పద్యములు పదియు గలవు.

గ్రంథాంతమున ప్రతి విలేఖకుడిట్లు వ్రాసికొన్నాడు :—

“ ఈశ్వరనామ సంవత్సర చైత్ర బ॥ ౮ బుధవారం భట్టిపోలు వెంకటనర్సు రాజలింగశతకం సంపూర్ణంగా వ్రాసెను. ”

No. 1692. రాజలింగశతకము.

RĀJALINGAŚATAKAMU.

Substance, palm-leaf. Size, $14\frac{1}{4} \times 1\frac{3}{8}$ inches. Pages, 26. Lines, 6 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, bad and full of mistakes.

Incomplete. Contains 80 stanzas.

The feelings of a woman in separation from her lover are described herein. Rājalingaswāmi worshipped at Mācarla in Palnāṭisīma is made the hero. The name of the author is not known.

Beginning :

సీ. శ్రీనీలకంఠుఁడా శీతాంశుముఖిఁజేరి - తలఁపఁడ నన్నింత తలిరుబోఁడి
ఏమందువెట్టెనో యింతినావిభునికి - సుదతిరో నా మోముఁజూడఁడాయె
కడలేని విరహాగ్నికాక యగ్గలమాయె - నిమిషమేడాయె నే నీలవేణి
భావజన్మునిపుష్పబాణముల్ తఱచాయె - నెంతనిర్దయుఁడాయె నెన్నుకాఁడు
జాగుసేయంగ నేటికే సన్నుతాంగి - మగువనీమేలునెంతైన మఱవనేను
వనితనీవేఁగి మాచర్లవాసుఁడయిన - రాజలింగంబుఁదేఁగదే రాజవదన !.

End :

సీ. మేఘుండువర్షింపమేదినీస్థలినెల్ల - పరగంగసస్యముల్ పండినట్లు
భానుండువుదయించి పంకజాళికినెల్ల - నురుతర సంతోష మొసఁగినట్లు
అమృతాంశుఁడుదయించి యలచకోరాళికి - వెలయంగ విందుగావించినట్లు
అత్యంతదారిద్రుఁడగు వానికవనిపై - దొడ్డనిక్షేపంబు దొరకినట్లు

ప్రాణనాథుండు ననుఁగూడిపెరిణమింప - జేసితివి మేలు భళిభళి చెలియనీవు
వనిత . . . .
. . . .

సీ. కంబుసన్నిభమైన కంఠకోణముగప్ప - నింద్రనీలచ్ఛాయ లీనుచుండు
ముదురు కెంజడలలో మూఁడు మార్గంబుల . . . . . .
నిండుగొలువుండు మాచర్ల నిలయుఁడెలమి - నన్నుఁగరుణించుఁ బార్వతీనాయ
[కుండు
రాజలింగంబుఁదేఁగదే రాజవదన !.

(వి-వి.)—

అసమగ్రము. 80 పద్యములున్నవి. వ్రాఁత మంచిదిగాదు. తప్పులు హెచ్చు. శైథిల్యములేదు. గ్రంథపాతములు లేవు.

పల్నాటి సీమలోని మాచెర్లలో వెలసిన రాజలింగస్వామి శృంగారనాయకుఁడుగా స్త్రీ విరహ వర్ణనాత్మకముగా నీ శతకము రచింపఁబడినది. కర్తపేరెఱుఁగరాదు.

No. 1693. లక్ష్మీనారాయణశతకము.

LAKṢMĪNĀRĀYAṆAŚATAKAMU.

Substance, palm-leaf. Size, 15 × 1⅛ inches. Pages, 32. Lines, 5 on a page. Character, Telugu. Condition, fair. Appearance, not old. Mode of writing, good and almost free from mistakes.

Complete.

Same work as that described under No. 1681 ante. Date of transcription— Begun on Monday the first day of the dark fortnight in the lunar month of Māgha of the year Vijaya.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత చక్కనిది. తప్పులంతగా లేవు. శైథిల్యము, గ్రంథపాతములు లేవు.

ఇది నెం 1681 రున వర్ణితమే.

గ్రంథాంతమం దీవ్రాఁతగలదు :—

“ విజయనామ సంవత్సర మాఘ బ॥ ౧ సోమవారం లగాయతు ఈ బ॥ 3 బుధవారం వరకు కాకులపాటి లక్ష్మీపతి వ్రాసెను. లక్ష్మీనారాయణశతకం సంపూర్ణం. ”

No. 1694. లీలానందసర్వేశ్వరశతకము.

LĪLĀNANDAŚARVĒŚVARA ŚATAKAMU.

Substance, palm-leaf. Size, 13⅜ × 1¼ inches. Pages, 17. Lines, 5 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, good but full of mistakes.

Contains only 50 Verses.

Written in praise of God Siva. This work is also known as Sarvēśvaraśatakamu. The name of the author is not found in this work. But Yathāvākkula Annayya is popularly known as the author.

Beginning :

శా. శ్రీసర్వేశ్వరుఁగా సదాశివునిఁగాఁ జిద్రూపునింగా నిరా
భాసాఖ్యాతునిఁగా నిరంజన పరబ్రహ్మంబుగా బ్రహ్మవి
ద్యాసారాంగునిఁగా నిరంతరము నే ధ్యానింతు హృత్పద్మపీ
ఠాసీనస్థిరుఁగా గురుప్రభుని లీలానందసర్వేశ్వరా !.

End :

శా. అంతర్మధ్యసబాహ్యలక్ష్య త్రివిధాకారంబులన్ ఖేచరీ
ప్రాంతంబైపిలసిల్లునందునను మధ్యాబాహ్యముల్ రెండు న
శ్యంతంబెన్న నిరర్థకంబగును నంతఃఖేచరీముద్ర స
ర్వాంతర్యామి యనం బ్రసిద్ధియగు లీలానందసర్వేశ్వరా !.

(వి-వి.)—

అసమగ్రము. 50 పద్యములు మాత్రమే కలవు. వ్రాఁత తిన్ననిదే కాని తప్పులు హెచ్చు.

'లీలానందసర్వేశ్వరా !' అని మకుటముగల యీ శతకము, సర్వేశ్వర శతకమని ప్రసిద్ధిగన్నది. ఇది శివస్తుత్యాత్మకము. అసమగ్రముగానుండుటచే నిందు గ్రంథకర్త పేరుగానరాకున్నదిగాని యథావాక్కుల అన్నమయ్య దీనికిఁ గర్త.

No. 1695. వరాహనరసింహశతకము.

VARĀHANARASIMHAŚATAKAMU.

Substance, palm-leaf. Size, 17 × 1¼ inches. Pages, 12. Lines, 7 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, good but full of mistakes.

Contains only 43 stanzas.

The feelings of a lady who has been separated from her lover are expressed in this work. God Varāhanarasimha worshipped at Simhādripura is made the hero. The name of the author is not known,

Beginning:

సీ. శ్రీలక్ష్మి వల్లభు చిత్తంబు రంజిల్ల నతనితోఁ దగుమాట లాడరమ్మ
కాయంబులొక్కటై కలసియుండెడి మీకు నలుకలేమిటి కని యడుగరమ్మ
ఓర్వఁజాలనియట్టి యువిదలేమన్నను జెవిఁబెట్టవలదని చెప్పరమ్మ
నన్నెడఁబాసేది న్యాయంబుగాదని చెల్లఁబో విన్నపం సేయరమ్మ
చెలులుచలపట్టి వాన్నెడఁజేసిరమ్మ దానితోఁగూడి నాపొందుఁదలఁపడమ్మ
అతివనీవేఁగి నేఁడు సింహాద్రినున్న వరహనరసింహుఁదేఁగదే వారిజాక్షి !

End:

సీ. మనసిచ్చి చెలులతో మాటాడఁగూడదే పువ్వులు ముడుచుకో బుద్ధిగాదు
కర్పూరవిడెముపై కాంక్షయించుకలేదు సన్నవల్వలుగట్ట సైఁపరాదు
శ్రీగంధమలఁదుకో చిత్తంబు గొల్పదు మరునీటు దిద్దుకో మనసురాదు
విరుల పానుపుపయి నిదుర కంటికినిరాదు వీణపాటలు విన వేడ్కగాదు
పతిని నెడఁబాసినది యెట్లుబ్రదుకుకొమ్మ ఏమిసేయుదు మోహంబు హెచ్చెనమ్మ
అతివనీవేఁగి

అసమగ్రము. 43 పద్యము లున్నవి. వ్రాఁత చక్కనిదిగాని తప్పులు హెచ్చు. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

సింహాద్రి వరాహనరసింహ స్వామి శృంగారనాయకుఁడుగా, స్త్రీ విరహావర్ణనాత్మకమయి యీ శృంగార సీస శతకమున్నది. గ్రంథకర్త పేరెఱుఁగరాదు.

No. 1696. వరాహనరసింహశతకము.

VARĀHANARASIMHAŚATAKAMU.

Substance, palm-leaf. Size, $17\frac{1}{4} \times 1\frac{1}{8}$ inches. Pages, 36. Lines, 5 and 6 on a page. Character, Telugu. Condition, much injured. Appearance, old. Mode of writing, good but full of mistakes.

Incomplete.

Contains only 95 stanzas. in Sīsa metre written in praise of God Narasimha worshipped at Simhādri. The name of the author is not known.

Beginning:

సీ. శ్రీలక్ష్మి వల్లభు చిత్తము రంజిల్ల నతనితోఁ దగుమాట లాడరమ్మ
కాయంబులొక్కటై కలసియుండెడి మాకు నలుకలేమిటి కని యడుగరమ్మ
ఓర్వజాలనియట్టి యువిదలేమన్నను చెవిఁబెట్టవలదని చెప్పరమ్మ
నన్నెడబాసేది న్యాయంబుగాదని చల్లగా విన్నపం శాయరమ్మ
చెలులుచలపట్టి వాన్నెడ చేసిరమ్మ దానితోగూడి నాపొంగు దలచదమ్మ
అతివ నీవేగి నేఁడు సింహాద్రినున్న వరహనరసింహుఁదేఁగదే వారిజాక్షి !

End:

సీ. వానిరాకకుఁ దలవాకిట నిలుచుండి రెప్పవెయ్యక చూతు రేయుఁబగలు
బడలిక నొకవేళఁ బవళించఁబోయితే కుసుమవిల్తునిచేత గుండెదిగులు
చెలికాని ననునైడ చేసినయట్టి యా యువిదకు నేఁడునా యుసురుదగులు
కన్నెపాయమునాఁడు కలసినన్నంటిన వెన్నుఁడుచేసేతఁ గొన్నివగలు
పోయిరారమ్మ నేఁడెంత ప్రొద్దుకైన సఖునిఁజూడక నామనసు చల్లఁగాదు
అతివ నీవేఁగి నేఁడు సింహాద్రినున్న వరహానరసింహుఁ దేఁగదే వారిజాక్షి !

సీ. రమణి నీలావృత ? కెంపులిచ్చేఁగాని పణఁతినీ పాలిండ్లు పట్టనియవె
కుందనము చెక్కిన కుంకెన లిచ్చేను కూర్చుండ నియ్యవే కుసుమగంధి
పచ్చలుదాపిన పతకంబు లిచ్చేను పడుకుండనియ్యవే పద్మగంధ
ముత్యాలుచెక్కిన నత్తు నీకిచ్చేను ముద్దాడనియ్యవే మోహనాంగి
బంటుపంతంబు లేలనో భామనీకు నేఁడునీతోడ నవ్విన నేరమటవె
అతివ నీవేఁగి నేఁడు సింహాద్రినున్న వరహానరసింహుఁ దేఁగదే వారిజాక్షి !

(వి-వి.)—

అసమగ్రము. 95 పద్యము లున్నవి. వ్రాఁత మంచిది. తప్పులు హెచ్చు. శైథిల్యము గ్రంథపాతములు చాలఁ గలవు.

స్త్రీ విరహవర్ణనాత్మకమయిన యీ నీరస సీసపద్య శతకము సింహాద్రి నరసింహ స్వామి పయి రచింపఁబడినది. కర్త పేరెఱుఁగరాదు. తుది పద్యము పురుష విరహ వర్ణనాత్మకముగా నున్నది. కాన అది శతకముతో సంబంధపడదు.

No. 1697. విశ్వతుండశతకము.

VIŚVATUNDAŚATAKAMU.

Substance, palm-leaf. Size, 6 × 1⅛ inches. Pages, 74. Lines, 4 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, and too full of mistakes.

Contains only 46 verses.

Written in praise of God Vīranārāyaṇa, worshipped at Kolanupāka. Sanjīvarāya of Rāvūru is the author.

Beginning:

సీ. దండ ముద్దండ కోదండ సంభరణవేదండ శుండాభదోర్దండ నీకు
అంజలి కుంజర పుంజరాడ్భంజన పంజరా యితపాద కంజనీకు
సాష్టాంగము కుచేలయుతి ముష్టివిభ్రష్ట . . . . నీకు
కేళీద్భుకింకర కిల్బిషతృణగుల్మ భీమజాలోల్ముక నామ నీకు

శరణుశరణాగతైక సంభరణనీకు సురవిరోధి వరూధి నీఖరకుటభర ?
కుటిలపటుతర కుట్టాకకోలనుపాక వీరనారాయణ ముకుంద విశ్వంతుంద !

End:

సీ. వేసము చక్కఁగా వించితత్త్రభూ రుహము సారోహించి రోసగించి
బిట్టుధట్టించి గుబేల ననుడికి . . . .

*　　*　　*　　*

క్రూరదానవ హృచ్ఛ్యాక కొలనుపాక వీరనారాయణ ముకుంద విశ్వతుంద !

(వి-వి.)—

అసమగ్రము. 46 పద్యము లున్నవి. వ్రాఁత మంచిదిగాదు. తప్పులు కుప్ప. శైథిల్యము గ్రంథపాతములు గలవు.

'కొలనుపాక ! వీరనారాయణ ముకుంద విశ్వతుంద' అని మకుటముగల యీ ప్రశస్త సీస శతకము రావూరి సంజీవరాయ కవి రచించినది. ఇందలి సీసములు గుసగుసీసములు. కొలనుపాక నైజాం రాజ్యమున నున్నది.

No. 1698. వీరకాళికాంబా శతకము.

VĪRAKĀḶIKĀMBĀ SATAKAMU.

Substance paper, Size, $10\frac{1}{4} \times 7\frac{1}{2}$ inches. Pages, 57. Lines20 on a page. Character Telugu Condition, slightly, injured. Appearance old. Mode of writing, bad and full of mistakes,

Begins on fol. 1a. of the MS. described under No. 1655 ante. Incomplete.

Contains 482 stanzas in ātaveladi metre written on morals. Philosophy and yoga. The name of the author is not known.

Beginning.

ఆ. ఈ నీతి దెలియక యీాడు జోడైనరులు - కాడుపడిరి కాన కలహములను
మర్మంబు దెలియక మానునాకలహంబు - కాళికాంబ వీరకాళికాంబ.

ఆ. తన్నుగాదని మనను తగిలియుండుట సిద్ధి - అతని మహత్తైని ఆత్మమలచి
మాహాత్మ్యలకుగాకమర్మంబు దెలుసునా - కాళికాంబ వీరకాళికాంబ.

ఆ. మనసుమనసునజూచి మనసు మాయనితెలిసి - మనసులోని మనసు మచ్చ
[రించి.
కొచ్చరిక ఉండెనా అచ్చోట కనుమను - కాళికాంబ వీరకాళి కాంబ.

End.

గీ. సవ్యాపసవ్యమల్ సాధించితేకాని - భేదించికుండలిని పెనగలేఁడు
ఉండఁజూచి బ్రహ్మయునికి స్థానముగనుడి - కాళికాంబ వీరకాళికాంబ.

గీ. ఎదురు ఎవరులేరు పదరక పైకెక్కి - చదరంగ మాడరా నిదురపోక
కుదురు బొర్లించరా కుండలిని జుట్టుకొని - కాళికాంబ వీరకాళికాంబ.

(వి.వి.).—

అసమగ్రహము. 482 పద్యములున్నవి. వ్రాఁతమంచిదిగాదు. తప్పుల మయము, శైథిల్యము హెచ్చు. గ్రంథ పాతములున్నవి.

కాళికాంబ వీరకాళికాంబ అని మకుటముగల యాటవెలది పద్యము లివి వేమన పద్యములఁ బోలినవి. ఇందు పద్యరచన ఛందోదోష మయముగా నున్నది. నీతి వేదాంత యోగవిషయ ప్రతి పాదకములుగా నిందలి పద్యములున్నవి. కర్త పేరెఱుఁగ రాదు.

ఇందలి గ్రంథాంతరములకు 1655 చూచునది.

No. 1699. వీరభద్ర శతకము.

VIRABHADRA ŚATAKAMU.

Substance, palm-leaf, Size, 15 × 1¼ inches. Pages, 23. Lines, 5 on a page. Character, Telugu. Condition injured. Appearance, old. Mode of writing, good but not free from mistakes.

Incomplete.

Contains only 76 stanzas written in praise of Virabhadra, worshipped at Tāḍavāya.

Beginning.

శా. శ్రీ విద్యాది సమస్త భాగ్య కలిత శ్రీ భద్ర కాళీ మృగా
క్షీవజ్రాంబుజరాగ ముఖ్యమణి రాజీ మాలికా దీప్తిరే
ఖావిస్ఫారపయోధర ద్వయ ల సత్కాశ్మీరపాటీరము
ద్రావవక్షస్స్థల వీరభద్ర వరభద్రా భద్రకాళీశ్వరా!

శా. త్వష్టారా జార్చిత తాండవాయపురధామా పద్యముల్ మీకు వి
స్ఫారాత్మన్ శతకంబు నేర్చిన క్రియన్ భక్తిన్ రచింతున్ మహా
కారుణ్యంబునఁ జిత్తగింపఁ గదవే క్రవ్యాద్విపత్త్రాణహృ
ద్వారి ప్రోద్భవ వీరభద్ర వరభద్రా భద్రకాళీశ్వరా!

End.

చ. కుతలంబందును విప్రసాక్షిు బలిమింగొన్నట్టి పాపాత్ములు
ధృత మార్తాండతనూజు ముందుబలవద్బాధాళి చేతన్ ఘోర
చ్యుతముల్ నెందిపునర్భవంబు లతినీచ గ్రామ భూదారసం.
తతులైయుందురు వీరభద్ర వరభద్రా భద్రకాళీశ్వరా !

(వి.వి.).—

అసమగ్రము. 75 పద్యములున్నవి. వ్రాతచక్కనిది. తప్పులున్నవి. శై
థిల్యము లేదు. గ్రంథ పాతములు గలవు. 13 పత్రము కానరాదు.

"వీరభద్రవర భద్రా భద్రకాళీశ్వరా" అని మకుటముగల యీ శతకము
తాడవాయ గ్రామమున వెలసిన వీరభద్రస్వామి స్తుత్యాత్మకము.

No. 1700. వీరభద్ర శతకము.

VIRABHADRA ŚATAKAMU.

Substance, palm-leaf. Size, 15¾ × 1½ inches. Pages, 23. Lines, 5 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, good but not free from mistakes.

Incomplete.

Contains only 76 stanzas.

Same work as the above.

(వి.వి.)—

అసమగ్రము. 76 పద్యములు మాత్ర మున్నవి. వ్రాతమంచిది. తప్పులుగలవు.
శైథిల్యము గ్రంథ పాతములు లేవు.

పూర్వమువలె.

No. 1701. వృషాధిప శతకము.

VṚṢĀDHIPA ŚATAKAMU.

Substance, paper. Size, 182¾ × 7¾ inches. Pages, 18, Lines, + on a page Character. Teugu, Condition, slightly injured, Appearance, old. Mode of writing, good but not free from mistakes.

Begins on fol. 212b. The other work herein is Basavapurānamu (in verse) 1a.

Written in prāise of Basvēśvara, the chief exponent of Virasaiva eligion. The well-known Pālkuriki Sōmanātha is the author.

Beginning:

ఉ॥ శ్రీగురులింగమూర్తి సువిశేషమహోజ్జ్వల కీర్తి సత్క్రియో
ద్యోగకళాప్రపూర్తి యవధూతపునర్భవజార్తి పాలితా
భ్యాగత సంశ్రితార్తి కవిపండితగాయక చక్రవర్తి దే
వాగతి నీవెమాకు బసవా బసవా బసవా వృషాధిపా॥

*   *   *   *

ఉ॥ హృన్నలినేస్మరామి భవతీయ పదద్వితయం భవాటవ
స్విన్నతను శ్రమాపహ మశేషజగత్ప్రణుతం మదీశని
ష్పన్న దయానిధే యనుచు సంస్కృతభాష నుతింతు నిన్ను వి
ద్వన్నుత నామధేయ బసవా బసవా బసవా వృషాధిపా॥

చ॥ పరమనెరెన్నెయాండవనె శన్నగతానెయనాథనాథనే
నీసరిలేరు దైవములు నీవనినమ్మితిఁ బ్రోవుమయ్య నన్
వాసిగ నన్నదేవపురవాస మహేశ్వర సంగమేశ్వరా !

ఉ. వందనమయ్య సాంబశివ వాంఛితముల్ దయసేయవయ్య నేఁ
బొందుగ మీపదాబ్జముల పూజలుచేసెదనయ్య మానసా
నందము సేయుమయ్య మిము నమ్మితినయ్య మునీంద్రబృంద స
ద్వందిత యన్నదేవపురవాస మహేశ్వర సంగమేశ్వరా !

End :

ఉ. నమ్మితిఁ బార్వతీరమణ నమ్మితిఁ బాపవినాశ ! చాల నే
నమ్మితినయ్య యీాశ మదినమ్మితి భక్తజనప్రకాశ నా
నమ్మికలెల్ల నీవెసుమి నమ్మితినిన్ననిశంబు ప్రేమభా
వమ్ముగ నన్నదేవపురవాస మహేశ్వర సంగమేశ్వరా !

(వి-వి.)—

అసమగ్రము. పదొకొండు పద్యములు మాత్ర మున్నవి. వ్రాఁత తిన్ననిది. తప్పులున్నవి. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

'అన్నదేవపురవాస మహేశ్వర సంగమేశ్వరా !' అను మకుటముతో ముగియు నీ యుత్పలమాలికా శతకము శివస్తుత్యాత్మకము. అన్నదేవపురమున వెలసిన సంగమేశ్వరస్వామి స్తుత్యాత్మకము. కర్తపేరెఱుఁగరాదు.

ఇందలి గ్రంథాంతరము లివి :—1a, రాజలింగశతకము, 20a కన్యాలింగ శతకము, 20b మల్లెల రామలింగశతకము.

No. 1790. సంపెఁగమన్న శతకము.

SAMPEGAMANNA ŚATAKAMU.

Substance, palm-leaf. Size, 12 × 1⅛ inches. Pages, 24. Lines, 5 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, good but not free from mistakes.

Complete in 125 verses.

Written on general philosophy and morals. By Paramānandayatīndra.

Beginning :

క. శ్రీమానినీమనోహర సౌకుమార్య విశాలనేత్ర సుందరగాత్రా
దా సోదర నీలమణి శ్యామా నను బ్రోవవన్న సంపగి మన్నా !

క. పరమానంద యతీంద్రుఁడ పరిపూర్ణుఁడవైన నీదు భక్తుఁడ నెలమిన్
విరచించెద నొకశతకము శరణాగత సుప్రసన్న సంపగిమన్నా !

క. జిలిబిలిమాటలు పలికెడు నలశిశువును దండ్రి ముద్దులాడెడు రీతిన్
బలికెద నను మన్నింపుము సలలిత కాంతిప్రసన్న సంపగిమన్నా !

End :

క. వెక్కసములాడు మనుజులు మక్కువతో బుద్ధిచెప్పి మాన్పఁగఁగలరా
కుక్కలతోఁకలు గట్టిన చక్కనగాఁ దీఱవన్న సంపఁగిమన్నా !

(వి-వి.)—

సమగ్రము. 125 పద్యము లున్నవి. వ్రాఁత తిన్ననిది. తప్పులున్నవి. శైథిల్యము, గ్రంథపాతములు లేవు.

'సంపఁగిమన్నా' అని మకుటముగల యీ కందపద్యశతకము వేదాంతలోకనీతి ప్రశంసాత్మకము. గ్రంథకర్త పరమానందయతీంద్రుఁడు.

గ్రంథాంతమున 7 వ పుటలో శివస్తుత్యాత్మకములు పాటలు, రెండు గలవు.

No. 1791. సంపెఁగమన్న శతకము.

SAMPEGAMANNA ŚATAKAMU.

Substance, paper. Size, $7\frac{3}{4} \times 6\frac{1}{4}$ inches. Pages, 16. Lines, 16 on a page. Character, Telugu. Condition, much injured. Appearance, old. Mode of writing good, but not quite free from mistakes.

Begins on fol. 267*a* of the MS. described under No. 1559 *ante*.

Incomplete. Contains 55 stanzas.

Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. 55 పద్యములున్నవి. వ్రాఁత చక్కనిది. తప్పులు కొలఁదిగాఁ గలవు. గ్రంథపాతములు లేవు. శైథిల్యము లేదు.

పూర్వమువలె.

ఇందలి గ్రంథాంతరములను నెం 1559 దాన చూచునది.

No. 1792. సంపెంగమన్న శతకము.

SAMPEGAMANNA ŚATAKAMU.

Substance, palm-leaf. Size, $10\frac{1}{8} \times 1\frac{1}{4}$ inches. Pages, 21. Lines, 5 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Incomplete. Contains 105 stanzas.

Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. 105 పద్యములున్నవి. వ్రాఁత యొకమాదిరిగా నున్నది. తప్పులు గలవు. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

పూర్వమువోలె.

No. 1793. సంపెంగమన్న శతకము.

SAMPEGAMANNA ŚATAKAMU.

Substance, palm-leaf. Size, $14\frac{5}{8} \times 1\frac{1}{4}$ inches. Pages, 22. Lines, 5 on a page. Character, Telugu. Condition, much injured and worm eaten. Appearance, very old. Mode of writing, good, but not free from mistakes.

Complete.

Same work as the above.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత మంచిది. తప్పులు గలవు. శైథిల్యము గ్రంథపాతములు హెచ్చు.

పూర్వమువోలె.

No. 1794. సంపెంగమన్న శతకము.

SAMPEGAMANNA SĀTAKAMU.

Substance, palm-leaf. Size, $13\frac{1}{4} \times 1\frac{1}{8}$ inches. Pages, 10. Lines, 5 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, good but not free from mistakes,

Incomplete. Contains 47 stanzas.

Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. 47 పద్యములుమాత్రమున్నవి. వ్రాఁతమంచిది. తప్పులున్నవి. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

పూర్వమువోలె.

No. 1795. సదానంద శతకము.

SADĀNANADA ŚATAKAMU.

Substance, paper. Size, 11⅜ × 7⅞ inches. Pages, 9. Lines, 25 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing is good but not free from mistakes.

Begins on fol. 157a. The other works herein are :—Jānakīrāghavamu 1 a. Adilakṣmīvilāsamu 61 a. Ānandasundarīcāturya līlāvilāsamu 121 a. Kāḷahastiśatakamu 161 b. Sivamukundaśatakamu 169 a some songs 175 a.

Complete. In 99 stanzas.

Written on some Philosophical topics by Sadānandayōgi.

తే. శ్రీమహోన్నత విజ్ఞాన సిద్ధి నొసఁగు
సద్గురుస్వామి పాదాంబుజములు దలఁచి
సకల తత్త్వార్థ సంగతుల్ సంగ్రహించి
గీత శతకంబు రచియింతుఁ గీర్తివెలయ
నవ్యతరభోగి శ్రీ సదానందయోగి.

తే. ధరణిలోపలఁ దనరారు తత్త్వములకు- నెవరు తెలియరు తత్త్వంబు నెవ్వఁడెఱుఁగు
శివుఁడు గురురూపమై వచ్చి చెప్పకున్న - నవ్యతరభోగి శ్రీ సదానందయోగి.

తే. పుట్టుచావులు రెండును బోర్వయనట్టి - నిర్మల జ్ఞానసంపన్న నిష్ఠగలుగు
తెరువు గల్పించు నాతండె గురువరుండు - నవ్యతరభోగి శ్రీ సదానందయోగి.

End :

తే. చేయుక్రియలెల్ల శివుఁడైనఁ జేయవలయు-తనకుఁగర్తృత్వ మెన్నఁడుఁ దలఁపరాదు
మనుజుఁ డపరోక్షమును బొందు మార్గమిదియ-నవ్యతరభోగి శ్రీసదానందయోగి.

తే. ఏమతంబుననుండిన నేమి తప్పు - ముక్తిగనువారి కొక్కటి ముక్తిపదము
తాను సంకల్ప రహితుడై తేను జాలు - నవ్యతరభోగి శ్రీ సదానందయోగి.

తే. సకల యోగీంద్ర హృద్యమై సారమమరు - వాక్యఫణితి సదానందవరుఁడనియెడి
యోగి విరచిత వైరాగ్యయోగశతక-మలరు నాచంద్రతారార్కమగుచు మహిని.

(వి-వి.)—

సమగ్రము. 99 పద్యములున్నవి. వ్రాఁత తిన్ననిది. తప్పులున్నవి. పాఠభేదములు బంతుల నడుమఁ జేర్పఁబడినవి.

'నవ్యతర భోగి శ్రీ సదానందయోగి' యని మకుటముగల యీ తేటగీతి పద్యముల శతకము సదానందయోగి రచియించినది. ఇందలి పద్యములు వేదాంత విషయకములు. మకుటముతోఁ జేరి కొన్ని పద్యము లైదుపాదములు గలవి.

ఇందీ గ్రంథాంతరములు గలవు.

1a జానకీ-రాఘవము, 6/a ఆదిలక్ష్మీవిలాసము, 12/a ఆనందసుందరీ చాతుర్య లీలా విలాసము, 16/b కాలహస్తి శతకము, 169a శివముకుంద శతకము, 175a కొన్ని సంగీతకృతులు.

No. 1796. సదానంగయోగి శతకము.

SADĀNANDAYŌGI SATAKAMU.

Substance, palm-leaf. Size, 12½ × 1¼ inches. Pages, 6. Lines, 5 on a page. Character, Telugu. Condition, uninjured. Appearance, old. Mode of writing, good, but not free from mistakes.

Incomplete. Contains 39 stanzas.

Written on some philosophical topics by Sadanandayogi (?)

Beginning :

తే. శ్రీమహోన్నత విజ్ఞాన సిద్ధియొసఁగు
సద్గురుస్వామి చరణాంబుజములు దలఁచి
సకలతత్త్వార్థమెల్లను సంగ్రహించి
గీతశతకంబు రచియింతుఁ గీర్తివెలయ
నవ్యతరభోగి శ్రీ సదానందయోగి.

తే. ధరణిలోపల వేదాంత తత్త్వమెల్ల - నేర్పడంగను నీరీతి నెవ్వఁడెఱుఁగు
శివుఁడు గురురూపమున వచ్చి చెప్పకున్న - నవ్యతరభోగి శ్రీ సదానందయోగి.

End :

తే. ఒక్కఁడే పోయి యడవుల నుండవచ్చు - నీళ్ల త్రాగైనఁ బ్రాణాలు నిలుపవచ్చు
రాజయోగంబు సాధింపరాదుగాక - నవ్యతరభోగి శ్రీ సదానందయోగి.

తే. వనధిలోఁతని చెప్పఁగా వచ్చుఁగాక - మునిఁగి మన్నెత్తవచ్చునే ముద్దెఁడైన
సోహమనవచ్చుఁ దన్నుఁ దాఁ జూడరాదు - నవ్యతరభోగి శ్రీ సదానందయోగి.

(వి-వి.)—

సమగ్రము. 39 పద్యములున్నవి. వ్రాఁతమంచిది. తప్పులున్నవి. శైథిల్యము, గ్రంథపాతములు లేవు.

పూర్వమువోలె.

No. 1797. సదానందయోగి శతకము.

SADĀNANDAYŌGI ŚATAKAMU.

Substance, palm-leaf. Size, 12½ × 1⅛ inches. Pages, 8. Lines, 5 on a page. Character, Telugu. Condition, uninjured. Appearance, old. Mode of writing, good but full of mistakes.

Incomplete. Contains 39 stanzas.

Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. 39 పద్యములు మాత్ర మిందుఁ గలవు. పద్యమొకబంతిగా వ్రాఁత గలదు. వ్రాఁతతిన్ననిదే కాని తప్పులుగలవు.

పూర్వమువోలె.

No. 1798. సదానంద శతకము.

SĀDANANDA SATAKAMU.

Substance, palm-leaf. Size, $16\frac{1}{4} \times 1\frac{3}{8}$ inches. Pages, 18. Lines, 6 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, good but not free from mistakes.

Complete in 104 stanzas.

Same work as the above.

(వి. వి).—

సమగ్రము. 104 పద్యములున్నవి. వ్రాఁత తిన్ననిది. తప్పులున్నవి. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

పూర్వమువోలె.

గ్రంథాంతమం దీవ్రాఁత గలదు :—

ఆంగీరస సంవత్సర మార్గశిర బ 7 గురువారం నర్కి-వ్రాయడం అయినది.

No. 1799. సదాశివ శతకము.

SĀDASIVA SATAKAMU.

Substance, palm-leaf. Size, $12\frac{3}{4} \times 1\frac{1}{2}$ inches. Pages, 52. Lines, 6 on a page. Character, Telugu. Condition, uninjured. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Complete in 110 stanzas.

Written in praise of Siva by Dakṣiṇāmurti

Beginning :

ఉ. శ్రీ వెలయంగ మద్విమలచిత్తమునన్ భవదీయదివ్యమో
క్షావహమూర్తి నెక్కొలిపి సాష్టశతోత్పలమాలికార్చనన్
సేవయొనర్చెదన్ గరుణఁజేయు మభీష్టసుఖంబొసంగి దే
వా విభవా భవా వృషభవాహ శివానుభవా సదాశివా !

ఉ. నీవె పితామహాకృతి జనింపఁగఁజేయుదు వెల్లలోకముల్
నీవె రమేశరూపమున నీతిమెయిన్ దగఁ బ్రోతు వీశ గా

రీవరమూర్తివై తుద హరింపఁగఁ జూతువు విశ్వనాథ దే
వా విభవాభవా వృషభవాహ శివానుభవా సదాశివా !

End ;

ఉ. పూర్తిగ భక్తులుల్లమునఁ బొంగుచు సన్నుతిసేయ దక్షిణా
మూర్తి రచించె సాష్టశతముం గొను ముత్పలమాలికం జగ
త్కర్తవు నాదు వాంఛితసుఖంబొనఁగూర్చు సమస్తయోగి హృ
ద్వర్తితఖేలనా వృషభవాహ శివానుభవా సదాశివా !

(వి-వి.)—

సమగ్రము. 110 పద్యములు గలవు. వ్రాఁత తిన్ననిది. తప్పులున్నవి. శైథిల్యము, గ్రంథపాతములు లేవు.

'వృషభవాహ శివానుభవా సదాశివా' అని మకుటము గల చంపకోత్పలమాలికా వృత్తముల శతకమిది శివస్తుత్యాత్మకము. దక్షిణామూర్తి దీని కర్త. ఆతని కులగోత్రాదికము తెలియరాదు.

గ్రంథాంతమం దీవ్రాఁత గలదు :—

"విరోధినామ సం॥ జ్యేష్ఠ శు 10 బుధవారం వరకు ఈ సదాశివ శతకం సంపూర్ణంగా పుదుచేరిలో మాజేటి సర్వేశలింగం వ్రాసినాడు."

No. 1800. సదాశివతారక శతకము.

SADĀSIVATĀRAKA ŚATAKAMU.

Substance, paper. Size, $8\frac{1}{2} \times 6\frac{3}{4}$ inches. Pages, 46, Lines, 20 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, good and fairly free from mistakes.

Incomplete. Contains 120 stanzas.

Written on some philosophical topics. The name of the author is not known.

Beginning :

సీ. శ్రీ విజయాలాప జిత మనస్తాప పూ - ర్ణప్రతాప హృదంతరాళదీప
నిర్గుణస్వర్గాపవర్గ నిరర్గళా - ద్భుతసర్గ నిర్వర్గతుర్యమార్గ
అఖిలపవిత్ర సోహంభావనస్తోత్ర - పాత్ర చరాచర సూత్రగాత్ర
నిరుపమానస్థాన నియమనిధాన క - ళ్యాణసంధాన లీలాప్రధాన
అక్షయప్రాణ నవ్యభవ్యప్రవీణ - కుటిలనిర్యాణనిర్యాణగుణధురీణ
స్వాంతవర్తి సదాశివ స్వాంతమూర్తి - సత్యకీర్తి గురుప్రభు చక్రవర్తి !

సీ. పరమపావనమైన భద్రరహస్యంబు - పలుమాఱు నాలుకఁ బలుకఁగలదె
అమృతోపమాన సువ్యక్తానుభవమునఁ - బరవశంబై మాయ మఱవఁగలదె
అఖిలజ్ఞమైన లోకాలోకదృష్టిని - వెలుపలలోపల వెలుఁగఁ గలదె
తావకంబైన కరుణాసుధానిమగ్న - శీలులకుఁగాక యన్యులకేలకల్గు
స్వాంతవర్తి సదాశివస్వాంతమూర్తి - సత్యకీర్తి గురుప్రభు చక్రవర్తి.

End :

సీ. అప్రమత్తుండై ప్రయత్నంబుతో గురు - బ్రహ్మవిశ్వాసతాత్పర్యబుద్ధి
నాత్మీయమహిమ నాసాగ్రనిరీక్షణ - సంకలితామనస్కమునఁదెలిసి
స్వేచ్ఛాసమాగతా హీనభోగాభోగ - సరణి మాయా వికాసమునఁగలపి
మూర్తిత్రయాధార మూలకారణపర - బ్రహ్మానుభవమున బయలుదేలి
సచ్చిదాకాశమునఁజేరు సచ్చరిత్రుఁ - డీసదాశివతారకం బెఱుఁగుఁవేల్పు. 120

సీ. గురుఁడు తానే యని గుఱుతు గానఁగలేక - నరుఁడని చూచు పామరజనుండు
తన సుస్వరూపంబు తనగురుండనిచూడ - లేక మంత్రమును వర్తించుజడుఁడు
మఱవని తన తెల్వి గురుబోధయని తలం - పకభిన్నభావుఁడై వికలమతుఁడు.

* * * *

(వి-వి.)—

అసమగ్రము. 120 పద్యములు సమగ్రముగాఁ గలవు. వ్రాఁత తిన్ననిది. తప్పు లంతగా లేవు. శైథిల్యము, గ్రంథపాతములు గలవు.

'స్వాంతవర్తి సదాశివస్వాంతమూర్తి-సత్యకీర్తి గురుప్రభు చక్రవర్తి' అని మకుటముగల యీ సీసపద్యశతకము వేదాంతవిషయ ప్రతిపాదకము. 'సదాశివ తారక శతక'మని దీనికిఁ బేరు. కర్తపే రెఱుఁగరాదు.

No. 1801. సర్వేశ్వర శతకము.

ṢARVĒŚVARA ŚATAKAMU.

Substance, paper. Size, 12½ × 7⅞ inches. Pages, 29. Lines, 19 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, not good and not free from mistakes.

Begins on fol. 106a. The other works herein are:—Vivēkasindhuvu 1a, Ēgantivārivacanamulu 58a, Sātvikabrahmavidyāvilāsamu 128a.

Complete in 123 stanzas in praise of god Śiva, each stanza ending with 'సర్వేశ్వరా'. The author Nannaya Kavi is a disciple of Dūdikonda Sōmēśvarārādhya.

Date of transcription.—In the year Saka 1104 Subhakrt.

Beginning :

శా. శ్రీకంఠుం బరమేశు నవ్యయు నిజ శ్రీపాదదివ్య ప్రభా
నీకోత్సారిత దేవతానిటల దుర్నీతాక్షరధ్వాంత చి
త్స్విరికామాంగు నపాంగమాత్ర రచితబ్రహ్మాండసంఘాతుఁ జం
ద్రాకల్పుం బ్రణుతింతు నిన్ను మది నాహ్లాదింతు సర్వేశ్వరా !

మ. ఒకపూటన్ సకలంబు నీమహిమగా నూహించుచున్ వెండియుం
గొకమాటొద్దియా నీవుగావనుచు నే యుక్తిం బ్రశంసింపనే
రక వేదంబులు చిక్కువడ్డవనినన్ బ్రవ్యక్తమైయుండి భా
వకుఁడైనీ నిజరూపమిట్టిదన నెవ్వండోపు సర్వేశ్వరా !

End :

మ. అతిరమ్యంబుగ నూదివెండి (దూదికొండ ?) మహనీయారాధ్యసోమేశ్వర
ప్రభుకారుణ్య వసంతసంజనిత మద్వాక్యప్రసూనావళిన్ .
విభవం బొప్పఁగ భక్తియుక్తులను వాణీవ్యాప్తి సంకత్కళా
ప్రభవంబైన భవత్పదద్వయము నారంబూన్తు సర్వేశ్వరా !

శా. ధాత్రిన్ భక్తజనానురంజనముగాఁ దత్త్వప్రకాశంబుగా
జిత్రార్థాంచిత శబ్దబంధురముగా సేవ్యంబుగా సజ్జన
శ్రోత్రానందముగా శుభాన్వితముగా శోధించి సర్వేశ్వర
స్తోత్రం బన్నయ సెప్పె నీజగముగా శోభిల్ల సర్వేశ్వరా !

శా. శాకాబ్దంబులువార్ధి షట్కపురజిత్సంఖ్యం బ్రవర్తిల్లను
శ్లోకానందకరంబుగా మహిమతో శోభిల్లు సర్వేశ్వర
ప్రాకామ్యస్తవ మొప్పుచుండు శుభకృత్సంవ్యక్త వర్షంబునన్
శ్రీకంఠార్పితమైవసుంధరపయింజిత్రార్థసంయుక్తమై.

(వి-వి.)—

సమగ్రము. 123 పద్యములున్నవి. వ్రాఁత మంచిదిగాదు.. తప్పుల కుప్ప. శైథిల్యములేదు. గ్రంథపాతములు చాల హెచ్చుగానున్నవి.

'సర్వేశ్వరా' అని మకుటముగల యీ శతకము శివస్తుత్యాత్మకము. దూదికొండ సోమేశ్వరారాధ్యులకు శిష్యుఁడగు నన్నయకవి దీనికిఁ గర్త. గ్రంథరచనాకాలము శక 1164 అగు శుభకృత్సంవత్సరము.

ఇందీ గ్రంథాంతరములు గలవు.

1a వివేకసింధువు, 58a విగంటివారి వచనములు, 128a సాత్త్వికబ్రహ్మవిద్యావిలాసము.

No. 1802. సర్వేశ్వర శతకము.

SARVĒŚVARA ŚATAKAMU.

Substance, palm-leaf. Size, $16\frac{1}{4} \times 1\frac{1}{4}$ inches. Pages, 23. Lines, 6 on a page. Character, Telugu. Condition, slightly injured and worm eaten. Appearance, old. Mode of writing, good but not free from mistakes.

Complete in 120 stanzas.

Same work as the above

(వి-వి.)—

సమగ్రము. 120 పద్యములున్నవి. వ్రాఁత తిన్ననిది. తప్పు లున్నవి. శైథిల్యము గలదు. గ్రంథపాతములు లేవు.

పూర్వమువలె.

No. 1803. సర్వేశ్వర శతకము.

SARVĒSVARA ŚATAKAMU.

Substance, palm-leaf. Size, $15\frac{3}{4} \times 1\frac{1}{4}$ inches. Pages, 25. Lines, 6 and 7 on a page. Character, Telugu. Condition, injured. Appearance. very old. Mode of writing, good and almost free from mistakes.

Complete in 123 stanzas.

Same work as the above.

(వి-వి.)—

సమగ్రము. 123 పద్యములు గలవు. వ్రాఁత మంచిది. తప్పులంతగా లేవు. శైథిల్యము గ్రంథపాతములు గలవు.

పూర్వమువలె.

గ్రంథాంతమందీ వ్రాఁతగలదు.

" రాక్షసనామ సంవత్సర ఆశ్వ్యజ శు 10 బుధవారం సోమరాజు తిమ్మరాజు కొమారుడు చంద్రశేఖరుడు రామలింగంకు . . . వ్రాసియిచ్చెను. "

No. 1804. సర్వేశ్వర శతకము.

SARVĒSVARA ŚATAKAMU.

Substance, palm-leaf. Size, $15\frac{3}{4} \times 1\frac{3}{8}$ inches. Pages, 18. Lines, 7 and 8 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, very old. mode of writing, good but not free from mistakes.

Begins in fol. 1a. The other work herein is Paṇḍitārādhyacaritra 10 a.

Complete in 133 stanzas.

Same work as the above.

(వి-వి.)—

సమగ్రము. 133 పద్యములున్నవి. వ్రాంత తిన్ననిది. తప్పులున్నవి. శైథిల్యము గ్రంథపాతములు లేవు

పూర్వమువోలె.

10a పండితారాధ్యచరిత్ర (ప్రమథగణమాలిక) కలదు.

No. 1805. సింహాద్రినాథ శతకము.

SIMHĀDRINĀTHA ŚATAKAMU.

Substance, palm-leaf. Size, $15\frac{1}{2} \times 1\frac{3}{8}$ inches. Pages, 6. Lines, 5 on a page. Character, Telugu. Condition, injured and worm eaten. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Begins on fol. 530.

Contains only 13 stanzas.

Written in praise of God Narasimha worshipped at Śimhācala. The name of the author is not known.

Beginning :

సీ. శ్రీదేవి నతివిరాజిత భుజాంతరమున - దాల్చిన దేవ నీదాసులకును
పుణ్యతీర్థము పదాంభోజాతతలమునఁ - జేర్చిన దేవ నీ సేవకులకు
చక్రముఖాయుధ చయము కరంబున - బట్టిన దేవ నీ భక్తులకును
కారుణ్యరసము శృంగారలోచనములపైఁ - బెట్టిన దేవ నీ భృత్యులకును
కలుగరాదు దారిద్ర్యంబు కల్మషంబు - దొరలరాదు భయంబును దుర్గతియును
నీవె గతి నాకు నన్ను మన్నించిప్రోవు - మాశ్రితామరయూథ ! సింహాద్రినాథ !

End :

సీ. గీ. తలఁపు గడచిన పనులెల్ల దైవకృతము - లెంత గలిగినఁ బోనేర దంత యొఱిఁగి
చంచలింపనివాఁడు సుజ్ఞానవంతుఁ - డాశ్రితామరయూథ ! సింహాద్రినాథ !

(వి-వి.)—

అసమగ్రము. 13 పద్యములున్నవి. వ్రాఁత తిన్ననిది. తప్పులున్నవి. శైథిల్యము గ్రంథపాతములు చాల హెచ్చు.

సింహాచలమున వెలసిన నరసింహస్వామి స్తుతిరూపమయినది. సీసపద్యశతకము. దీనికిఁ గర్త పేరెఱుఁగరాదు.

No. 1806. సిద్ధరామ శతకము.

SIDDHARĀMA ŚATAKAMU.

Substance, paper. Size, 12⅜ × 8½ inches. Pages, 23. Lines, 25 on a page. **Character**, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, fairly good but not free from mistakes.

Begins on fol. 51 a of the ms. described under No. 1474 ante.

Incomplete.

Contains 97 stanzas.

Written in appreciation of Saiva philosophy. The work has been dedicated to Siddharāma, disciple of Kēdāra dēśika. The name of the author is not found in this; he may be a direct disciple of Siddharāma.

Beginning:

సీ. శ్రీకరసముదీర్ణ లోకైకనత దేవ - నయమార్గతత్త్వ నిర్ణయ సుభావ
మహిత చతుర్విధ మానసాభ్యుదయాంగ - కవిత షడ్విధభవ్య కారణాంగ
త్రివిధలింగజ్ఞాన దీక్షావిధానజ్ఞ - సకల వేదపురాణ శాస్త్రధుర్య
పంచముద్రోల్లాస పంచాక్షరీమంత్ర - మంజులతంత్ర సన్మతి విశేష
శ్రీల కేదారదేశిక శిష్యవర్య - నాదు హృదయాబ్జకర్ణికి నాయకోన్న
మీకు శతకంబుగూర్చెద లోకులెన్నఁ - జిత్కళాధామ ! శ్రీ గురు సిద్ధరామ !

* * * *

సీ. బసవపురాణాది బహుశాస్త్రతతినిలుచు - పాల్కురిక్కి సోమేశు బంటుబంటు
ఘణిత సుజ్ఞానాది వచనాదు లెఱిఁగించు - ప్రభుమహాదేవుని బంటుబంటు
పరమరహస్య ప్రబంధాదు లెఱిఁగించు - బలుచెన్న బసవేశు బంటుబంటు
విద్యావిధానంబు వెలయించు పిడుపర్తి బసవేశ్వరస్వామి బంటు బంటు
మఱియు వరవీరశైవ సన్మార్గభవ్య - కావ్యలక్షణగుణ విచక్షణుల బంటు
గాన నే నేర్పు రీతిఁగాంబూనితయ్య - చిత్కళాధామ ! శ్రీ గురు సిద్ధరామ !

End:

సీ. మాయను గడుగెల్చి మఱిగొంగయను బ్రోచి ముక్తాయికీని బుద్ధియుక్తిఁజెప్పి
సిద్ధరామయ్యకు శివజ్ఞాన మొసరంచి కళ్యాణ బసవేశుఁగరుణఁజూచి
మరులు సిద్ధేశ్వరు మహిమవర్ణన చేసి యక్కమహాదేవి నక్కమరిసి
గోరక్షు లక్షించి గురుభావులకుఁదెల్పి శూన్య పీఠిని కూడిఁజూచి చూచి

అనయంబు లక్షకై నెనుబదివేలకై యొనరించు పాకంబు నొగి భుజించి
తెలియనచ్చటనొడయలఁ దృప్తిచేసి బసవరాజయ్య మొదలైన ప్రమథులకును
పరమ ముపదేశమిచ్చిన ప్రభువు నీవె చిత్కళాధామ ! శ్రీ గురుసిద్ధరామ !

అసమగ్రము. 97 పద్యములు మాత్రమున్నవి. వ్రాఁత చక్కనిది. తప్పు లున్నవి. శైథిల్యము లేదు. వ్రాఁతలోనే అక్కడక్కడ గ్రంథపాతములు గలవు.

'చిత్కళాధామ శ్రీ గురు సిద్ధరామ' అని మకుటముగల యీ సీసపద్యశతకము శైవ సిద్ధాంత ప్రశంసాపరము. కేదారి దేశికుని శిష్యుడైన సిద్ధరామ గురునకిది యంకితము సేయఁబడినది. సిద్ధరామయ, గ్రంథకర్తకు సాక్షాద్గురుఁడగునేమో ! గ్రంథకర్త పేరింకఁగానరాదు.

ఇందలి గ్రంథాంతరముఁగూర్చి నెం 1474 రు చూచునది.

No. 1807. సిద్ధరామ శతకము.
SIDDARĀMA ŚATAKAMU.

Substance, palm-leaf. Size, $16\frac{1}{2} \times 1\frac{3}{8}$ inches. Pages, 32. Lines, 7 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance,, very old. Mode of writing, good but full of mistakes.

Incomplete. Contains 99 stanzas.

Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. 99 పద్యములు కలవు. వ్రాఁత తిన్ననిదేకాని తప్పులు హెచ్చు. పూర్వమువలె.

"శ్రీ పరమరామావధూత పరమహంస సద్గురవేనమః" అని గ్రంథాంతమున వ్రాఁత గలదు.

No. 1808. సుందరీమణి శతకము.
SUNDARĪMAṆI ŚATAKAMU.

Substance, paper. Size, $10 \times 7\frac{1}{2}$ inches. Pages, 16. Lines, 27 on a page. Character, Telugu. Condition, much injured. Appearance, very old. Mode of writing, not good and not free from mistakes.

Begins on fol. 19a. The other works herein are: Bhānukalyāṇamu (dvipada) 1a, Paramabhāgavata vilāsamu 30a, Airāvata caritra 43a.

Same work as that described under R. No. 119.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత మంచిదిగాదు. తప్పులున్నవి. శైథిల్యము గ్రంథపాతములు గలవు.

ఇది ఆర్. నెం 119 రున వర్ణితమైనది దానికిది మాతృక.

ఇందీ గ్రంథాంతరములు గలవు.

1 a భాను కళ్యాణము (ద్విపద), 30 a పరమ భాగవత విలాసము, 43 a ఐరావత చరిత్ర.

No. 1809. సుందరేశ్వర శతకము.

SUNDARĒŚVARAŚATAKAMU.

Substance, palm-leaf. Size, 17 × 1⅛ inches. Pages, 15. Lines, 7 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, good and free from mistakes.

Complete in 101 stanzas

Written in praise of Sundarēśvara worshipped at Pāndya madhura. The name of the author is not found in this. But from the writing 'మల్లంపల్లి బుచ్చయ్య శాస్త్రి చెప్పిన సుందరేశ్వర శతకమున్ను, దశావతార పద్యములున్ను' on the first leaf, it is understood that Mallampalli Buccayya Sastri, one of the pandits working under Mr. C. P. Brown, is the author.

Beginning :

ఉ. శ్రీగిరి సంభవాత్మ సరసీరుహసూర మరాళ చంద్రది
వ్యాగమసూన హీరదరహార తుషారపటీరమల్లికా
నాగవరాదితేయ హరినారదసింహశరద్ఘనాబ్జవా
క్ప్రీగురు తారకార్జున శరీరదయాకర సుందరేశ్వరా !

ఉ. జ్వాలత యద్రిగ్వూర్చి రవిచంద్రుల కండ్లను జేర్చిమేని సాఁ
బాలున బాలదార్చి తెలివంకను జూటమునందమర్చి గో
పాల విధీంద్ర ముఖ్య పరిపాలన కోర్చిన నిన్నుఁగూర్చి నేఁ
జాలఁగ సన్నుతించెదను సారెకుఁ బ్రోవుము సుందరేశ్వరా !

ఉ. కన్నడసేయనేల కలకాలముఁ దప్పకనిన్నె పూన్చి నా
విన్నపమాలకింపు కడువేడుకఁ గోరికలిచ్చి ప్రోవు మం
చెన్ని విధంబులన్ వినయమేర్పడ వేఁడినఁ బల్కవిట్లు ని
కన్నన నేతురే యచట మాన్యులు విన్నను సుందరేశ్వరా !

End :

ఉ. బొమ్మల యిండ్లు గట్టుకొని పొంగెడు పిల్లలఁ జూచి వాస్తు శా
స్త్రమ్ము కొఱంతయుందనఁగ రాదెటఁ బెద్దలు నట్లె నాదు కా
వ్యమ్ములు విన్న సత్కవులు నాదర మొప్పఁగ మెచ్చి కొండ్రుగా
నమ్మహివాని వెల్తిమది నెంచరు నిక్కము సుందరేశ్వరా !

* * * *

ఉ. సర్వవిదు న్మహేశ్వరుని శాశ్వతు నర్యమ మండల స్థితున్
సర్వఫలప్రదాయకుని సంభవహారుని నప్రతర్క్యునిన్
సర్వసుశబ్దవాచ్యు గుణసారు ననామయు నచ్యుతుం బరున్
సర్వగునిన్ నుతించితిని సత్కవు లౌనన సుందరేశ్వరా !

ఉ. ఏవిరచించు నీ శతక మెవ్వరు విన్నఁ బఠింప వ్రాసినన్
మావులు నేనుఁగుల్ మణిధనంబులు నాయువుఁ బుత్త్రిపౌత్త్రులున్
గోవులు ధాన్యరాసులును గొబ్బున నబ్బఁగఁజేసి పిమ్మటన్
బావనమైన నీ పదమునన్ గదియింపుము సుందరేశ్వరా !

(వి - వి.)—

సమగ్రము. 101 పద్యములున్నవి. వ్రాఁత చక్కనిది. తప్పులు లేవు. శైథిల్యము లేదు. గ్రంథ పాతములు లేవు.

‘సుందరేశ్వరా అని’ మకుటముగల యీ యుత్పలమాలికావృత్తశతకము శివస్తుత్యాత్మకము. హాలాస్య మాహాత్మ్యగాథలు పెక్కులిందుఁగలవు. పాండ్య మధురా పురమున వెలసిన సుందరేశ్వరశివు నధికరించియే యీ శతకముగలదు. గ్రంథమధ్యమున గ్రంథకర్తపేరు గానరాదుగాని, తొలితాటియాకుమీద “మల్లంపల్లి బుచ్చయ్య శాస్త్రి చెప్పిన సుందరేశ్వర శతకమున్ను, దశావతారముల పద్యములున్ను” అనియుండుబట్టి గ్రంథకర్త బ్రౌను దొరగారి యాస్థానిలో ప్రఖ్యాత విద్వాంసుఁడుగానున్న మల్లంపల్లి బుచ్చయ శాస్త్రియని తెలియనగును.

గ్రంథాంతమున దశావతార పద్యములని 13 సీసపద్యములున్నవి. వాని కర్తయు బుచ్చయ శాస్త్రియే. వానియాద్యంతములివి.

Beginning :

బుచ్చయ శాస్త్రి చెప్పిన గునుకు సీస పద్యములు.

సీ. శ్రితహితయతికృతి తతి మనిపెడుమతియుతుఁడవు సకలవికృతిచయవిర
హితుఁడవు సతత నిగతవితతదురిత శతిపతి శతధృతి నుతసుధృతిమ

హితుఁడ వయుతరతిపతిసమతనుభృతి వతులిత ఋతధృతి వతను గుణస
హితుఁడవు సితిగళహితుఁడ వమృతగతి వితరణిపి తరణిసుతనతిసము
చిత పదకలితుఁడవసినిహతసమదవి
మతకుతలపతివి గణిత తతయశుఁడవు
పతితవిరతివి ప్రతపరిజితహృదరవి
క్షితిసుతాకామ కారుణ్య సీమ రామ !

End:

సీ. రావణు బంధించురాజు జయించిన రాముని గెలుచుపరాక్రమంబు
మగవారు నిరోష్ఠహయమతులు మోహముతోఁడ జక్కులప్రియంబైనచక్కఁదనము
పెద్దలున్నంతకుఁ బిన్నల మరణంబు గానీకనిల్పు నకల్పమహిమ
శత్రునితక్కుఁడు శరణు సొచ్చినయంతఁ గాపాడిపట్టంబు గట్టువిరుదు
శిలను లలనగఁ జేయు విశేషశక్తి
వ్రజినుతుఁ గాచు పరమపావనయశంబు
నబ్జజునకైన వర్ణింప నలవియగునె
క్షితిసుతాకామ కారుణ్యసీమ రామ !

No. 1810. సుమతి శతకము.

SUMATI ŚATAKAMU.

Substance, palm-leaf. Size, $6\frac{1}{2} \times 1\frac{1}{4}$ inches. Pages, 52. Lines, 6 on a page. Character, Telugu. Condition, injured. Appearance, very old. Mode of writing, bad and full of mistakes.

Incomplete.

Contains 96 stanzas.

This is same as the above, but onlythe first stanza is different. It is therefore presumed that the author of this work is Bhimana

Beginning:

క. శ్రీ కరముగ భీమన మును
లోకమునకుఁ బొగడఁగా విలోకించి మదిఁ
బ్రాకటముగ సుమతికి మతి
చేకూడఁగ సుమతినీతి చెప్పఁదొడంగెఁ.

క. పగవల దెవ్వరితోడను
వగవంగావలదు లేమివచ్చినఁ బిదపఁ
దెగనాడవలదు సభలఁ
మగువకు మనసీయవలదు మహిలో సుమతీ !

క. వరిపంట లేనిపురమును
దొరచూడని కొలువు తోడుదొరకని తెరువున్
సిరికాంత లేని గృహమును
వెరవొప్పఁగ రుద్రభూమి వినరా సుమతీ

'(వి-వి.)—

అసమగ్రము. 96 పద్యములున్నవి. వ్రాఁతమంచిది గాదు. కన్నడ మోడిగలది. తప్పులు హెచ్చు. శైథిల్యము గ్రంథపాతములు గలవు.

ఇది పూర్వ వర్ణితమే కాని యిందు తొలిపద్య మొకటి విశేషము. అది శతకములోనిది కాదన వచ్చును. దానివలన నీ శతకము రచించినాతని పేరు భీమనయని తెలియనగును.

No. 1811. సుమతి శతకము.

SUMATI ŚATAKAMU.

Substance, palm-leaf. Size, 14⅜ × 1⅜ inches. Pages, 19. Lines, 6 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, fair but full of mistakes.

Contains 112 stanzas.

Same work as the above.

అసమగ్రము. 112 పద్యములున్నవి. ఒక్కొక్క పద్యమొక్కొక్క బంతిగా వ్రాఁతగలదు. వ్రాఁతమంచిది. తప్పులున్నవి. శైథిల్యముగలదు.

పూర్వము వలె.

గ్రంథాంతమందీ వ్రాఁతగలదు :

" సర్వజితునామ సం॥ కార్తికబ 5 గురువారం రాత్రివరకు పులిచేరిలో మాజేటి సర్వేశలింగం ఈ సుమతిశతకం వ్రాసెను. "

No. 1812. సుమతి శతకము.

SUMATI ŚATAKAMU.

Substance, palm-leaf Size, 15½ × 1¼ inches. Pages, 32. Lines, 4 on a page. Character, Telugu, Condition. uninjured Appearance, old. Mode of writing, fair but full of mistakes.

Contains 97 stanzas.

Same work as the above.

అసమగ్రము. 97 పద్యములున్నవి. వ్రాఁతమంచిది తప్పులు హెచ్చు. శైథిల్యము. గ్రంథపాతములు లేవు.

పూర్వము వలె.

No. 1813. సుమతి శతకము.

SUMATI ŚATAKAMU.

Substance, palm-leaf. Size, $14\frac{3}{8} \times 1\frac{1}{8}$ inches. Pages, 12. Lines, 6 on a page. Character, Telugu. Condition, slightly injured. Apperance, old. Mode of writing, good but full of mistakes.

Incomplete. Contains 80 stanzas.

Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. 80 పద్యములుమాత్ర మున్నవి. వ్రాఁత తిన్ననిదే కాని తప్పులు హెచ్చు.

పూర్వమువలె.

No. 1814. సుమతి శతకము.

SUMATI ŚATAKAMU.

Substance, palm-leaf. Size, $17\frac{3}{8} \times 1\frac{3}{8}$ inches. Pages, 14. Lines, 6 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, good but full of mistakes.

Incomplete. Contains 97 stanzas.

Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. 97 పద్యములున్నవి. వ్రాఁత తిన్ననిది. తప్పులు గలవు. శైథిల్యము గలదు. గ్రంథపాతములు లేవు.

పూర్వమువలె.

No. 1815. సుమతి శతకము.

SUMATI ŚATAKAMU.

Substance, palm-leaf. Size, $17\frac{1}{4} \times 1\frac{1}{4}$ inches. Pages, 13. Lines, 6 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, good but not free from mistakes.

Incomplete. Contains 105 stanzas.

Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. 105 పద్యము లున్నవి. వ్రాఁత తిన్ననిది. తప్పులు గలవు. శైథిల్యము, గ్రంథపాతములు లేవు.

పూర్వమువలె.

No. 1816. సుమతి శతకము.

SUMATI ŚATAKAMU.

Substance, palm-leaf. Size, 11¼ × 1¼ inches. Pages, 32. Lines, 6 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, good, but not free from mistakes.

Begins on fol: 29 *a* of the MS. described under No. 1482 *ante*.

Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. 110 పద్యము లున్నవి. వ్రాఁత తిన్ననిది. తప్పులున్నవి. శైథిల్యము, గ్రంథపాతములు గలవు.

పూర్వమువోలె.

ఇందలి గ్రంథాంతరములకు నెం 1482 రు చూచునది.

No. 1817. సుమతి శతకము.

SUMATI ŚATAKAMU.

Substance, palm-leaf. Size, 15½ × 1⅜ inches. Pages, 21. Lines, 6 on a page. Character, Telugu. Condition, injured. Appearance, very old. Mode of writing, good, but not free from mistakes.

Incomplete. Contains 95 stanzas.

Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. 95 పద్యము లున్నవి. వ్రాఁత తిన్నది. తప్పులున్నవి. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

పూర్వమువోలె.

No. 1818. సుమతి శతకము.

SUMATI ŚATAKAMU.

Substance, palm-leaf. Size, 7⅝ × 1⅛ inches. Pages, 26. Lines, 5 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, good, but not free from mistakes.

Incomplete. Contains 60 stanzas.

Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. 60 పద్యము లున్నవి. వ్రాఁత మంచిది. తప్పులున్నవి. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

పూర్వమువోలె.

No. 1819. సుమతి శతకము.

SUMATI ŚATAKAMU.

Substance, palm-leaf. Size, $13 \times 1\frac{1}{8}$ inches. Pages, 32. Lines, 4 on a page. Character, Telugu. Condition, much injured. Appearance, very old. Mode of writing, bad and not free from mistakes.

Begins on fol. 29 *a* of the MS. described under No. 1482 *ante*.

Complete in 110 stanzas.

Same work as the above.

(వి-వి.)—

సమగ్రము. 110 పద్యములున్నవి. వ్రాత మంచిదిగాదు. తప్పులు గలవు. శైథిల్యము గ్రంథపాతములు చాల హెచ్చు.

పూర్వమువలెనే.

ఇందలి గ్రంథాంతరములకు నెం. 1482 ఓబళనారసింహ శతకము చూచునది.

No. 1820. సుమతి శతకము (సటీకము).

SUMATI ŚATAKAMU (with meanings).

Substance, paper. Size, $12\frac{1}{8} \times 7\frac{7}{8}$ inches. Pages, 70. Lines, 11 on a page. Character, Telugu. Condition, uninjured. Appearance, old. Mode of writing, fair, but not free from mistakes.

Begins on fol. 242*a* of the MS. described under No. 1369 *ante*.

Contains 130 stanzas.

Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. 130 పద్యములున్నవి. ప్రతి పద్యము క్రిందను టీక వ్రాయఁబడినది. వ్రాత తిన్ననిది. తప్పులున్నవి. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

పూర్వమువలెనే.

ఇందలి గ్రంథాంతరములకు నెం 1369 రు చూచునది.

No. 1821. సోమేశ శతకము.

SŌMĒŚA ŚATAKAMU.

Substance, palm-leaf. Size, $13\frac{3}{4} \times 1\frac{1}{8}$ inches. Pages, 61. Lines, 5 on a page. Character, Telugu. Condition, good. Appearance, not very old. Mode of writing, good and almost free from mistakes.

Complete in 111 stanzas.

Written in praise of God Sōmēśvara (Śiva) worshipped at Kōśālapura. The author is Sōmakavi, a native of Ūṭkōtapuram.

Beginning :

సీ. శ్రీపరిలోచనార్చితపాద రాజీవ - సచరాచర ప్రకాశ స్వభావ
భవబీజ సంసార పాశజాలనిరస్త - తళనీయశైల కోదండహస్త
హిమతనూజాస్య పూర్ణేందుబింబచకోర - కుసుమసాయకదర్ప కుజకుఠార
సతతకళ్యాణసంగతనామ గుణధామ - జయజయ జగదేక సార్వభౌమ
చిత్తగింపవే భవదాజ్ఞ సీసశతక - మింపు దళుకొత్త నే రచియింతు మహిని
బుధజనాధీశ కోశాలపుర నివేశ - చిరకృపావేశ! సోమేశ! చిత్ప్రకాశ!

సీ. పండితారాధ్యులఁ బ్రస్తుతిగావించి - వేమనారాధ్యుల వినుతిసేసి
సోమనారాధ్యులఁ బ్రేమతోఁ గొనియాడి - గణపనారాధ్యులఁ బ్రణుతిచేసి
మాకనారాధ్యుల మేకొని భజియించి - బసవనారాధ్యుల నెసఁగఁ దలఁచి
రేవణారాధ్యుల భావంబులో నెంచి - శంకరారాధ్యుల స్మరణసేసి
మఱి శివకవులపదముల కెఱఁగిమిమ్ము - నలరఁ గీర్తింపనేఁ బాత్రుఁడైతి నిపుడు
బుధజనాధీశ కోశాల పురనివేశ - చిరకృపావేశ! సోమేశ! చిత్ప్రకాశ!

End :

సీ. నిర్మలమందాకినీధరుండగు నీకు - నించుక జలము ప్రోక్షించునట్లు
తారాకుసుమకంఠ హారుఁడైన నీకు - కించిద్దళము సమర్పించునట్లు
దశదిశావసన సల్లసితుఁడవగు నీకు - నించుక వస్త్రమర్పించునట్లు
జలజజాండవ్రజ జఠరస్థుఁడగు నీకు - నొక్కింత నైవేద్య మొసఁగునట్లు
శ్రుతులకందని నీకు నే శతక మొకటి - వేడ్కనిచ్చితిఁ జేకొనవే మదీశ.

సీ. కలియుగాచార్యుండు ఘనపండితారాధ్య - పుంగవుం డూటుకూరుపురనికేత
నుండు పురాణవర్గుండు పావనవీర - సింహాసనుఁడు బహుశిష్యగణవి
రాజితస్తుత సిద్ధరామ సద్గురుమూర్తి - కరపద్మజుఁడు గఱకంఠభక్తి
గలుగు పించాలిలింగము శివమాంబకు - నునుఁగుఁబుత్త్రుఁడు కారణాన్వయుండు
సోమకవి చెప్పె నీకృతి సుముఖులెల్ల - విని ముదంబందఁ గృపఁజూడవే మదీశ
బుధజనాధీశ కోశాల పురనివేశ - చిరకృపావేశ! సోమేశ! చిత్ప్రకాశ!

గ్రంథాంతమం దీ వ్రాఁత గలదు.—

"అసంఖ్యాత ప్రమథగణేభ్యోనమః, సర్వజితునామ సం॥ ఫాల్గుణ బహుళ 8 ఆదివారంవర్కు పుదుచేరిలో జంగం బసవయ్యగారి ప్రతి చూచి మాజేటి సర్వేశలింగం వ్రాసుకొనెను."

(వి-వి.)—

సమగ్రము. 111 పద్యములున్నవి. వ్రాఁత మంచిది. తప్పు లంతగా లేవు. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

"బుధజనాధీశ! కోశాల పురనివేశ! చిరకృపావేశ! సోమేశ! చిత్ప్రకాశ!" అని మకుటముగల యీ సీసపద్య శతకము శివస్తుత్యాత్మకము. ఊటుక్కూటపురవాస్తవ్యుఁడయిన సోమకవి దీనిని కోశాలపురమున వెలసిన సోమేశ్వరస్వామిపేర రచించెను.

No. 182?. సోమేశ్వర శతకము.

SOMEŚVARA ŚATKAMU.

Substance, palm-leaf. Size, $15\frac{1}{8} \times 1\frac{1}{4}$ inches. Pages, 42. Lines, 5 on a page. Character, Telugu. Condition, good. Appearance, old. Mode of writing, bad and full of mistakes.

Incomplete. Contains 16 stanzas.

Deals with the Advaita system of Philosophy. Every stanza has a running commentary in colloginal Telugu. The name of the author is not known.

Beginning :

శా. శ్రీమత్పాద సరోజ యుగ్మమును నాచిత్తాబ్జమం దుంచియున్
నీమాయా జనితంబుచేత భువనానీకంబు లౌనంచు నే
నేమాఱుం దలపోసి చూచుకొని సర్వేశుండవ న్నర్థమున్
స్వామీ! వేదములందుఁ జెప్ప విని విశ్వాసింతు సోమేశ్వరా.

వివరము—

శ్రీమత్-షడ్గుణైశ్వర్య సంపన్నమైన నీపాదపద్మ ద్వయమును నాచిత్తమందు వుంచుకొన్నాననుట. షడ్గుణైశ్వర్య సంపన్నత్వమనగా సర్వకర్తృత్వ సర్వపాలకత్వ సర్వసంహారకత్వ సర్వోపాదానకారణత్వ సర్వనిమిత్తకారణత్వ సర్వేశ్వరత్వాది షడ్గుణైశ్వర్యాలకు కారణమైన పాదయుగ్మాలు గనుక షడ్గుణైశ్వర్య సంపన్నత్వమనఁ జెల్లును. అదెటువలెనంటె బ్రహ్మవై కర్తృత్వమున్ను విష్ణువవై పాలకత్వమున్ను రుద్రుడవై సంహారకత్వమున్ను అవిద్యాసంబంధుండవై ఉపాదానకారణత్వమున్ను మాయా సంబంధుండవై నిమిత్తకారణత్వమున్ను. ఇన్నిటను సాక్షివై సర్వేశ్వరత్వము రుద్రుడవై షడ్గుణైశ్వర్యములకు కర్తవైతివి. నీమాయా జనితంబుచేత భువనానీకంబులౌను. ఇందుకు వివరం.—

End :

మ. మనమున్ బుద్ధియుఁ జిత్తహంకృతులు నీమాయం బ్రవర్తించి యీ
మనుజుల్ సేయు కృతం బిదంచనఁగనధర్మంబె మనంబార్యులం
దనఘా నీవని వింటి నింకఁ గృతభోక్త్రాదుల్ మదిన్ లేవునా
కును నూహించిన సర్వము న్నీవె (?) కాకున్నెందు సోమేశ్వరా!

వివరము—

ప్రాణుల యొక్క యంతరంగచతుష్టయానకున్ను వాటి వాటి యంతరంగుడవైన నీమాయచేత స్వయంకృత స్వయం భోక్తనన్నటువంటి బుద్ధులను వెలుగజేస్తూ వున్నావు గనుక నీవు కారణమున్ను అంతరంగ చతుష్టయము కార్యము అది గనుక నీకు కృతభోక్తాదులు లేవనుట ఈ తర్వాత మనస్సునీవని యేరీతి యింటేనంటే—

(వి-వి.)—

అసమగ్రము. 16 పద్యములు మాత్రమే ఉన్నవి. వ్రాతమంచిదిగాదు. తప్పులు చాలగలవు. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

సోమేశ్వరా అని మకుటముగల యీ శతకము అద్వైత వేదాంత విషయ ప్రతిపాదకమయినది. గ్రంథకర్త పేరెఱుంగరాదు. ఇందు పద్య వివరణముకూడ వాడుకభాషలోఁ గలదు.

No. 1823. హంసకాళికాంబా శతకము.

HAMSAKĀLI KAMBAAŚATAKAM.

Substance, palm-leaf. Size, 14⅜ × 1⅛ inches. Pages, 9. Lines, 6 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, fair but full of mistakes.

Incomplete. Contains 60 stanzas.

Similar to the verses of Vēmana bearing on philosophical and moral topics. The name of the author is not known.

Beginning :

క. శ్రీశైల శిఖర భూషణ
శ్రీశైలములోనఁ గన్న శ్రీశైలంబే
శ్రీశైలమె యీశైలము
శ్రీశైల మవశ్యకరము సిద్ధము కాళీ !

క. శిఖరముగానక ప్రాకృత
శిఖరము శ్రీశైలమనుచుఁ జెడి తిరిగేరో
శిఖరం బిదియే నికరము
శిఖరములోనున్నవాఁడు శివుఁడే కాళీ !

End :

ఆ. తారసాక్షకాయ కుండలి నాడించు
పాడు నాగసరము పాములాడు

కోడెనాగుబాము కుండలి నాడురా
కాళికాంబ హంసకాళికాంబ.

* * * *

ఆ. వింత వింత అడిత సంతకాయమూడు
సంతకాయ వంక సగముచూడు
సగము సంతకాయ అంత వెదకిచూడు
కాళికాంబ హంసకాళికాంబ

(వి-వి.)—

అసమగ్రము. 60 పద్యములున్నవి. వ్రాంత మంచిదిగాదు తప్పులున్నవి. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

'కాళీ' అని, 'కాళికాంబ హంసకాళికాంబ' అని, మకుటములుగల యీ కందగీత శతకము వేమన పద్యములవలె యోగ వేదాంతలోక నీత్యాదివిషయముల నెతింగించునది. కర్తపే రెలుగరాదు.

గ్రంథాంతమం దీవ్రాంతకలదు :—

'ఎకసరికాళప్ప ప్రతిచూచి వ్రాసినారు— విక్రమ సం॥ భాద్రపద బ 13 బుధవారం-మాజేటి సర్వేశలింగం వ్రాలు'

No. 1824. హంసలదీవి గోపాల శతకము.

HAMSALADIVI GŌPALA ŚATAKAMU.

Substance, paper. Size, 12⅛ × 7⅞ inches. Pages, 11. Lines, 2 on a page. Character, Telugu. Condition, uninjured. Appearance, old. Mode of writing, good but not free from mistakes.

Begins on fol. 310 a of the MS. described under No. 1613 ante.

Incomplete. Contains 45 stanzas.

Written on Gopalaswami worshipped at Hamsaladivi which is close to the place where River Kṛsna joins the sea. By Kāsula Purusottama Kavi who is also the author of Sri Kakulāndhrādeva śatakamu.

Beginning :

సీ. శ్రీ రుక్మిణీ ఘనస్మార నేందిందిర సత్యభామా ముఖాబ్జాత మిత్ర
జాంబవతీ పటుస్తన శైలజీమూత ఘనసుదంతావయోవనమదేభ
లక్ష్మణాపరిరంభలలితపంజరకీర భద్రావళీ తరంగ వరమరాళ
మిత్రవిందాధర మృదుళపల్లవపిక రవిజాదృగుత్పల రాజబింబ.
షోడశసహస్ర కామినీ స్తోమకామ భావజవిలాస హంసలదీవివాస
లలిత కృష్ణాబ్ధి సంగమ స్థలవిహార పరమ కరుణాస్వభావ గోపాలదేవ !

End:

సీ. తనకుఁ గళేబరంబునకు భేదజ్ఞాన - మతిలేనివాని నిర్మలత యెంత
తనువు వర్తించునంతటు జీవుఁడేటూనో - తెలియనివాని తాత్త్వికత యెంత
కన్నతండ్రిని జగత్కర్తగా నాత్మలో - బోధచేయనివాని బుద్ధియెంత
భవ జరామరణాది భయనివారణమైన - పదముఁజేరనివాని భాగ్యమెంత.
ఏమి నేరని నన్నుఁబ్రోచుటిదియె వింత - భావజవిలాస హంసల దీవివాస
లలితకృష్ణాబ్ధి సంగమస్థల విహార పరమకరుణాస్వభావ ! గోపాలదేవ !

(వి-వి.)—

అసమగ్రము. 45 పద్యములు మాత్రమున్నవి. వ్రాంత మంచిది. తప్పులున్నవి. గ్రంథపాతములు లేవు. శైథిల్యము లేదు.

భావజవిలాస హంసలదీవివాస ! లలితకృష్ణాబ్ధి సంగమస్థల విహార ! పరమ కరుణా స్వభావ ! గోపాలదేవ ! అని మకుటముగల యీసీసపద్య శతకము కృష్ణాసాగర సంగస్థలమునఁగల హంసలదీవి గ్రామమున వెలసిన గోపాలస్వామి స్తుత్యాత్మకము శ్రీకాకుళాంధ్రదేవ శతకము రచియించిన కాసుల పురుషోత్తమ కవియే దీనికిఁ గర్త. ఆంధ్రనాయక శతకమున నీ శతకము పేర్కొనఁబడెను.

ఇందలి గ్రంథాంతరములకు నెం 1613 రు చూమనది.

No 1825. హంసలదీవి గోపాల శతకము.

HAMSALADIVI GOPĀLA ŚATAKAMU.

Substance, palm-leaf. Size, 16 × 1½ inches. Pages, 10. Lines, 7 on a page. Character, Telugu. Condition, injured and worm eaten. Appearance, old. Mode of writing, fair, but not free from mistakes.

Incompleto. Contains only 35 stanzas.

Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. 35 పద్యములు మాత్రమున్నవి. వ్రాంత తిన్ననిది తప్పులు గలవు. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

పూర్వమువలె.

No. 1826. గజేంద్ర శతకము.

GAJENDRA ŚATAKAMU.

Substance, palm-leaf. Size, 16½ × 1⅝ inches. Pages, 12. Lines, 10 and 11 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode writing, good, but full of mistakes.

Incomplete.

A work on morals similar to that of Vēmana. Tota Gajēndra seems to be the author.

Beginning :

గీ. శ్రీగురుని పాద పద్మముల్ చేరి మ్రొక్కి సగుణనిర్గుణ రూపంబు సాక్షిఁజేసి
తేటపఱిచెదఁ బరతత్త్వధీప్రకాశ చిత్కళాసాంద్ర శ్రీతోట శ్రీగజేంద్ర!
బ్రహ్మలక్ష్యశుద్ధి భావజ్ఞ మునిచంద్ర వర్యులకును దత్త్వ వరప్రబంధ
కవులకు భక్తిచేఁ గని మ్రొక్కి శరణందు చిత్కళాసాంద్ర శ్రీతోట శ్రీగజేంద్ర!

End:

నిండుచూపు చూడనిబిడీకృత ప్రభా-జాలమెల్ల నిండి జగముగాన
లోకలక్ష్మెఱుంగ రాకయుందురు మి.

(వి-వి.)

అసమగ్రము. 63 పద్యములు సంఖ్యకున్నవిగాని, పత్రములు మిక్కిలి శిథిలములగుటచేత, అందును తుదియాకులు రెండు మరీ శిథిలమగుటచేత 14 పద్యములు మాత్రము లెక్కింపదగియున్నవి. వ్రాత మంచిది. తప్పులు హెచ్చు. శైథిల్యము గ్రంథపాతములు చాలహెచ్చు.

సీసగీతి భేదములతో 'చిత్కళాసాంద్ర శ్రీతోట శ్రీగజేంద్ర' అను మకుటముతో వ్రాయఁబడిన ఈ శతకము వేమన శతకముఁ బోలినది. దీని కర్త తోట గజేంద్రుఁడు కాఁదగును. గ్రంథారంభమున 'శ్రీ పరమ రామావధూత పరమహంస సద్గురవేనమః' అని కలదు.

No. 1827. రామలింగ శతకము.

RĀMALINGA ŚATAKAMU.

Substance, palm-leaf. Size, $16\frac{1}{4} \times 1\frac{3}{8}$ inches. Pages, 3. Lines, 5 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, fair, but not free from mistakes.

Incomplete. Contains only 4 stanzas.

Written in praise of God Rāmalingēśvara worshipped at Pālākolanu. The name of the author is not known.

Beginning :

సీ. ఒకవైపునను బ్రమథకదంబమతివేడ్క - హరహరా హరహరా హరయనంగ
ఒకవైపుననుసార సౌర్వవాచ్యుతసురల్ - శివశివా శివశివా శివయనంగ.

ఒకవైపునను మునియోగి సిద్ధులు మహా-దేవ మహాదేవ దేవ యనఁగ
ఒకవైపునను వినాయకభద్ర భైరవుల్-జయజయా జయజయా జయయనఁగ
గౌరితోఁగూడ నాసహస్రారపద్మ-రజతగిరియందు విహరింతు రాగదయ్యా
కలిత దరహాస శ్రీపాలకొలనివాస-రాజహంసాబ్జధవళాంగ రామలింగ.

End:

సీ. వాణిగోళులచేత వీణారవము సేయ-నమరాధిపుఁడు వేణు వమరసూఁడ
హరి మద్దె లలరింప నజుఁడు తాళముగొల్వఁ-గమలవాసిని యుపాంగంబుఁబట్టి
భృంగినందులు వేత్ర సంగతిని బరాబ-రులు సేయఁ బ్రమథులు బలసికొలువ
భైరవ గుహగణ పతిభద్రు లాసీను-లై పరివేష్టింప నందమలర
నాదహృత్పద్మకైలాసనాట్యశాల-తాండవంబాడుదువుగాని తరలిరార!
కలితదరహాస శ్రీపాలకొలనివాస రాజహంసాబ్జధవళాంగ రామలింగ.

అసమగ్రము 4 పద్యములు మాత్ర మిందుఁగలవు వ్రాఁత తిన్ననిది. తప్పు లున్నవి. శైథిల్యము గలదు. గ్రంథపాతములు లేవు.

పాలకొలను గ్రామమున వెలసిన రామలింగేశ్వరస్వామిపేరుగల యీ సీసపద్య శతకము శివస్తుత్యాత్మకము. కర్తపే రెఱుఁగరాదు.

గ్రంథారంభమున 3 పుటలలో బసవస్తుతి పద్యములు (బసవోదాహరణమునందలివి) శ్రీశైలం శిఖరేశ్వరమిత్యాది శ్రీశైలనాథస్తుతి శ్లోకములు.

శా. శ్రీరామార్చిత పాదపద్మయుగళా చిద్రూప సద్భక్తమం
దారా శుభ్రశరీరభాసుర మహోదారా శుభాకార ని
న్నారాధింతు మనోబ్జపీఠమునఁ బ్రత్యాసత్తితో సత్కృపా
పారావార శిలాసమేతముగ సాంబా యార్తరక్షామణీ.

అని యిత్యాదులు ఆర్తరక్షామణ్యష్టక పద్యములు మూఁడును.—గ్రంథాంతమున 3 పుటలలో స్థానత్రయంబును సంగత్రయంబును బంధత్రయంబును బారంధ్రోలి ఇత్యాది సీసపద్యమును దాని వివృతియు గలవు.

No. 1828. రామానుజ శతకము.

RĀMĀNUJA ŚATAKAMU.

Substance, palm-leaf. Size, $15\frac{3}{8} \times 1\frac{1}{8}$ inches. Pages, 22. Lines, 4 and 5 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing fair but full of mistakes.

Incomplete. Contains stanzas 38 to 113. One leaf containing stanzas 85 to 92 is wanting.

Written in appreciation of Visistadvaita system of philosophy, The greatness of Śri Ramanuja is dealt with to a great extent. The name of the author is not known.

Beginning :

శా. ....
శ్రీభూమీదాయి యథశ్చ్యవంతియనఁగా శ్రీశాన్యులం గొల్చి యీ
హేయుల్ నెందిరక్షాగతిక్ బుధులు గర్హింపంగ రామానుజా ! 39

శా. నేనేశాంశకభాష్యగద్య నికరశ్రీసూక్తిచే వేదన
ధ్యానోపాసన దర్శనాది పదవాచ్యంబైన సద్భక్తి త్యా
గేనైకే అమృతత్వమాన శురితిక్షిప్రార్థ్య సన్న్యాసముం
బోనీక్షిని ల్పినిల్పెను పెరుంబూదూర రామానుజా !

End :

శా. స్వాంతధ్వాంత నిరాకరిష్ణు భవిదిచ్ఛక్ నామనస్సందు సం
ధింతుక్ దేవర పాదపద్మయుగళిక్ దేహాత్మసంసర్గవి
భ్రాంతిభ్రాంతి వితానతానకర తద్వ్యాఖ్యాపితఖ్యాత తీ
ర్థాంతస్సారము నామనోరసన నిత్యాకాంక్ష రామానుజా !

* * * *

మ. ఇన తేజస్విమనూదితంబగు త్రిదండీత్యుచ్యతే కృత్తకే
శనఖశ్మశ్రు శురితిప్రవృత్తయుగదినత్యంవ్యా త్రిదండిత్వధి
న్న నిరూఢార్థము సర్వభూతహిత ఇత్యాత్మీయశాస్త్రింబులో
జనకార్యుండు యతింద్రిదండియని సంస్థాపించె రామానుజా.

(వి. వి.)—

అసమగ్రము. 38 వ పద్యమునుండి తుది 113 పద్యముదాఁకఁగలదు. నడుమ 85 నుండి 92 వఱకు పద్యములుండవలసిన యాకొకటిపోయినది. వ్రాఁత తిన్ననిది. తప్పులు చాలఁగలవు.

(పెరంబూదూరు) రామానుజాయని మకుటముగల యీమత్తేభ శార్దూలవృత్తశతకము, విశిష్టాద్వైతమత ప్రశంసాత్మకము. శ్రీరామానుజులవారి మహనీయత యిం దధికముగా స్తుతింపఁబడినది. కర్తపే రెరుఁగరాదు.

No. 1829. వృషాధిప శతకము.

VRSĀDHIPAŚATAKAMU.

Substance, palm-leaf. Size, $16\frac{3}{4} \times 1\frac{1}{4}$ inches. Pages, 18. Lines, 6 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing good but not free from mistakes.

Begins on fol. 1a. The other works herein are Srigirisaśatakamu 11a, Egaṇṭivārivacanamulu 16a, Basavastuti 286b.

Complete in 109 verses.

Same work as the above.

(వి.వి.)—

సమగ్రము. 109 పద్యములు గలవు. వ్రాఁత మంచిది. తప్పు లున్నవి. శైథిల్యము గ్రంథపాతములు గలవు.

డి. నె 1701 రు చూచునది.

గ్రంథాంతమందీవ్రాఁత గలదు —" క్రోధినామ సంవత్సర ఆషాఢశుద్ధ ౧౧ లు. నాఁడు వృషాధిప శతకం సంపూర్ణముగా అడ్డిగెలమల్లు వ్రాసిన ప్రతిని కాంజ వీరమల్లు వ్రాసికొనెను.

ఇందీగ్రంథాంతరములు గలవు.—11 ఎ శ్రీగిరీశ శతకము, 16 ఎ ఏకంటివారి వచనములు, 286 బి బసవస్తుతి.

No. 1830. వేమన పద్యములు.

VĒMANA PADYAMULU.

ubstance. palm-leaf. Size, $9\frac{1}{2} \times 1\frac{1}{2}$ inches. Pages, 186. Lines, 7 on a page. Character, Telugu. Condition, injured. Appearance, very old. Mode of writing, fair but not free from mistakes.

Incomplete. Contains 1,000 stanzas.

Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. 1,000 పద్యములున్నవి. వ్రాఁతతిన్ననిది. తప్పులున్నవి. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

పూర్వమువోలె.

No. 1831. వేమన పద్యములు.

VĒMANA PADYAMULU.

Substance, palm-leaf. Size, $8\frac{3}{4} \times 1\frac{1}{4}$ inches. Pages, 124. Lines, 6 on a page Character, Telugu. Condition, much injured. Appearance, very old. Mode of writing, fair, but not free from mistakes.

Incomplete. Contains 446 stanzas.

Same work as the above.